సాక్షి 24|7
నాగర్‌కర్నూల్
బుధవారం 30-8-2017

ఉత్సాహంగా అథ్లెటిక్స్ పోటీలు



ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ శ్రీధర్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత రమేష్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, జాతీయ అథ్లెట్ లావణ్య

- ఉమ్మడి జిల్లా నుంచి 600మంది క్రీడాకారులు హాజరు
- ప్రతిభను వెలికి తీసేందుకే క్రీడలు
- ప్రతి విద్యార్థి ఆటల్లో రాణించాలి: కలెక్టర్ ఈ.శ్రీధర్

- నాగర్‌కర్నూల్
వివరాలు 4లో

మినీ FOCUS బుధవారం ఆగస్టు | 30 | 2017
9 లో



నల్లమలకు మాతా శిశు సంరక్షణ కేంద్రం మంజూరు

- అచ్చంపేటలో 50పడకల సామర్థ్యంతో కొత్త భవనం
- జాతీయ ఆరోగ్య మిషన్ నిధుల నుంచి రూ.7కోట్లు విడుదల
- అందుబాటులోకి రానున్న ఆధునిక వైద్యసేవలు

ఆరోగ్య రక్ష!

అచ్చంపేట: తల్లి, బిడ్డల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అచ్చంపేటలో కొత్తగా రూ.7కోట్ల వ్యయంతో మాతా శిశు సంరక్షణ ఆస్పత్రిని నిర్మించనుంది. జాతీయ ఆరోగ్య మిషన్(ఎన్‌హెచ్‌ఎం) నిధులతో 50పడకల సామర్థ్యంతో దీన్ని నిర్మించనున్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న అచ్చంపేట కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలోనూ మాతా,శిశుసంరక్షణ కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే అచ్చంపేటలో సిమాక్స్ సెంటర్(ప్రసూతి ఆస్పత్రి)ని రూ.25లక్షల వ్యయంతో ఏర్పాటు చేశారు. అచ్చంపేటలో నిర్మాణంలో ఉన్న వంద పడకల ఆస్పత్రి, ఇప్పటికే అందుబాటులో ప్రసూతి ఆస్పత్రితో పాటు కొత్తగా మాతా శిశుసంరక్షణ ఆస్పత్రి ఏర్పాటు కావడంతో అత్యవసర వైద్య సేవలు ప్రజల ముగింట్లోకి రానున్నాయి. ఇందులో సరిపడా పోస్టులు భర్తీ అయితే ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులు వైపు వెళ్లడం పూర్తిగా తగ్గుముఖం పడుతుంది.

పేదరికం, నిరక్షరాస్యతే..

నాగర్‌కర్నూల్ జిల్లాలో నిరక్షరాస్యత, పేదరికం,

మిగతా 2వ పేజీలో ▶

మెరుగైన సేవలు..



“నల్లమల ప్రాంతానికి మాతా శిశు సంరక్షణ ఆస్పత్రి రావడం మహర్దశ. ఇందులో నిపుణులైన ముగ్గురు గైనకాలజిస్టులు, ఇద్దరు చిన్న పిల్లల వైద్యులు, ఒక మత్తు డాక్టర్ ఉంటారు. చాలా మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయి. చిల్డ్రన్స్ యూనిట్, రక్త నిధి, అంబులెన్స్, 24గంటలు అందుబాటులో ఉండే సిబ్బంది ఉంటారు. ఇందులో కాన్పులు చేయడం, పిల్లలు మాత్రమే ఉంటారు.

– సుధాకర్‌లాల్, డీఎంహెచ్‌ఓ

శ్రీశైలం భక్తుల కోసం ప్రత్యేక విడిది ఏర్పాటు

సాక్షి, నాగర్‌కర్నూల్: అచ్చంపేట నియోజకవర్గంలోని ఓంకారేశ్వర అష్టాదశ పిరమిడ్ ధ్యాన శక్తి క్షేత్రంలో వందమందికి ప్రతిరోజూ ఉచిత భోజన వసతి సౌకర్యం కల్పించేందుకు ఏర్పాట్లు చేశామని, ఈ ఆశ్రమాన్ని ప్రారంభించేందుకు పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పత్రీజీ వస్తున్నారని ధ్యాన శక్తిక్షేత్రం చైర్మన్ వైడీ గుప్త తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 11గంటలకు ఈ ఆశ్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన వివరించారు. జిల్లా భక్తుల సౌకర్యార్థం ఓంకారేశ్వర క్షేత్రంలో వందమందికి ప్రతిరోజూ వసతితో కూడిన భోజన వ్యవస్థను ఏర్పాటు చేయడం వల్ల శ్రీశైలం భక్తులకు, ఈ ప్రాంతానికి వచ్చే యాత్రికులకు ఇది ఉపయోగపడుతుందని అన్నారు. ప్రారంభ కార్యక్రమంలో సుభాష్ పత్రీజీతోపాటు సినీ ఫైట్ మాస్టర్లు రాంలక్ష్మణ్, మహేశ్వరం పిరమిడ్ ట్రస్టీ రాంబాబు, మరో ట్రస్టీ రెసిడెన్షీ ఎస్.ఆర్.ప్రేమయ్య తదితరులు రానున్నట్లు తెలిపారు.

జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎంపిక

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: జిల్లా మహిళా కాంగ్రెస్ నూతన కమిటీని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి ఎంపిక చేశారు. జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీనిధి, జిల్లా సెక్రెటరీగా నిర్మలను ఏకగ్రీవంగా ఎంపిక చేసి, వారికి నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కొండా మణెమ్మ, నాగనూల్ సర్పంచ్ శాంతమ్మ, మంతటి ఎంపీటీసీ కంది జంగమ్మ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రసాద్, తదితరులు ఉన్నారు.

దీపం పథకానికి దరఖాస్తు చేసుకోండి

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: జిల్లాలో సిలిండర్ లేని నిరుపేదలు దీపం పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారి మోహన్‌బాబు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అవసరం ఉన్న వారు ఆయా మండలాల తహసీల్దార్లకు తెల్ల రేషన్ కార్డు, ఆధార్, బ్యాంకు అకౌంట్ పాస్‌బుక్ జిరాక్స్‌లను అందజేసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఆరోగ్యరక్ష!



అచ్చంపేటలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం

► మొదటి పేజీ తరువాయి

వెనకబడితనం చాలా ఉంది. ముఖ్యంగా అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో చెంచు, గిరిజనులు ఎక్కువగా ఉన్నారు. వీరికి వైద్యం అందని ద్రాక్షగానే మిగిలింది. ఇక్కడ మాతా, శిశు మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. ఇక్కడ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలున్నా వసతులు లేక గర్భిణులను జిల్లాస్పత్రి లేదా హైదరాబాద్‌కు సిఫారుసు చేస్తుంటారు. గర్భిణులకు మెరుగైన వైద్య అందాలంటే 100 నుంచి140కి.మీ.దూరం వెళ్లాల్సిందే. నిరుపేదలు అంత దూరం ఖర్చులు భరించి వెళ్లలేక ప్రసవ సమయంలో నరకం అనుభవిస్తున్నారు. తరచుగా మాతా శిశు మరణాలు నమోదు అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ ప్రాంత ఇబ్బందులు గుర్తించిన మాతా, శిశు మరణాల సంఖ్య తగ్గించాలనే ఉద్దేశంతో గర్భిణులకు ఆధునిక వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక కృషి చేస్తోంది. ఆధునిక వసతులు కల్పించడంతో పాటు అత్యవసర సేవలు అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో నల్లమల ప్రాంతంలో మాతాశిశువు మరణాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

10నెలల్లో జిల్లాలో 152శిశు మరణాలు

జిల్లాలో మాతా శిశు మరణాల సంఖ్య నెలకు సరాసరి 20వరకు నమోదు అవుతున్నాయి. కొత్త జిల్లా ఏర్పాటైనప్పటి నుంచి జిల్లాలో 152 మంది శిశువులు, నలుగురు తల్లులు మృతి చెందారు. సరైన వైద్యం అందక శిశువులు, తల్లులు చనిపోతున్నారు. కొన్ని సందర్భాల్లో దూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం పొందాల్సి వస్తోంది. అత్యవసర సేవల సమయంలో గంటల తరబడి నరకయాతన అనుభవించాల్సి వస్తోంది. జిల్లాలో నాలుగు ప్రధాన ఆస్పత్రులున్నప్పటికీ శిశువుల మరణాల సంఖ్య పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. నాగర్‌కర్నూల్‌లో 100 పడకల ఆస్పత్రి, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్‌లో 50 పడకల ఆస్పత్రులు ఉన్నప్పటికీ తగిన సదుపాయాలు, వైద్య సిబ్బంది లేకపోవడం వల్ల మతా, శిశు మరణాలు తగ్గడం లేదు. ఈ ఆస్పత్రులన్నీ సాధారణ సేవలకే పరిమితమయ్యాయి.

స్థలం కోసం అన్వేషణ

ఇప్పటికే విస్తరిస్తున్న కమ్యూనిటీ ఆస్పత్రి ఆవరణలో స్థలభావం నెలకొంది. ప్రస్తుత కమ్యూనిటీ ఆస్పత్రిని అనుసరించి మాతా శిశు సంరక్షణ భవనం నిర్మించాలని స్థలం కోసం అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్వేషిస్తున్నారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల స్థలం కొంత తీసుకొనే ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకవేళ ఇదీ వీలు కాకపోతే ప్రస్తుత ఆస్పత్రికి ఎదురుగా ఉన్న అటవీశాఖ పాత క్వార్టర్స్‌ను తీసుకోవాలని ఎమ్మెల్యే గట్టి ప్రయత్నం చేస్తున్నారు. దీనిపై ఇప్పటికే ఎమ్మెల్యే ఏదీ అనుకూల స్థలంలో గుర్తించి నివేదిక ఇవ్వాలని ప్రజాప్రతినిధులు, వైద్యులకు సూచించారు.

‘ప్రాజెక్టు నత్తనడకకు ముఖ్యమంత్రే కారణం’

బీజేపీ నేత నాగం జనార్దన్‌రెడ్డి


పెద్దకొత్తపల్లిలో మాట్లాడుతున్న నాగం జనార్దన్‌రెడ్డి

పెద్దకొత్తపల్లి: పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నత్తనడకకు సీఎం కేసీఆరే ప్రధాన కారణమని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నాగం జనార్దన్‌రెడ్డి ఆరోపించారు. కొత్తపేట శివారులో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నాలుగో ప్యాకేజీ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సొరంగం పనులు నత్తనడకన సాగుతున్నాయని, ఇవి ఇలాగే కొనసాగితే 15ఏళ్ల అయినా ప్రాజెక్టు పనులు పూర్తికావన్నారు. నార్లాపూర్ నుంచి ఏదుల రిజర్వాయర్ వరకు టన్నెల్ పనుల కోసం రూ.1664కోట్లు కేటాయిస్తే, రెండేళ్లలో రూ.1000కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు. ప్రాజెక్టు పనులపై ముఖ్యమంత్రి కేసీఆర్, భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు, మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యవేక్షణ చేయకుండా ప్రతిపక్ష పార్టీలు ప్రాజెక్టు పనులు అడ్డుకుంటున్నారని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తాను ఇప్పటివరకు ఏ ప్రాజెక్టుపై పనులు ఆపాలని కోర్టుకు వెళ్లలేదన్నారు. కాళేశ్వరం, మల్లన్నసాగర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ.12లక్షలు నష్టపరిహారం చెల్లించి పాలమూరు-రంగారెడ్డి భూ నిర్వాసితులకు రూ.3.5, రూ.5.5లక్షలు చెల్లించడమేమిటని ప్రశ్నించారు. కల్వకోల్, తిర్నాంపల్లి కొందరు అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ భూములను తమపేర్లపై రాయించుకుని నష్టపరిహారం పొందారని ఆరోపించారు. ఈ కుంభకోణం త్వరలో బయటపెట్టి అధికార పార్టీ నేతలను నిలదీస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఉమ్మడి జిల్లాల నాయకులు జగదీశ్వర్‌రావు, పద్మజారెడ్డి, నాగూరావు నామాజీ, పాండురెడ్డి, కొండయ్య, శివుడు, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు గుణపాఠం చెప్పక తప్పదు

కోడేరు: సీఎం కేసీఆర్ ప్రజలను మభ్యపెట్టేలా పూటకో హామీ ఇచ్చి విస్మరిస్తున్నారని, రానున్న రోజుల్లో ఆయనకు ప్రజలు గుణపాఠం చెప్పక తప్పదని నాగం అన్నారు. తీగలపల్లి శివారులో ఏదుల రిజర్వాయర్ పనులను పరిశీలించారు. పాలమూరు-రంగారెడ్డిఈ ప్రాజెక్టును 30నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చి.. పని చేయకుండా తనపై విమర్శలు చేయడం సరికాదన్నారు. అవినీతిని ప్రశ్నిస్తే తనపై నిందలు మోపుతున్నారని మండిపడ్డారు.రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కావడం తథ్యమని ఆయన జోస్యం చెప్పారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: బాలలహక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా లేబర్ ఆఫీసర్ సాయిసుమన్ అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని సీఎన్‌రెడ్డి సేవా సదన్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఎస్వీకే సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శ్రామిక వికాస కేంద్రం ఆయా గ్రామాల్లో 1992 నుంచి ఇప్పటి వరకు పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలను చైతన్యపరుస్తూ ఎంతోమంది బడిబయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించిందన్నారు. బాల్యవివాహాల నిర్మూలన, మారుమూల గ్రామాల గిరిజనులకు ఇళ్లు నిర్మించడం, వలస వెళ్లిన గిరిజనులను తిరిగి తీసుకురావడం వంటి ఎన్నో అంశాలపై పోరాటాలు చేశారని గుర్తు చేశారు. పిల్లల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై ఎన్నో యుద్ధాలకు పూనుకుంటున్నారని, సంస్థలో పనిచేసే ప్రతి ఎన్జీఓను ఆయన అభినందించారు. 14ఏళ్లలోపు పిల్లలను పనుల్లో పెట్టుకోరాదని, అలాంటి వారు జిల్లాలో ఎక్కడ కనిపించినా తన దృష్టికి తేవాలన్నారు. అనంతరం శ్రామిక వికాస కేంద్రం నుంచి బాలికా బంద్ అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్వీకే డైరెక్టర్ వై.లక్ష్మణ్‌రావు, సీడీపీఓ వెంకటేశ్వరమ్మ, సర్పంచ్ సత్యం, సులోచనమ్మ, ఆనంద్, జర్నలిస్టు నాగేశయ్య, ఎంయూఎఫ్ వెంకటేష్, ఎస్వీకే ప్రాజెక్టు డైరెక్టర్ విష్ణు, వెంకటయ్య, వినోద్ పాల్గొన్నారు.

‘ఈ క్షణం మళ్లీ రాదు’ షూటింగ్ ప్రారంభం

కల్వకుర్తి రూరల్: మార్చాల శివారులో కాటన్‌మిల్లు సమీపంలో ఉన్న బంగారుమైసమ్మ దేవాలయం వద్ద సుష్మిత ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ‘ఈ క్షణం మళ్లీ రాదు’ సినిమా షూటింగ్‌ను మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినిమా షూటింగ్‌లకు కల్వకుర్తి ప్రాంతం ఎంతో అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతం కవులు, కళాకారులకు నిలయమని చెప్పారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని, మంచి చిత్రాలు తీసి, కల్వకుర్తికి పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో దర్శకుడు కళ శివుడు, నటీనటులు శ్రీకాంత్, మమత కులకర్ణి, నందమూరి హరి, సర్పంచ్ కృష్ణయ్య, నరేష్‌గౌడ్, వెంకటయ్య, శ్రీకాంత్‌రెడ్డి, గంగాధర్‌లు పాల్గొన్నారు.

జానపద కళలు సంస్కృతిలో భాగం


మాట్లాడుతున్న జేసీ సురేందర్‌కరణ్



నృత్యాలు చేస్తున్న జానపద కళాకారులు

కందనూలు: జానపద కళలు మన సంస్కృతిలో ఒక భాగమని జేసీ సురేందర్‌కరణ్ అన్నారు. మంగళవారం జానపద కళల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక సాయిగార్డెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర సమితి జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ జానపద కళాకారుల జాతర-2017 కార్యక్రమంలో జేసీ ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. జానపదాలు తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రముఖ పాత్ర పోషించాయని అన్నారు. జానపద కళాకారులను మన సంస్కృతికి నిచ్చెన లాంటివారని, రేపటి భావి భారత పౌరులకు దిక్సూచిగా పేర్కొన్నారు. వారి కళలు యావత్ తెలంగాణకే కాక దేశానికే గర్వకారణమని అన్నారు. ప్రస్తుతం అంతరించిపోతున్న ఈ కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అంతకుముందు జానపద కళాకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో కళాకారులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక గార్డెన్స్‌లో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కళాకారుల నృత్యాలు, జానపదవేషాలు అలరించాయి. కార్యక్రమంలో డీపీఆర్వో రాంమోహన్‌రావు, కళాకారులు, ప్రజలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పంటపై జింకల దాడి

- వెయ్యి ఎకరాల్లో పంట నష్టం
- రూ.లక్షల పెట్టుబడులు వృథా
- లబోదిబోమంటున్న రైతులు



పొలాల్లోకి వచ్చిన జింకల గుంపు

మాగనూర్(మక్తల్): రైతుకు అడుగడుగా కష్టాలే ఎదురవుతున్నాయి. ఆరుగాలం కష్టించి, వేలకు వేలు పెట్టుబడులు పెట్టి పొలాలను నమ్ముకున్న రైతుకు మూలిగే నక్కపై తాటికాయ పడుతున్నట్లైంది. ఇదివరకు వర్షాలు రాకపోవడంతో పంట ఎదుగుదలతో దిగులు చెందిన రైతుకు ప్రస్తుతం మోస్తరు వర్షాలు పడుతున్నా జింకల దాడి పోరిగిపోయింది. మండల వ్యాప్తంగా వెయ్యి ఎకరాల్లో పంటను నాశనం చేస్తున్నాయి. ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదులు చేసినా తాము ఏమీచేయలమనే రీతిలో చేతు లెత్తేశారు.

బెదురు పెట్టినా ఆగని దాడి

జింకలు పంటపొలాలకు చేరుకోకుండా పంట చుట్టూ తీగలు, బెదురు పెట్టిన దాడి ఆగడంలేదు. పంటపొలాల్లోకి గుంపులుగా దూసుకొచ్చి పంటను తినేస్తున్నాయని రైతులు వాపోతున్నారు. వేలాది కృష్ణ జింకలు పంటపోలాల్లోకి ప్రవేశించి పత్తి, ఆముదం, కంది మొక్కలను తినేస్తున్నాయి. మండలంలోని ప్రైగడ బండా, ఓబ్లాపూర్, గుడెబల్లూర్, ముడుమాల్, మురహార్‌దొడ్డి, అడవి సత్యావార్, పుంజనూర్, అచ్చంపేట గ్రామాల్లో వేసిన పంటలు దాదపు 50శాతంపైగా పంటలు ధ్వంసమయ్యాయి.

పెట్టుబడి మట్టిపాలు

ఇదివరకు వర్షాలు కురవకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతు దిగులు చెందాడు. నిత్యం పంటకు కపాలా ఉంటూ జింకలనుంచి కాపాడుకున్నారు. ప్రస్తుతం రోజూ వర్షం కురుస్తుండటంతో కాపాలాకు వీలుకావడంలేదు. దీంతో జింకలు చేరి పంటను పూర్తిగా తినేస్తున్నాయి. ఈ ఏడాది పెట్టిన పెట్టుబడులు కోల్పోవడమే కాకుండా వేలాదిరూపాయలు అప్పుపడే అవకాశం ఉందని రైతు ఘొల్లుమంటున్నాడు.

పొలాలు బీడులుగా

గతేడాది మాదిరిగా జింకలు తినిపోవడంతో ప్రైగడ బండా, ఓబ్లాపూర్‌కు చెందిన రైతులు తమ పొలాలను బీడుగా ఉంచారు. గుడెబల్లూర్, ముడుమాల్, మురహార్‌దొడ్డి, అడవి సత్యావార్, మాగనూర్‌కు చెందిన రైతులు ఈ సంవత్సరం వేసిన పంటలు ఒక్క పొలాన్ని కూడా వదలకుండగా ధ్వంసం చేశాయి. విషయంపై గతంలో ప్రైడబండకు చెందిన రైతులు జిల్లా అటవిశాఖ అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవలని బాధిత రైతులు డిమాండ్ చేస్తున్నారు.

అధికారులు పట్టించుకోవడంలేదు



నాకున్న 20 ఎకరాల్లో 10ఎకరాల్లో బత్తాయి, మరో పది ఎకరాల్లో పత్తి, కంది, పెసర సాగుచేశాను. పంటలను కృష్ణా జింకలు ధ్వంసం చేస్తున్నాయి. అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదు. నిత్యం పొలాలల వద్ద కాపాలా ఉన్నా గుంపులుగా వచ్చి తినేస్తున్నాయి. ఈ విషయంపై నారాయణపేట్ సబ్ కలెక్టర్ కృషాధిత్యకు ఫిర్యాదు చేశాం. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలి.

– సాలె ఈశ్వరయ్య, రైతు, మాగనూర్

చీకటి దందా..!

- యథేచ్ఛగా ఇసుక రవాణా
- 'మామూలు'గా తీసుకుంటున్న పోలీసులు



పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు(ఫైల్)

మూసాపేట(దేవరకద్ర): ఇసుక రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం ఎన్ని నిబంధనలు పెట్టినా ఇసుకాసురుల ఆగడాలకు అంతేలేకుండా పోయింది. ప్రభుత్వం పలు రకాల కొత్త నిభంధనలు అవలంభిస్తున్నప్పటికీ ఇక్కడి పోలీస్ యంత్రాంగం, కొమిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుల అండదండలతో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగిస్తున్నారు. రాత్రి అయిందంటే చాలు ఇసుక వాహణాల మోత మోగుతుందని మూసాపేట మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఓ పక్క ప్రభుత్వ అనుమతులతో కొమిరెడ్డిపల్లి వాగు నుంచి ఇసుక రవాణా చేస్తున్నప్పటికీ చేసేదేమీ లేక మిన్నండికుండి పోయామని చుట్టు పక్కల వ్యవసాయ పొలాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు నిత్యం రాత్రి వేళలో పదుల కొద్ది మినీ డీసీఎం వాహానాల ద్వారా ఇసుకను తరలిస్తున్న రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం మాత్రం చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తుందని పలువురు అంటున్నారు. అయితే ఎస్ఐ నరేందర్ విధి నిర్వాహణలో భాగంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు వెళ్లడంతో ఇక్కడ పని చేస్తున్న పోలీసు అధికారులు ఇదే అదనుగా చూసుకుని మినీ డీసీఎం వాహనాల యజమానుల దగ్గర మామూలు పుచ్చుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఫిర్యాదు అందలేదు..



మాకు ఇప్పటికీ ఫిర్యాదు రాలేదు. చీకట్లో ఇసుకను తరలిస్తున్నట్లు మా దృష్టికి రాలేదు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం. దొరికిన వారికి రూ. 50వేల జరిమానా, జైలు శిక్షపడే విధంగా చూస్తాం.

– రాజేందర్‌రెడ్డి, తహసీల్దార్, మూసాపేట

గోడ కూలి 8గొర్రెలు మృతి



గోడ కూలి మృతి చెందిన గొర్రెలు

నవాబుపేట(జడ్చర్ల): ముసుర్ల వర్షనికి గొడ కూలి ఎనిమిది గొర్రెలు అక్కడిక్కడే మృతి చెందగా 10 గొర్రెలకు గాయాలయ్యాయి. మరికల్ పంచాయతీ పరిధిలోని తంగడిపల్లికి చెందిన కేశవులు ముసురు ఉందని తన గొర్రెలను ఇంటిపాటున ఉన్న పాత ఇంటిలో ఉంచాడు. ముసురు ఎక్కువ రావడంతో మంగళవారం తెల్లవారుజామున గోడ కూలింది. దీంతో ఎనిమిది గొర్రెలు మృతి చెందాయి. దాదాపు లక్షరూపాయలు నష్టం వాటిల్లిందని కాపరి కేశవులు ఆవేదన చెందాడు. రెవెన్యూ, వెటర్నరీ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించారు.

గర్భంలో శిశువు మృతి

- చికిత్స పొందుతుండగా మహిళ సైతం కన్నుమూత
- తల్లిని కోల్పోయిన ఇద్దరు కూతుళ్లు



అనంతమ్మ (ఫైల్)

జడ్చర్ల టౌన్: ఆ దంపతులకు ఇద్దరు ఆడబిడ్డలు. అయినా మగపిల్లాడు కావాలని 10ఏళ్లుగా కన్న కలలు వారి నడుమ ఎడబాటును మిగిల్చాయి. భర్తకు భార్యనే కాకుండా ఇద్దరు పిల్లలకు తల్లిని దూరం చేసిన విషాద ఘటన జడ్చర్ల మండలం ఉదండాపూర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చంద్రయ్యకు 18ఏళ్ల క్రితం అనంతమ్మతో వివాహమైంది. మొదటి ఇద్దరు సంతానం ఆడ పిల్లలు కావటంతో మగపిల్లాడికోసం కలలు కంటూ కుటుంబ నియంత్రణ చికిత్స చేసుకోలేదు. ఈ మేరకు ఆమె గర్భం దాల్చింది. ఇటీవలే 9నెలలు నిండాయి. అయితే, సాధారణ ప్రసవం అవుతుందని భావించడమే కాకుండా, కూలీనాలి చేసుకుని బతుకీడుస్తుండటంతో పెద్దాస్పత్రులకు వెళ్లలేక ఎదురుచూస్తున్నారు. శనివారం రాత్రి అనంతమ్మకు బ్లీడింగ్ కాగా బాదేపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకొచ్చారు. అక్కడి నుంచి జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లాలని చెప్పడంతో అక్కడికి చేరుకున్నారు. వైద్యులు పరీక్షించి ఆదివారం హైదరాబాద్ వెళ్లాలని వారికి సూచించారు. సోమవారం పరీక్షించిన డాక్టర్లు లోపల బిడ్డ చనిపోయి మూడు రోజులైందని చెప్పడంతో తల్లికి ప్రమాదం ఉందని చెప్పారు. సర్జరీ చేసి మృత శిశువును బయటకు తీశారు. అంతలోనే సర్జరీలో బ్లీడింగ్ అధికం కావటంతో సోమవారం రాత్రి అనంతమ్మ సైతం ప్రాణాలు విడిచింది. పోస్టుమార్టం అనంతరం అదేరాత్రి స్వగ్రామానికి బాలింత మృతదేహాన్ని తీసుకురాగా మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. మగపిల్లాడు కావాలని కన్న కలలు ఆ దంపతుల్లో ఎడబాటును మిగిల్చింది. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

మహారాష్ట్రలో వలస కూలీ మృతి

చిన్నచింతకుంట(దేవరకద్ర): పొట్టకూటి కోసం వలసవెళ్లిన కూలీ మృతి చెందిన సంఘటన మహారాష్ట్రలో చోటుచేసుకుంది. మృతుని భార్య ఉప్పరి రాములమ్మ తెలిపిన వివరాల ప్రకారం ఉప్పరి బాబు (45) మట్టిపనులు చేసేందుకు కొత్తకోట గ్రామానికి చెందిన వడ్డె బాలస్వామి గుంపుమేస్త్రితో రూ.30వేలు తీసుకుని మట్టిపనులకు వలస వెళ్లాడు. కొన్ని నెలలుగా మట్టి పనులు చేస్తూ అక్కడే ఉన్న టీవీఎస్ కంపెనీలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. యథావిధిగా ఆదివారం రాత్రి పనులకు వెళ్లిన బాబు సోమవారం ఉదయం శవమై కనిపించాడని మృతుని భార్య తెలిపింది. ఈ ఘటనతో తమకు ఎలాంటి సమాచారం లేకుండా గుంపుమేస్త్రి, కంపెనీ వారు శవానికి పోస్టుమార్టం నిర్వహించారని అనంతరం చిన్నచింతకుంట గ్రామానికి మృతదేహాన్ని తీసుకువచ్చి తమకు అప్పగించారని రాములమ్మ బోరున విలపిస్తూ తెలిపింది. తన భర్త మృతిపై అనుమానాలు ఉన్నాయని, ఆయనమృతితో తమ కుటుంబం రోడ్డున పడుతుందని తమను ఆదుకోవాలని బాధితురాలు విలపించారు.

బైక్ పై నుంచి పడి వ్యక్తికి గాయాలు

తెలకపల్లి: బైక్‌పై నుంచి పడి వ్యక్తికి గాయాలైన సంఘటన తెలకపల్లి మండలం గౌరారం సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. తాడూరు మండలంలోని మేడిపూర్‌కు చెందిన గోపాస్ చెన్నయ్య కల్వకుర్తి నుంచి తెలకపల్లికి బైక్‌పై వస్తున్నాడు. గౌరారం సమీపంలో మలుపు ఉండటంతో అదుపు తప్పి కింద పడ్డాడు. చెన్నయ్యకు కుడికాలు విరిగింది. చికిత్స నిమిత్తం నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

రోడ్డుప్రమాదంలో ఇద్దరు దుర్మరణం



సంఘటనా స్థలంలో పడి ఉన్న మృతదేహాలు

జడ్చర్ల టౌన్: జడ్చర్ల–నాగర్‌కర్నూల్ ప్రధాన రహదారిపై నాగసాల సమీపంలో డీసీఎం బైక్‌ను ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ లక్ష్మినర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం బాదేపల్లి పట్టణం నిమ్మబావిగడ్డకు చెందిన వావికుప్పల రామకృష్ణ (19), సంపంగి సాయి (20) ద్విచక్రవాహనంపై నాగసాలకు వెళ్తున్నారు. తెల్కపల్లి నుంచి హైదరాబాద్ వెళ్తున్న డీసీఎం నాగసాల సమీపంలో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. దీంతో వారు 10అడుగుల మేర ఎగిరిపడి మృతి చెందారు. మృతులు నాగసాల గ్రామానికి చెందిన నర్సింహ్మా, రాఘవేందర్‌ల వద్ద పశువుల కాపరిగా ఉన్నారు. స్వగృహం నిమ్మబావిగడ్డ నుంచి నాగసాలకు వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. నాగసాల గ్రామస్తులు డ్రైవర్‌ను పట్టుకుని చితకబాదారు.

డీసీఎం డ్రైవర్‌కు దేహశుద్ధి

దీంతో గాయపడిన డ్రైవర్‌ను 108లో ఆస్పత్రికి తరలించారు. ఏఎస్ఐ రాజులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను బాదేపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లక్ష్మినర్సింహులు చెప్పారు.

ఉత్సాహంగా అథ్లెటిక్స్ పోటీలు

- ప్రతిభ వెలికితీసేందుకే పోటీలు
- ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించాలి
- కలెక్టర్ ఈ.శ్రీధర్

నాగర్ కర్నూల్: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, క్రీడల్లో ప్రతిభావంతులైన విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు గుర్తించాలని కలెక్టర్ ఈ.శ్రీధర్ సూచించారు. జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం నిర్వహించిన పోటీలను ఆయన ప్రారంభించారు. ఆనంతరం సాయంత్రం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకునేందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం అవసరమన్నారు. ద్రోణాచార్య అవార్డు గ్రహీత రమేష్ మాట్లాడారు. అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజు మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో క్రీడాకరుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే ఈ పోటీలు నిర్వహించనట్లు తెలిపారు. తాను చిన్నతనంలో నాగర్‌కర్నూల్ గ్రౌండ్లోనే ప్రక్టీస్ చేసి జతాయ స్థాయికి ఎదిగానని అథ్లెటిక్ జాతీయ క్రీడాకారిణి లావణ్యరెడ్డి జ్ఞాపకాలను పంచుకున్నారు. డీఈఓ జనార్ధన్‌రావు, అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి స్వాములు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జక్కా రఘునందన్‌రెడ్డి, పీఈటీలు పాల్గొన్నారు.





బహుమతులు అందజేస్తున్న కలెక్టర్ శ్రీధర్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత రమేష్, ఎమ్మెల్యే బాలరాజు, పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

విజేతలు వీరే..

నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలు రసవత్తరంగా సాగాయి. వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీలకు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో మొదటి మూడు స్థానాల్లో విజేతల వివరాలిలా ఉన్నాయి. పరుగు పందెం వంద మీటర్లు అండర్–14 బాలుర విభాగంగా కె.తరుణ్(ఇటిక్యాల), సాయికిరణ్(లింగాల్), మహేష్(అమ్రాబాద్), అండర్–16 విభాగంలో రాజు(జేపీనగర్), గిరిబాబు(లింగాల), హరికుమార్(ఇటిక్యాల్), అండర్–18 విభాగంలో శేఖర్(జేపీనగర్), మోహన్(గద్వాల్), నరేష్(లింగాల) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వంద మీటర్లు అండర్–14 బాలికల విభాగంలో సరస్వతి(పదర), గీత(ఉయ్యాలవాడ), లావణ్య(నాగర్‌కర్నూల్), అండర్–16 విభాగంలో ప్రశాంతి(తూడుకుర్తి), అంకిత(ఉయ్యాలవాడ), స్వాతి(నాగర్‌కర్నూల్), అండర్–18 విభాగంలో సుష్మ(కల్వకుర్తి), స్వప్న(కల్వకుర్తి), సరస్వతి(తాడూరు), 800 మీటర్లు బాలికల విభాగంలో అండర్–14లో చందన(ఉయ్యాలవాడ), సునిత(కోడేర్), సరిత(కల్వకుర్తి), అండర్–16లో స్వేతా (నాగర్‌కర్నూల్), మౌనిక(కల్వకుర్తి), రవిత(ఉయ్యాలవాడ), అండర్–18 విభాగంలో మౌనిక(కల్వకుర్తి), సునిత(ఉయ్యాలవాడ), కల్యాణి(కల్వకుర్తి), 800 మీటర్లు బాలుర అండర్–14 విభాగంలో తరుణ్(జేపీ నగర్), సాయిబాబా(లింగాల), నవీన్(రాచూరు), అండర్–16 విభాగంలో సురేందర్(జేపీ నగర్), కీరణ్‌కుమార్(జేపీ నగర్),శివకుమార్(పెద్దముద్దునూర్), అండర్–18 విభాగంలో శివకుమార్(లింగాల), పాండు(మన్ననూర్),రాంచందర్(మన్ననూర్) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. అలాగే, షాట్‌పుట్ అండర్–14 విభాగంలో అనూష(కల్వకుర్తి), అనిత(కల్వకుర్తి),స్నేహ(కల్వకుర్తి), అండర్–16లో సుజాత, శోభ(తూడుకుర్తి), మంజుల(రఘుపతిపేట), అండర్–18 విభాగంలో సరిత(కల్వకుర్తి), బాలీశ్వరీ(నాగర్ కర్నూల్), శారద(తాడూరు), బాలుర అండర్–14లో సురేష్, షబ్బీర్, నితిన్, అండర్–16 విభాగంలో శివనాయక్, అమ్రు నాయక్, ఆంజనేయులు(జేపీనగర్), అండర్–18 విభాగంలో పృధ్వీరాజ్, గౌతం(మున్ననూర్), మహేష్(మున్ననూర్) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. పీఈటీలు ప్రసాద్, కమేష్, పూర్ణచంద్, మోహన్‌లాల్, శేఖర్, కృష్ణ, రవి, రామన్, వీరప్ప, రాజన్, అలివేళ, రాజేందర్, కృష్ణయ్య, సంపూర్ణ పాల్గొన్నారు.

లాంగ్ జంప్‌లో..

బాలికల అండర్–14 విభాగంలో అనిత(కోడేరు), యాదమ్మ(తూడుకుర్తి), అన్నపూర్ణ(కల్వకుర్తి), అండర్–16 విభాగంలో ప్రియాంక, స్వాతి, వాణి, అండర్–18 విభాగంలో అనూష(కల్వకుర్తి), ప్రభావతి(నాగర్‌కర్నూల్), పార్వతి(కల్వకుర్తి), లాంగ్ జంప్ బాలుర అండర్–14లో సునీల్(పదర), అరుణ్(ఇటిక్యాల), మహమూద్(ఇటిక్యాల), అండర్–16 విభాగంలో శివ(మార్చాల), నవీన్(వనపర్తి), గిరిబాబు(లింగాల), అండర్–18 విభాగంలో బాలకోటి(బాలానగర్), కృష్ణ ప్రసాద్(తెలకపల్లి), నరేష్(మన్ననూర్) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలవగా ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజు, కలెక్టర్ శ్రీధర్, నాగపురి రమేష్ తదితరులు జ్ఞాపికలు, నగదు బహుమతులు అందజేశారు.

అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు ధరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు. మైక్రోబయోలజీ, బయోకెమిస్ట్రీలో పీజీ ఉన్న అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 31న ఉదయం 10 గంటలకు కళాశాలలో ఒరిజినల్ సర్టిఫికెట్‌తో హాజరుకావాలిని పేర్కొన్నారు.

గురుకుల ప్రవేశాలకు..

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్సియల్ పాఠశాలల్లో 6,7 తరగతులు చదువుతున్న విద్యార్థులకు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేక అధికారి కలీం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో ముఖ్యంగా బడిబయటి పిల్లలు, వీధిబాలలకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని, వీరితో పాటు తల్లిగాని, తండ్రి గాని లేని విద్యార్థులకు సీట్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు సుదర్శన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ ప్రక్కన, పాలమూరు సీడ్స్ ఎదురుగా ఉన్న పాఠశాలలో సంప్రదించాలని పేర్కొన్నారు.

క్రీడాస్ఫూర్తి అలవర్చుకోవాలి: ఎమ్మెల్యే



5 కే రన్‌లో గెలుపొందిన విద్యార్థులు

కేఎల్ఆర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో 5కే రన్

పెబ్బేరు: ప్రతిఒక్కరూ క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకొని కేఎల్ఆర్ స్పోర్ట్స్ క్లబ్ అధ్వర్యంలో నిర్వహించిన 5కే రన్‌ను ఆయన జెండా ఊపిప్రారంభించారు. పోలీసులు ఎస్ఐ ఓడీ రమేష్ అధ్వర్యంలో ముందస్తు రోడ్డుపై వాహనాలు రాకుండా ఆరగంట నిలిపి వేశారు. కేఎల్ఆర్ స్పోర్ట్స్ క్లబ్‌కు చెందిన చెలిమిల్ల మహేష్ మొదటి విన్నర్‌గా ఎంపికయ్యాడు, రెండో విన్నర్‌గా నాగరాజు, మూడో విన్నర్‌గా శేఖర్, నాల్గో స్థానంలో సుజాత, సునిత మిగత ముగ్గురు ఎంపికైయ్యారు. కేఎల్ఆర్ స్పోర్ట్స్ క్లబ్ అసోషియన్ అధ్వర్యంలో మొదటి బహుమతి మహేష్‌కు రూ.3వేలు, షీల్డ్, ఎల్లయ్య యాదవ్, రెండవ బహుమతి నాగారాజు రూ.2వేలు, షీల్డ్, గోనెల సహదేవుడు, మూడో బహుమతి శేఖర్ రూ.వెయ్యి, షీల్డ్, లాల్‌సింగ్ మిగితా కీడ్రాకారులకు దాతలు ఇచ్చారు. సర్పంచ్ అక్కి సుశీల, ఎంపీపీ పద్మావతి, కేఎల్ఆర్ స్పోర్ట్స్ నిర్వహకులు కృష్ణకుమార్‌రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్‌ప్రసాద్, వార్డు సభ్యులు అక్కి శ్రీనివాస్‌గౌడు, గోనెల సహదేవుడు ఉన్నారు.

లక్ష్మణ్‌కు 'బంజారా కీర్తిరత్న'



జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): మహబూబ్‌నగర్‌కు చెందిన ప్రముఖ మానసిక శాస్త్రవేత్త పి.లక్ష్మణ్‌కు బంజారా కీర్తిరత్న అవార్డు దక్కింది. మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 2017 ఏడాదికి చెందిన బంజారా కీర్తిరత్న అవార్డును రామన్‌మెగసెస్ అవార్డుగ్రహీత రాజేందర్ రెడ్డి, ఎంపీ సీతారాంనాయక్, ఎమ్మెల్యే రవీంద్రనాయక్ చేతుల మీదుగా అందుకున్నారు. 5143 శిక్షణ కార్యక్రమాల ద్వారా 16 లక్షల మందికి శిక్షణ ఇచ్చిన అంశాలను ప్రాతిపదికన తీసుకుని ఆయనకు ఈ అవార్డును ప్రదానం చేశారు. కార్యక్రమంలో గిరిజన సహకార సంస్థ చైర్మన్ గాంధీ నాయక్, జగన్నాథరావు, వంశీనాయక్ పాల్గొన్నారు.

ఓపెన్ అడ్మిషన్లపై దృష్టి సారించాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా వ్యాప్తంగా ఓపెన్ ఇంటర్, పదిలో అడ్మిషన్లు పొందేందుకు ప్రతి కోఆర్డినేటర్ చొరవ తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి సోమిరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రలలోని ఆర్వీఎం సమావేశ మందిరంలో ఓపెన్ పాఠశాలల కో–ఆర్డినేటర్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అడ్మిషన్ల అనంతరం వారికి పుస్తకాలను సకాలంలో అందేవిధంగా చూడాలన్నారు. క్రమం తప్పకుండా వారికి పరీక్షలు, సిలబస్ పై అవగాహణ కల్పించాలని పేర్కొన్నారు.

10న బ్రాహ్మణపరిషత్ సమావేశం

వనపర్తిటౌన్: బ్రహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుందామని బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ రాష్ట్ర డైరెక్టర్ జోషి గోపాలశర్మ అన్నారు. సెప్టెంబర్ 10న బ్రాహ్మణుల ఉమ్మడి జిల్లా సమావేశం ఉందని, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ రమణాచారి హాజరుకానున్నట్లు వెల్లడించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో బ్రహ్మణ సంఘం ప్రతినిధులతో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో బ్రాహ్మణ సంఘం జోగుళాంబ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి దుండిగల్ ఆనంద్‌శర్మ, మోహన్‌రావు, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు సంపత్‌కుమార్‌రావు, వెంకటేశ్వర్‌రావు, వనపర్తి జిల్లా అధ్యక్షుడు సిద్ధాంతి రమేష్, ప్రతినిధులు రామచంద్రరావు, సందీపచారి, మురళీధర్‌రావు పాల్గొన్నారు.

విద్యార్థి హక్కులను కాలరాయొద్దు



మాట్లాడుతున్న టీవీవీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్

అచ్చంపేట: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి సంఘాలపై ఆంక్షలు విధిస్తూ హక్కులను కాలరాస్తుందని తెలంగాణ విద్యార్థి వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ అన్నారు. మంగళవారం అచ్చంపేట టీఎన్‌జీఓ భవనంలో నిర్వహించిన డివిజన్ స్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. వేలాది మంది విద్యార్థులు ప్రాణాలర్పించి సాధించుకున్న విద్యార్థులకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. విద్యను పూర్తిగా వ్యాపార సరుకులుగా మార్చి పేద, మద్యతరగతి విద్యార్థులకు అందకుండా చేస్తున్నారని విమర్శించారు. విద్యాహక్కు చట్టం నిబంధనలు పాటించని పాఠశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల సమస్యలపై తమ సంఘం నిరంతరం పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో ఉమ్మడిజిల్లా అధ్యక్షుడు కిశోర్, ప్రజాఫ్రంట్ సభ్యులు అంబన్న, శ్రీశైలం, అశోక్, డివిజన్ అధ్యక్షులు ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శి రాజు, కోశాధికారి అరవింద్, ఉపాధ్యక్షుడు పి.సుబ్రమణ్యం, కమిటీ సభ్యులు అనిల్, శ్రీధర్, శేఖర్, నాగరాజు, కృష్ణ, అశోక్, ప్రవీణ్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

హలో సాక్షి..
నాగర్‌కర్నూల్ : 9493080108,
రూరల్ : 9553955696
టౌన్ : 9505219990
విద్యావిభాగం : 9059215121, 9704575988,
నాగర్‌కర్నూల్ క్రైం : 8886289624
కందనూలు : 9705377191
తాడూరు : 9440069118
తెలకపల్లి : 9705347087
తిమ్మాజీపేట : 8500180506

అద్దె భవనాల్లో అంగన్‌వాడీలు

- మంజూరుకాని సొంత భవనాలు
- ఇబ్బందుల్లో చిన్నారులు

తెలకపల్లి: ప్రభుత్వం పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తామని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నా సొంత భవనాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మండలంలో 47 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. అందులో 34 సొంత భవనాల్లో ఉండగా ఆరు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. దీంతో చిన్న గదులు, శిథిలావస్థలో ఉండటంతో చిన్నారులకు అస్వస్థతగా మారింది.

ఆరు కేంద్రాలు అద్దె భవనాల్లో...
లక్నారం రెండో కేంద్రం, ఆలేరు మూడో కేంద్రం, రాకొండ రెండో కేంద్రం, తెలకపల్లి మూడో కేంద్రం, కారువంగ మూడో కేంద్రం అద్దె భవనంలో కొనసాగుతుంది. కారువంగలో అద్దె భవనం కూడా లేకపోవడంతో కమ్యూనిటీ భవనంలో కొనసాగుతోంది. అలాగే నడిగడ్డ రెండో కేంద్రం, జమిస్తాపూర్, బండపల్లి, తెలకపల్లి 4,5 కేంద్రాలు, గౌరారం -2, గడ్డంపల్లి-3, మదనాపురం, వట్టిపల్లి తండా, గట్టురాయిపాకుల మొత్తం 11 అంగన్‌వాడీ కేంద్రాలు ఆయా గ్రామాలలో పాఠశాలల్లో కొనసాగుతున్నాయి. గౌరెడ్డిపల్లి, వట్టిపల్లి గ్రామాలలో అంగన్‌వాడీ టీచర్లు లేక ఆయాలే చిన్నారులకు విద్యనందిస్తున్నారు.



తెలకపల్లిలో ఇరుకు అద్దె భవనంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రం

715మందికి లబ్ధి...
కేంద్రాల్లో 7నెలల నుంచి 3ఏళ్ల పిల్లలు మగపిల్లలు 658మంది, ఆడపిల్లలు 606 మొత్తం 1264మంది ఉన్నారు. మూడు నుంచి ఐదేళ్ల మగపిల్లలు 333మంది, ఆడపిల్లలు 382మంది మొత్తం 715మంది చిన్నారులు ఉన్నారు. బాలింతలు161, గర్భిణులు 226 మొత్తం 387మంది అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధి పొందుతున్నారు.

సొంత భవనం కావాలి



సొంత భవనం లేకపోవడం వల్ల సింగిల్‌విండో భవనంలో విద్యార్థులకు విద్యనందిస్తున్నాం. దీంతో చిన్నారులకు ఇబ్బందికరంగా మారింది. సొంత భవనం ఏర్పాటు చేస్తే ఆటపాటలు, కేంద్రానికి వచ్చే గర్భిణులు, తల్లులకు సౌకర్యంగా ఉంటుంది.
– అరుణ, అంగన్‌వాడీ కార్యకర్త, గౌరారం

నూతన భవనాలకు ప్రతిపాదనలు పంపాం



మండలంలో చాలా అంగన్‌వాడీ కేంద్రాలను పాఠశాలలకు అనుసంధానం చేశాం. నూతన భవనాల కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపాం. పాఠశాలలు అనుసంధానం చేయడంతో చిన్నారులకు సౌకర్యంగానే ఉంది.
– వెంకటేశ్వరమ్మ, సీడీపీఓ, నాగర్‌కర్నూల్

ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయాలి



తెలకపల్లి: స్థానిక బీసీ కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచెను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఇళ్ల మధ్య నే ప్రధాన రోడ్డు పక్కన చేతిపంపు వద్ద ఉన్న ఈ ట్రాన్స్‌ఫార్మర్‌కు గతంలో కంచె ఏర్పాటు చేశారు. అయితే అది ధ్వంసమైంది. ప్రమాదాలు జరుగక ముందే అధికారులు చర్య తీసుకోవాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9493080108

న్యూస్ బాక్స్

పశువుల మందులపై జేడీ ఆరా

తిమ్మాజిపేట: పశువైద్యశాలలో అందుబాటులో ఉన్న మందులపై మంగళవారం జిల్లా పశువైద్యాధికారి అంజలప్ప ఆరా తీశారు. మందుల నిల్వపై డాక్టర్ శివరాజ్‌ను అడిగి తెలుసుకున్నారు. సోమవారం కొన్ని మందులు వచ్చాయని, మండలంలో ఉన్న పశుసంపదకు సరిపోవని పేర్కొన్నారు. కొత్తగా గొర్రెలు రావడంతో వాటికి సరఫరా చేసేందుకు ఇబ్బందిగా ఉందని డాక్టర్ శివరాజ్ జిల్లా వైద్యాధికారికి వివరించారు. త్వరలో సరిపడ మందులు అందిస్తామని ఆయన హామీనిచ్చారు.

స్వర్ణకారుల సంఘం కమిటీ ఎన్నిక

కందనూలు: పట్టణ స్వర్ణాకారుల నూతన కార్యవర్గాన్ని స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన సమావేశంలో ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాసోజు సురేష్ చారి, ఉపాధ్యాక్షుడిగా కె. శ్రీనివాసాచారి, ప్రధానకార్యదర్శిగా పి బ్రహ్మాచారి,కార్యదర్శి రాజు,కోశాధికారి కె,రఘుచారి, గౌరవ అధ్యక్షుడిగా రవీంద్ర చారి,శంకరాచారి, కృష్ణామాచారిలను ఎనుకున్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు సురేష్ చారి మాట్లాడుతూ స్వర్ణకారుల సమస్యలు పరిష్కరించుకొనుటకు, ప్రభుత్వ పరంగా వచ్చే పథకాలు స్వర్ణకారులకు చెందేవిధంగా పోరాటం చేస్తామని చెప్పారు.

జానపద కళాకారులకు సన్మానం

కందనూలు: జానపద కళాకారుల దినోత్సవాని పురస్కరించుకుని కందనూలు కళాసేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం కళాకారులను సన్మానించారు. స్థానిక నేషనల్ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో జానపద కళాకారులు పాలోజి సత్యం, రాంచదర్, కృష్ణయ్యగౌడ్, డప్పు కృష్ణ, కెపి గౌడ్, డాన్స్ రాములను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాసేవా సమితి అధ్యక్షుడు సత్యం మాట్లాడుతూ జనపద కళాకారుల ద్వారా ఎన్నో ఉద్యామాలు ప్రజలకు చేరువయ్యాయని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమానికి ఊపిరి ఊదారన్నారు.



జానపద కళాకారులకు సన్మానం చేస్తున్న కందనూలు కళాసేవా సమితి సభులు

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

తెలకపల్లి: క్రీడలు ఆరోగ్యాన్నిస్తాయని, స్నేహ భావం పెంపొందుతుందని ఎస్ఐ కనకయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. జాతీయ క్రీడా దినోత్సవం, ద్యాన్ చంద్ జయంతి సందర్భంగా ఆయన ర్యాలీని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్ఐ, ఎంఈఓ రాజశేఖర్‌రావు, సర్పంచ్ నిర్మల మాట్లాడుతూ క్రీడల వల్ల ప్రతిఒక్కరి మధ్య స్నేహభావం పెంపొందుతుందని అన్నారు. పట్టుదలతో చదవాలని, అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తదితర పోటీలు నిర్వహించారు. సీనియర్, జూనియర్ జట్లు గెలుపొందాయి. పీఈటీ సీతారాం, అనిల్‌కుమార్ రెడ్డి, రమేష్‌బాబు, యాదవరెడ్డి, అరుణ, సాయిలీల, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్సై, ఎంఈఓ, సర్పంచ్

ఘనంగా వ్యవహారిక భాషా దినోత్సవం

తాడూరు: గిడుగు రాంమ్మూర్తి జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని సీపీఎస్ పాఠశాల ఆవరణలో మంగళవారం తెలుగు వ్యవహారిక భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగు భాషపై వ్యాసరచన, పద్యాల పోటీలు విద్యార్థులకు నిర్వహించారు. పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేయడంతోపాటు తెలుగు అభిమాని, రిటైర్డ్ ఉపాధ్యాయుడు విష్ణుమూర్తిని సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక జీహెచ్ఎం పర్వత్ రెడ్డి, హెచ్ఎం భద్రన్న, ఉపాధ్యాయులు నర్సింహులు, రాజయ్య, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

డీఎంహెచ్ఓకు సన్మానం

నాగర్‌కర్నూల్ క్రైం: ఉత్తమ వైద్య సేవలు అందించినందుకు రాష్ట్ర స్థాయి ఇంటెన్సివ్ అవార్డు పొందిన డీఎఅండ్‌హెచ్ఓ డాక్టర్ సుధాకర్‌లాల్, కేఎల్ఐ ఆఫీస్‌లో పనిచేస్తూ జిల్లా అవార్డు పొందిన బాలస్వామిలకు అంబేద్కర్ ఐడియాలజీ మిషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆదిత్య ఆస్పత్రిలో సన్మానం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ వైద్యశాలల పర్యవేక్షకుడిగా ప్రజారోగ్య పరిరక్షుడిగా సేవలందిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో అంబేద్కర్ ఐడియాలజీ అధ్యక్ష, కార్యదర్శులు మద్దిలేటి, శోభన్‌బాబు, కందనూలు కళా సేవా సమితి నాయకులు డి.రాములు, కె.చంద్రయ్య, గోవర్ధన్, ఈశ్వర్, కృష్ణ, చ్నెనయ్య, శేషగిరి, సాయిబాబు, వెంకటేష్, భీముడు, తదితరులు ఉన్నారు.

లోకల్ వాయిస్

కల్వర్టు ఏర్పాటు చేయాలి



తెలకపల్లి: మండలంలోని గౌరారం సమీపంలో కల్వకుర్తి వెళ్లే బీటీ రోడ్డుపై కల్వర్టును ఏర్పాటు చేయాలి. కల్వర్టు ధ్వంసం కావడం, అక్కడే మూలమలుపు ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికే 20మందికి పైగా కల్వర్టు గుంతలో పడి తీవ్ర గాయాలపాలయ్యారు. మంగళవారం మధ్యాహ్నం ఓ వ్యక్తి గుంతలో పడి కాలు పూర్తిగా విరిగిపోయింది. కల్వర్టు గుంత వల్ల ఎప్పుడే ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నాం. కల్వర్టును బాగు చేయడంపై ఎవరూ పట్టించుకోవడం లేదు. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సూచిక బోర్డును ఏర్పాటు చేసి ప్రమాదాలు అరికట్టాలి.
– సైదులు, ఆటో డ్రైవర్, గౌరారం

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, ముంబైలల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. ఉత్తరాఖండ్, కేరళ, కర్ణాటక, ఒడిశా, తూర్పు రాజస్తాన్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. దక్షిణ తమిళనాడు, జమ్మూ కశ్మీర్ వాయవ్య ప్రాంతం మినహా దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

గుంటూరు / మహబూబ్‌నగర్ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

32.2°/24.6° 28.7°/22.1°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.4	27.0
కోల్‌కతా	32.8	25.6
బెంగళూరు	26.6	20.6
ముంబై	28.2	24.1
చెన్నై	33.8	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	33.7/24.3	రాజమండ్రి	30.9/25.5
ఒంగోలు	33.7/24.3	తాడేపల్లిగూడెం	30.9/25.5
అనంతపురం	33.6/24.7	వరంగల్	30.7/24.5
చిత్తూరు	33.5/25.4	కరీంనగర్	30.6/24.8
తిరుపతి	33.5/25.4	శ్రీకాకుళం	30.5/25.0
నెల్లూరు	33.4/25.0	విజయనగరం	30.5/25.0
కడప	33.2/25.0	ఆదిలాబాద్	30.1/22.1
విజయవాడ	33.0/24.5	విశాఖపట్నం	29.7/24.4
గుంటూరు	32.2/24.6	హైదరాబాద్	29.0/22.1
నల్లగొండ	31.6/23.6	రంగారెడ్డి	29.0/22.1
ఖమ్మం	31.6/21.0	నిజామాబాద్	28.9/23.9
కాకినాడ	31.1/25.0	మెదక్	28.8/21.2
ఏలూరు	30.9/25.5	మహబూబ్‌నగర్	28.7/22.1

బుల్లితెర

సాక్షి TV (SAKSHI TV)


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 కథ
మ.12.00 నాయకుడు
మ.03.00 అమ్మాయి బాగుంది
సా.06.00 నీ స్నేహం
రా.09.00 ఆటాడిస్తా




మూవీస్ నౌ
ఉ.06.15 ఇన్‌టు ద స్టార్మ్
ఉ.08.00 మిస్టర్ నైస్ గై
ఉ.09.50 స్పిసిస్
మ.01.40 డై అనదర్ డే
రా.09.00 వాల్-ఈ




హెచ్‌బీవో
ఉ.07.43 ఎక్స్ ఎక్స్ ఎక్స్
ఉ.11.28 షావోలిన్ సాసర్
మ.03.10 సూసైడ్ స్క్వాడ్
సా.05.15 ద హ్యాంగోవర్-3
రా.09.00 మంకీ ట్రబుల్



సోనీ పిక్స్
ఉ.06.00 స్పైడర్ మ్యాన్
ఉ.08.24 మెన్ ఇన్ బ్లాక్ 3
ఉ.10.35 ద మమ్మీ రిటర్న్స్
సా.05.56 వార్‌క్రాఫ్ట్
రా.11.00 వోల్ఫ్ టొటెమ్



మా మూవీస్
ఉ.07.00 నా బంగారు తల్లి
ఉ.09.00 ఒకటో నంబర్ కుర్రోడు
మ.12.00 రాజేశ్వరి కల్యాణం
మ.03.00 రౌద్రం
సా.05.00 విల్లా



జీ యాక్షన్
ఉ.07.07 స్టైల్
ఉ.11.08 ఇన్సాఫ్
మ.02.04 శివమ్
రా.08.00 ప్లాట్‌ఫామ్
రా.11.05 ఇన్సానియత్




సూక్ష్మధాతు లోపాల నివారణ

వ్యవసాయ శాఖ ఏడీఏ మహ్మద్ ఖాద్రీ

అలంపూర్: ఖరీఫ్ పత్తి పంట సాగులో సూక్ష్మ ధాతు లోపంతో పంట పసుపు రంగులోకి మారి దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని వ్యవసాయ శాఖ ఏడీఏ మహ్మద్ ఖాద్రి రైతులకు సూచించారు. అందుకే రైతులు ముందస్తుగా వాటి నివారణ చర్యలను వివరించారు.

మెగ్నీషియం..

మెగ్నీషియం పోషక లోపం ఉన్నప్పుడు ముదురు ఆకుల అంచులు నుంచి మధ్య భాగం పసుపు రంగులోకి మారి ఆకుల ఈ నెలలో మాత్రం ఆకుపచ్చగా ఉంటాయి. ఆకులు ఎండుబారి ఎండి రాలిపోతాయి. ఈ లోపం పోటాషియం ఎక్కువగా ఉన్న నేలల్లో కనిపిస్తోంది. మెగ్నీషియం లోప నివారణకు లీటర్ నీటికి 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేటును పంట వేసిన 45 నుంచి 75 రోజుల తర్వాత రెండు సార్లు పంటపై పిచికారీ చేయాలి.



మెగ్నీషియన్ లోపం ఉన్న పత్తి



మెగ్నీషియం లోపం ఉన్న పత్తి మొక్క ఆకు



పత్తిలో జింకు లోపం

జింకు లోపం..

జింకు లోపం ఉన్న మొక్క, ఆకుల మధ్య కనిపిస్తోంది. ఈనెల మధ్య భాగం పసుపు పచ్చగా మారుతుంది. కొమ్మ చివరి ఆకులు చిన్నవిగా ఉండి కణుపుల మధ్య దూరం తగ్గుతుంది. సేంద్రియ పదార్థం తక్కువైనా నేలలో సున్నం పాలు లేదా భాస్వరం ఎక్కువగా ఉన్న ఈ లోపం కనిపిస్తోంది. జింకు లోప నివారణకు ఆఖరి దుక్కిలో ఎకరాకు 20 కిలోలు జింకు సల్ఫేట్ వేయాలి. లేదా పంట మీద జింకు లోప లక్షణాలు గుర్తించిన వెంటనే లీటరు నీటికి 2 గ్రాముల జింకు సల్ఫేట్‌ను 5 లేదా 6 రోజుల వ్యవధిలో 2 నుంచి 3 సార్లు పిచికారి చేయాలి.

బోరాన్..

ఈ పోషక లోపం వలన కొత్తగా పెరిగే చివరి మొగ్గలు దెబ్బతింటాయి. మొగ్గల పెరుగుదల ఆగిపోయి పక్క మొగ్గల నుంచి అనేక కొమ్మలు వచ్చి మొక్క చివర గుబురుగా కనిపిస్తోంది. ఆకులు, కాండాలు, చివరి మొగ్గలు, రంగు, రూపాలు మారిపోయి అన్ని భాగాలు ముతకగా దళసరిగా, పెలుసుగా ఉండి కుళ్లిపోయినట్లు కనిపిస్తే అది బోరాన్ లోపం అని గుర్తించవచ్చు. బోరాన్ లోప నివారణకు పంట వేసిన 60 నుంచి 90 రోజుల తర్వాత లీటరు నీటికి 1 గ్రాము బోరాక్స్ కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు సార్లు పిచికారీ చేస్తే తగ్గిపోతుంది.

అధికారి సలహా



మహ్మద్ ఖాద్రీ, వ్యవసాయ శాఖ ఏడీఏ

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 8 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– 3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు	– 7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	– 25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	– 10 ఖాళీ ఉన్నాయి
సేవలు	
సహస్రదీపాలంకరణ సేవ	– 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం	– 200ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం	– 230 ఖాళీ ఉన్నాయి
బుధవారం ప్రత్యేక సేవ	: సహస్రకలశాభిషేకం



వరిలో అగ్గితెగులు నివారణ ఇలా..



అగ్గి తెగులు సోకిన వరిపైరు

పెద్దకొత్తపల్లి: మండలంలోని సాతాపూర్, జొన్నలబొగుడ, కొత్తపేట, నారాయణపల్లి, గంట్రావుపల్లి, కల్వకోల్ గ్రామాల్లో ఖరీఫ్‌లో సాగు చేసిన వరి పైరుకు అగ్గితెగులు సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆర్ఎన్ఆర్ రకానికి ఎకరాకు 400గ్రా. జింక్ పిచికారీ చేసుకోవాలని ఏఓ మధుశేఖర్ సూచించారు. ఎర్ర తెగులుకు కాంబోజిలెటిక్ ఎకరాకు 400గ్రా. పిచికారీ చేసుకుంటే ఈ తెగులు నివారించవచ్చన్నారు. రైతులు వరి పొలంలో ఎక్కువగా నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. యూరియా వాడకాన్ని తగ్గించి తెగులు నివారించుకోవాలన్నారు.

వారంలోగా ఇన్సూరెన్స్ పూర్తిచేయాలి

తిమ్మాజిపేట: ఇటీవలకాపరులకు ఇచ్చిన అన్ని గొర్రెలకు ఇన్సూరెన్స్ చేయాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ అంజలప్ప సూచించారు. సోమవారం తిమ్మాజిపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 19,253 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేయాల్సి ఉండగా, అందులో 2,183 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేశామన్నారు. వాటికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జీవ సమృద్ధి డాట్‌కాం ద్వారా ఇన్స్‌రెన్స్ చేస్తున్నట్లు తెలిపారు. మండలాల పశువైద్యాధికారులు వారంలోపు గొర్రెలకు ఇన్సూరెన్స్ రెన్స్ చేయించాలన్నారు. రాష్ట్రంలో నాగర్‌కర్నూల్ జిల్లా గొర్రెల పంపిణీ, ఇన్సూరెన్స్ చేయడంలో చాలా వెనుకబడిందన్నారు. మార్చిలోగా పూర్తి స్థాయిలో గొర్రెల పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.




చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	144	168

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలు ముందుకు సాగవు. ధనవ్యయం. ముఖ్య నిర్ణయాలలో మార్పులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహవంతంగా ఉంటాయి.

వృషభం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం. ఆధ్యాత్మిక చింతన. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.



మిథునం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. పాత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. విద్యావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో కొత్త ఆశలు.

కర్కాటకం: ఎంత శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆధ్యాత్మిక చింతన. అనారోగ్య సూచనలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి.

సింహం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. దూరప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువర్గంతో అకారణ వైరం. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

కన్య: అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. ఆర్థిక ప్రగతి. వస్తులాభాలు. చిన్ననాటి స్నేహితుల కలయిక. విందువినోదాలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: కొత్త రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బంధుమిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగులకు అదనపు పనిభారం.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: ఆదాయం అంతగా కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. వ్యాపార విస్తరణ యత్నాలు మందగిస్తాయి. ఉద్యోగులకు శ్రమాధిక్యం.

మకరం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆహ్వానాలు అందుతాయి. ముఖ్య నిర్ణయాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

కుంభం: చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తినిస్తాయి.

మీనం: రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. వ్యయప్రయాసలు. మిత్రుల నుంచి ఒత్తిడులు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

– సింహంభట్ల సుబ్బారావు

జోగినీ.. అభాగిని

- శిథిలావస్థలో నివాస కాలనీ
- ఇబ్బందుల్లో లబ్ధిదారులు
- పట్టించుకోని అధికారులు

మక్తల్: జోగినీల పునరావాసానికి ఇరవై ఏళ్ల క్రితం ప్రభుత్వం ఇళ్లు నిర్మించినప్పటికీ అధికారుల నిర్లక్షం, వైఫల్యంతో లబ్ధిదారులకు ఏమాత్రం ఉపయోగకరంగాలేదు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించి మొక్కుబడిగా ఇండ్లు నిర్మించి చేతులు దులుపుకుంది. ప్రస్తుతం అవి శిథిలావస్థలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈరోజు వరకు జోగినీలు ఆ ఇళ్లలో కాపురాలు పెట్టిన దాఖలాలు లేవు.



జోగినీ కాలనీ ఇదే (బాబు జగ్జీవన్‌రామ్ నగర్)



జోగినీ కాలనీలో కూలిపోయిన ఇళ్లు

26 ఇళ్లతో కాలనీ..

మక్తల్ పట్టణంలో 1988లో అప్పటి ప్రభుత్వం దాదాపు 26మందికి ఇళ్ల స్థలాలు కేటాయించి ఓ కాలనీని నిర్మించి దానికి బాబు జగ్జీవన్‌రాం నగర్‌గా నామకరణం చేశారు. అప్పట్లో జోగినీ కాలనీ పట్టణానికి చాలా దూరంగా ఉండేది. దీంతో వారు అక్కడ నివాసం ఉండేందుకు సుముకత చూపలేదు. ఫలితంగా కాలనీలో నిర్మించిన ఇళ్లు శిథిలావస్థకు చేరాయి. మరికొన్ని ఇళ్లు పూర్తిగా పడిపోయాయి. గత్యంతరం లేని మరికొందరు అరకొర సౌకర్యాల మధ్య ఇదే కాలనీలో నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం కాలనీలో నివాసం ఉంటున్నవారికి కనీస సౌకర్యాలు లేకపోవడంతో అయోమయంలో పడ్డారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి

కాలనీలో ఇళ్లను పునఃనిర్మించి కనీస సౌకర్యాలు కల్పించాలని బాధితులు కోరుతున్నారు. గతంలో నిర్మించిన ఇళ్లు నాసిరకంగా ఉండటంతో నివాసయోగ్యంగా లేవని ఆందోళన చెందుతున్నారు. సంగంబండ రోడ్డు వైపు కొత్తగా ఇళ్లు నిర్మించుకోవడంతో అటు జోగిని కాలనీకి మంచి డిమాండ్ ఏర్పడింది. పదేళ్లక్రితం ఆర్‌డబ్ల్యూయస్ శాఖ అధికారులు వాటర్ ట్యాంక్ కోసం రూ.6లక్షలు మంజూరు చేశారు. ఈ రోజు వరకు అక్కడ వాటర్‌ట్యాంక్ నిర్మించకపోవడం గమనార్హం. హైటెన్షన్ విద్యుత్ లైన్లు ఉండటంతో మరింత ఆందోళన చెదుతున్నారు.

సౌకర్యాలు కల్పించాలి

జోగినీ కాలనీలో ప్రభుత్వం సౌకర్యాలు మెరుగుపర్చడానికి చర్యలు తీసుకోవాలి. ఇరవై ఏళ్ల క్రితం నిర్మించిన ఈ కాలనీలో అనేక సమస్యలు తలెత్తాయి. సమస్యలు పరిష్కరించాలని అధికారులు, నాయకులకు విన్నవించినా ఫలితం లేకపోయింది. అధికారులు స్పందించాలి.

– కర్రెం ఎల్లమ్మ, మక్తల్

నాణ్యత లేక ఇళ్లు కూలింది



కాలనీలో నిర్మించిన ఇళ్లు నాణ్యత లేకపోవడంతోనే కూలిపోయింది. అధికారులు పరిశీలించి కాలనీల్లో బాధిత కుటుంబాలందరికీ నాణ్యతతో ఇండ్లు నిర్మించాలి. శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లు ఎప్పుడు కూలుతాయోమోనని భయంగా ఉంది.

– కర్రెం నారాయణమ్మ, మక్తల్

డీసీఎం ఢీకొని కౌలు రైతు మృతి

ఇటిక్యాల(అలంపూర్): పొలం పనులకు వెళ్లి తిరుగు ప్రయాణంలో స్వగృహంకు చెరుకుంటున్న రైతును డీసీఎం మృత్యువు రూపంలో కబలించింది. ఈ సంఘటన మంగళవారం రాత్రి ఇటిక్యాల మండలం వేముల గ్రామస్టేజీవద్ద చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. ఇటిక్యాల మండలం వేముల గ్రామానికి చేందిన బోయ తిమ్మారాజు(45) తన పొలానికి వెళ్లి స్వగృహానికి వస్తున్న సమయంలో రోడ్డుదాటుతుండగా, కర్నూల్ వైపు నుంచి హైదరాబాద్ వెళ్తున్న డీసీఎం తిమ్మరాజును ఢీకొట్టింది. సంఘటనలో తిమ్మారాజు అక్కడికక్కడే మృతి చేందాడు. సంఘటన స్థలానికి కొదండాపురం హెడ్‌కానిస్టేబుల్ భాస్కర్ చెరుకొని మృత దేహన్ని పోస్టుమార్టం నిమిత్తం అలంపూర్‌కు తరలించారు. రోడ్డుపై నిలిచిన వహనాలను పంపించారు. మృతునికి భార్య భాగ్యమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబానికి గ్రామ సర్పంచు లక్ష్మన్న, నాయకుడు శేఖర్‌రెడ్డి, ఆటోరవి ప్రభుత్వపరంగా కౌలు రైతును అదుకోవలని కోరారు.

జూరాల నీటి మట్టం 6.19 టీఎంసీలు

ధరూరు(గద్వాల): ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద మంగళవారం స్వల్పంగా పెరిగినట్లు పీజేపీ అధికారులు తెలిపారు. వర్షాల ఆధారంగా వరద పెరిగిందని అధికారులు తెలిపారు. సోమవారం ప్రాజెక్టుకు 2,546 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, మంగళవారం సాయంత్రం వరకు 3,579 క్యూసెక్కులకు పెరిగినట్లు వారు పేర్కొన్నారు. జూరాల ఆయకట్టు రైతులకు సాగునీటి నిమిత్తం ఎడమ కాల్వ ద్వారా 1,010 కుడి కాల్వ ద్వారా 715 క్యూసెక్కులతో పాటు సమాంతర కాల్వ ద్వారా 45 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు నుంచి మొత్తం 1,808 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు చెప్పారు.

ప్రాజెక్టుల్లో నీటిమట్టాలు ఇలా..

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9.66 టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 6.19 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎగువన ఉన్న ఆల్మట్టి ప్రాజెక్టు నీటిమట్టం 129.72 టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 124.56 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టుకు 20,803 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా కాలువల ద్వారా 11,023 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారని చెప్పారు. నారాయణపూర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 37.64 టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 33.73 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఈ ప్రాజెక్టుకు 11,076 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, కాల్వలు విద్యుత్పత్తి ద్వారా 8,487 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.



జూరాల ప్రాజెక్టు రిజర్వాయర్

స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలుచేయాలి



మాట్లాడుతున్న జంగయ్యరెడ్డి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): రైతు సమస్యల పరిష్కారానికి స్వామినాథన్ కమిషన్‌ను అమలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్యరెడ్డి కోరారు. మంగళవారం అంబేద్కర్‌కళాభవన్‌లో నిర్వహించిన రైతు రాష్ట్ర స్థాయి సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. రైతు సమస్యలపై సమగ్రంగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదించిన స్వామినాథన్ కమిషన్‌ను అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం గ్రామస్థాయిలో వేస్తున్న రైతు సంఘాలను నామినెటెడ్ పదువులు కాకుండా రైతు సంఘాలు చేయాలని కోరారు.ప్రభుత్వం ఇచ్చే ప్రకటనలు ఎన్నికల కోసం తప్ప ఆచరణలో అమలుకావడంలేదన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. కార్యక్రమంలో టీ.సాగర్, లక్ష్మి, వెంకట్, జయరాజు, అంజిలయ్య, వెంకట్‌రాంరెడ్డి, చంద్రకాంత్, అరుణ, రమేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

నగరపంచాయతీలో వెలుగుచూసిన అక్రమాలు

- రూ. 73 లక్షలు అవినీతి
- నలుగురు అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ బాలకోటి

అయిజ: ఎట్టికేలకు అయిజ నగరపంచాయతీ అవినీతి లీలలు వెలుగులోకొస్తున్నాయి. నగరపంచాయతీలో 2016– 2017 ఆర్థిక సంవత్సరంలో రూ.80లక్షలా 99వేల నిధులతో పనులు చేసినట్లు బిల్లు చేసుకొని రు.73 లక్షల అవినీతికి పాల్పడ్డారు. బాధ్యులైన నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. డీఎస్పీ బాలకోటి పలు విశయాలు వివరించారు. పనులు చేయకుండానే రూ.3 లక్షలా 45వేలు, అసంపూర్తిగా పనులు చేసి పూర్తిచేసినట్లు రూ.25లక్షలా 54 వేలు డ్రాచేసుకున్నట్లు వెల్లడించారు. మరో రూ.44 లక్షలా 87 వేలకు రికార్డులే లేవని తెలిపారు. తహసీల్దార్, నగరపంచాయతీ ఇన్‌చార్జ్ కమిషనర్ యాదగిరి ఫిర్యాదు మేరకు నిందితులపై కేసునమోదు చేసుకొని విచారిస్తున్నామని డీఎస్పీ తెలిపారు. ఇప్పటివరకు నిర్వహించిన విచారణలో భాగంగా అవినీతికి పాల్పడిన కాంట్రాక్టర్ వెంకటసుబ్బారెడ్డి, సబ్‌కాంట్రాక్టర్ కాంట్రాక్టర్లు మల్దకల్ మండలానికి చెందిన గోవిందు, కుర్వ వెంకట్రాములు, ఖాజాహుస్సేన్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. విచారణ కొనసాగుతోందని, అవినీతిలో బాగస్వాములైన వారందరిని అరెస్ట్‌చేసి కోర్టులో హాజరుపరుస్తామని డీఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో శాంతినగర్ సీఐ వెంకటేశ్వర్‌రావు, అయిజ ఎస్‌ఐ బాలవెంకటరమణ పాల్గొన్నారు.

డీ వాటరింగ్ ప్రక్రియ షురూ

- కల్వకుర్తి నుంచి తెప్పించిన మోటార్లను బిగిస్తున్న సిబ్బంది
- నీట మునిగిన డీవాటరింగ్ పంపులను బయటకు తీయించిన అధికారులు

ధరూరు(గద్వాల): నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగమైన గుడ్డెందొడ్డి రిజర్వాయర్‌లో సాంకేతిక లోపంతో డీవాటరింగ్ పంపులు మునిగిపోయాయి. ఊట నీటిని ఎత్తిపోసే ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో అధికారులు లోపాలను సరి చేసే ప్రక్రియను చేపట్టారు. ఈ విషయం ఉన్నత స్థాయికి చేరడంతో మరమ్మతు ప్రక్రియ వేగవంతమైంది. 60 మీటర్ల లోతులో ఉన్న పంప్‌హౌస్ అడుగు భాగంలో డీవాటరింగ్ మోటార్లు పని చేయడంలేదు. ఊట నీరు తోడిపోయకపోవడం వంటి పరిణామాలతో అధికారులు కల్వకుర్తి ఎత్తిపోతలనుంచి మూడు డీవాటరింగ్ మోటార్లు తెప్పించారు. అందులో ఒక దానిని సోమవారం రాత్రే అమర్చి నీటిని డీవాటింగ్ చేస్తున్నారు. ఊరిననీళ్లు క్రమక్రమంగా తగ్గుతున్నట్లు అధికారులు తెలిపారు. కల్వకుర్తి నుంచి తెప్పించిన రెండు మోటార్లను బిగించే పనుల్లో పీజేపీ అధికారులు బిజీబిజీగా ఉన్నారు.





పరిస్థితిని జెడ్పీ చైర్మన్‌కు వివరిస్తున్న సీఈ ఖగేందర్, పంపు తీస్తున్న సిబ్బంది

బయటకు తీసిన మోటార్లు

పంప్‌హౌస్‌లో నుంచి డీవాటరింగ్ చేసే మోటార్లను బయటకు తీశారు. లిఫ్ట్–1 వద్ద స్పేర్‌లో ఉన్న రెండు మోటార్లను బిగించేందుకు కసరత్తు చేస్తున్నారు. పాత మోటార్ల మర్మతులతో పాటు కొత్త మోటార్లను ఏర్పాటు చేసేందుకు రాత్రిబంవళ్లు సిబ్బంది, అధికారులు శ్రమిస్తున్నారు.

తప్పిన ముప్పు

రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన ప్రాజెక్టు మోటార్లకు పొంచి ఉన్న ముప్పు తప్పింది. డీవాటరింగ్ మోటార్ల ఏర్పాటుతో సమస్య తీరింది. మూడు రోజులుగా పీజేపీ కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు ఉన్న అధికారుల్లో ఉన్న టెన్షన్‌కు తెరపడింది. కాగా, పంప్ హౌస్ వద్ద పరిస్థితి తెలుసుకున్న జిల్లా ప్రాజెక్టుల సీఈ ఖగేందర్‌తో పాటు ఉమ్మడి జిల్లా జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, గద్వాల మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ బండ్ల లక్ష్మీదేవిచంద్రశేఖర్‌రెడ్డి గుడ్డెందొడ్డి వద్దకు చేరుకుని పరిస్థితి సమీక్షించారు.

ఆటా అవార్డుకు ఎంపికైన కుడికిళ్ల జీహెచ్‌ఎం


కొల్లాపూర్: మండలంలోని కుడకిళ్ల జడ్పీ హెచ్‌ఎస్ హెచ్‌ఎం. బూర్గుల శ్రీనాధశర్మ ఆటా (అవార్డీ టీచర్స్ అసోసియేషన్) అవార్డుకు ఎంపికయ్యారు. మంగళవారం ఆయనకు ఆటా సంస్థ జాతీయ అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు ఎంపిక ప్రతులు పంపించారు. ఉపాధ్యాయ విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ఈసంస్థ ప్రతి ఏడాది ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీ, తెలంగాణలో జాతీయస్థాయిలో అవార్డులు ఇస్తుందని శ్రీనాధశర్మ విలేకరులకు వెల్లడించారు. త్వరలోనే అవార్డు అందుకునే తేదీని ప్రకటిస్తారని తెలిపారు.



- వివాదంలో జోగులాంబ ఆలయ భూములు
- అన్యాక్రాంతంపై హైకోర్టును ఆశ్రయించిన 'జోగుళాంబ సేవా సమితి'
- స్టే ఇచ్చినా.. నిర్మాణాలు ఆపని పంచాయతీరాజ్ శాఖ
- 'సమితి' సవాల్‌తో హైకోర్టు సీరియస్
- అధికారులు వ్యక్తిగతంగా హాజరు కావాలంటూ ఆదేశం

ఆలయ భూముల ఆక్రమణ!

దేవస్థానం వారు కొనుగోలు చేసిన భూమి దస్తావేజులు



ఆలయ భూముల్లో కొనసాగుతున్న ఎంపీడీఓ కార్యాలయ నిర్మాణ పనులు

సాక్షి ప్రతినిధి, మహబూబ్‌నగర్: తెలంగాణ రాష్ట్రంలోనే ఏకైక శక్తి పీఠంగా, దేశంలోని అష్టాదశ శక్తి పీఠాల్లోనే ఐదో శక్తి పీఠంగా విరాజిల్లుతున్న జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లోని జోగుళాంబ అమ్మవారి భూములు వివాదాల్లో చిక్కుకున్నాయి. జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు చెందిన సర్వే నంబర్ 5/2, 6/2, 7/2 లోని భూముల్లో పంచాయతీరాజ్ శాఖ రూ.కోటి వ్యయంతో మండల పరిషత్ కార్యాలయం భవనం నిర్మాణం చేపట్టింది. ఈ నేపథ్యంలో ఆలయ భూముల పరిరక్షణ పేరిట జోగులాంబ సేవాసమితి న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. స్పందించిన న్యాయస్థానం వెంటనే నిర్మాణాలు నిలిపేయాలంటూ స్టే ఇచ్చింది. అయినా పనులు కొనసాగిస్తుండటంతో వివాదం కాస్త మళ్లీ హైకోర్టుకు చేరింది. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు సెప్టెంబర్ 1లోగా న్యాయస్థానం ముందు హాజరు కావాలంటూ నాలుగు విభాగాలకు చెందిన అధికారులకు నోటీసులు జారీ చేసింది.

స్పందించిన హైకోర్టు

న్యాయస్థానం ఉత్తర్వులను సైతం పంచాయతీరాజ్ శాఖ ఉల్లంఘిస్తుందంటూ తాజాగా దాఖలైన పిటీషన్‌పై హైకోర్టు సీరియస్ అయ్యింది. తీవ్రంగా స్పందించిన హైకోర్టు 2017 జూలై 28న సీసీ నంబర్ 1405/2017 ప్రకారం ప్రతివాదులైన నాలుగు విభాగాలకు చెందిన అధికారులు తమ ఎదుట వ్యక్తిగతంగా హాజరు కావాలంటూ ఆదేశాలిచ్చింది. ఈ మేరకు ఎండోమెంట్ శాఖ సహాయ కమిషనర్, పంచాయతీరాజ్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్, పంచాయతీరాజ్ శాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్, జోగుళాంబ ఆలయ కార్యనిర్వాహణాధికారులు సెప్టెంబర్ 1వ తేదీలోగా న్యాయస్థానం ఎదుట హాజరుకావాలని ఆదేశిస్తూ నోటీసులు పంపింది.


అభ్యంతరాలు బేఖాతర్

జోగుళాంబ ఆలయానికి చెందిన భూముల్లో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలపై మొదట్లోనే అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఏడాది క్రితం సర్వే నంబర్ 5/2, 6/2, 7/2లో పంచాయతీరాజ్ శాఖ రూ.కోటి వ్యయంతో మండల పరిషత్ కార్యాలయ నిర్మాణం చేపట్టింది. వాస్తవానికి ఈ భూమిని ఆలయ అవసరాల కోసం గతంలో ప్రైవేట్ వ్యక్తుల నుంచి కొనుగోలు చేశారు. పూర్తిగా దేవస్థాన అవసరాల కోసమే కొనుగోలు చేయగా.. పంచాయతీరాజ్ విభాగం ఎంపీడీఓ కార్యాలయం నిర్మాణం ఏర్పాటుచేయడంతో వివాదం తలెత్తింది. ఈ విషయమై అభ్యంతరం చెబుతూ ఆలయ ఈఓ గురురాజ 2016 అక్టోబర్ 27న ఎంపీడీఓతో పాటుగా సంబంధిత అధికారులకు లేఖ రాశారు. అధికారులు మాత్రం ఇవేమీ పట్టించుకోకుండా మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా శంకుస్థాపన చేయించారు.

హైకోర్టును ఆశ్రయించిన సేవాసమితి

ఆలయ భూములను కాపాడుకునేందుకు జోగుళాంబ సేవా సమితి నడుం బిగించింది. ఆలయ స్థలంలో భవన నిర్మాణాలను నిలిపివేయించాలని సమితి ఉపాధ్యక్షులు బండారు వెంకన్నబాబు 2016 డిసెంబర్‌లో హైకోర్టును ఆశ్రయించారు. దీంతో డబ్ల్యూపీ నం. 2647/2017 ద్వారా 2017 జనవరి 27న హైకోర్టు స్టే ఇచ్చింది. ఈ మేరకు కొంతకాలం స్తబ్ధుగా ఉన్న అధికారులు తాజాగా మళ్లీ నిర్మాణాలు కొనసాగిస్తుండడంతో సమితి సభ్యులు తిరిగి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

చరిత్రకు ఆనవాళ్లు!



కోయిల్‌కొండ కోట బురుజులు

కోయిలకొండ కోట అద్భుతమైన కట్టడాలతో పర్యాటకులను ఆకట్టుకుంటుంది. కోట నిండా కోవెలలు కొలువై మహిమలు, ఉత్సవాలతో భక్తులను ఆకర్శిస్తుంది. తెలంగాణలోని గోల్కొండకోటకు తీసిపోని విధంగా అద్భుత నిర్మాణాలు ఉన్నా.. జిల్లా పర్యాటక శాఖ అధికారుల నిర్లక్ష్యంతో శిథిలావస్థకు చేరుకుంది. జిల్లా కేంద్రానికి 23కిలోమీటర్ల దూరంలో ఉన్న కోయిల్‌కొండ కోట 400ఏళ్లకు పూర్వం నిర్మించిన అద్భుత కట్టడంగా పురాణాలు చెబుతున్నాయి. - సాక్షి ఫొటోగ్రాఫర్, మహబూబ్‌నగర్





కోటపై భాగంలో భటులు ఉండే బురుజు ప్రదేశం, కోటకొండపై ఫిరంగి

- మూడు సార్లు జాతీయ క్రీడల్లో ప్రతిభ
- 12 జిల్లా, 8 రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొన్న అజయ్
- జోనల్ కరాటే కిక్ బాక్సింగ్‌కు ఎంపిక
- పదిహేను నిమిషాల్లో 25 ట్రెంచ్ కటవ్‌లు
- పేదరికాన్ని జయించిన క్రీడాకారుడు



జాతీయ చాంపియన్ షిఫ్ నిర్వాహకులు, కోచ్‌తో అజయ్(ఫైల్)

తైక్వాండో చాంపియన్

దామరగిద్ద(నారాయణపేట): ప్రతిభను చాటుకునేందుకు పేదరికం అడ్డుకాదనే మాటలకు అక్షర సత్యంగా నిలిచాడు తైక్వాండో చాంపియన్ క్రీడాకారుడు అజయ్‌కుమార్. జిల్లా, రాష్ట్రస్థాయిలో క్రీడా పటిమను చాటి జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో మూడుసార్లు పాల్గొని విజేతగా నిలిచాడు. మండలంలోని కాన్‌కుర్తికి చెందిన కె. అజయ్‌కుమార్ చిన్న తనంలోనే తండ్రి పాండురంగయ్యను కోల్పోయాడు. పేదరికంలో ఉంటు తల్లి ఆలనా పాలనలో బాబాయ్ అశోక్ ప్రోత్సాహంతో తైక్వాండో క్రీడల్లో రాణించాడు. కాన్‌కుర్తి జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతూ అండర్–13 విభాగంలో జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో రాణించాడు. 2014లో మొదటిసారిగా హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించిన జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొన్నాడు. 2015లో కేరళ రాష్ట్రంలో, 2016లో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్‌కతాలో జరిగిన పోటీల్లో పాల్గొన్నాడు. ప్రస్తుతం నారాయణపేట వేద సరస్వతీ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల యూనిక్ తైక్వాండో రాష్ట్ర అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి కరాటే కిక్ బాక్సింగ్ పోటీల్లో 15నిమిషాల్లో 25 ట్రెంచ్‌లతో ప్రతిభ కనబరిచి జోనల్‌స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. కోచ్ మోహినోద్దీన్ ప్రోత్సాహంతో క్రీడల్లో రాణిస్తున్నానంటున్నాడు అజయ్‌కుమార్. సెప్టెంబర్‌లో బ్యాంకాక్‌లో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు స్పాన్సర్ కావాలని కోరుతున్నాడు. తమ కళాశాల ప్రిన్సిపల్ శేషమ్మ స్పాన్సర్‌గా ముందుకు వచ్చి తనను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.



కోచ్‌తో అజయ్‌కుమార్(ఫైల్)

ప్రాజెక్టు దర్శిని



కిన్నెరసాని వచ్చిందమ్మా..

పారిశ్రామిక, వ్యవసాయ అవసరాలు తీరుస్తున్న ప్రాజెక్టు

భద్రాద్రి కొత్తగూడెం నుంచి తూమాటి భద్రారెడ్డి :

గోదావరి పరీవాహక ప్రాంతం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న కిన్నెరసాని, తాలిపేరు జలాశయాలు సాగునీటి అవసరాలనే కాకుండా పారిశ్రామిక అవసరాలనూ తీరుస్తున్నాయి. గోదావరి దిగువ భాగంలో పాల్వంచ మండలంలో కిన్నెరసాని ప్రాజెక్టు, ఎగువన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి సరిహద్దు చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టులు ఈ ప్రాంత అభివృద్ధిలో భాగం పంచుకుంటున్నాయి. అటవీప్రాంతానికి సమీపంలో ఉన్న ఇవి ఎప్పుడూ నిండుగా ఉంటాయి.

పారిశ్రామిక అవసరాల్లో కీలకపాత్ర..

1961లో నిర్మాణం ప్రారంభమైన కిన్నెరసాని 1972లో పూర్తయింది. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నిర్మితమైన ఈ ప్రాజెక్టు మొదట్లో కేటీపీఎస్, స్పాంజ్ ఐరన్ పరిశ్రమలకు నీటిని అందించేది. 2009లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాల్వంచ, బూర్గంపాడు మండలాల్లోని 10వేల ఎకరాలకు సాగు నీరందించడం ప్రారంభించారు. అదేవిధంగా కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు తాగునీరు అందుతోంది. కిన్నెరసాని సామర్థ్యం 8.4 టీఎంసీలు. ఇందులో 6.95 టీఎంసీల (26.34 క్యూసెక్కులు) నీటిని వినియోగిస్తున్నారు. మిగిలిన 1.45 టీఎంసీలు డెడ్‌స్టోరేజ్‌గా 365 అడుగుల వరకు ఉంటుంది.

కిన్నెరసాని నుంచి నీటి కేటాయింపులు

కొత్తగూడెం మున్సిపాలిటీకి	0.473 టీఎంసీలు
(కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్) కేటీపీఎస్‌కు	2.712 టీఎంసీలు
పాల్వంచ మున్సిపాలిటీకి	0.200 టీఎంసీలు
నవభారత్ వెంచర్స్ లిమిటెడ్‌కు	0.126 టీఎంసీలు

“ ఇవే కాకుండా నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌ఎండీసీ)కు : 0.031 టీఎంసీలు, పాల్వంచ, బూర్గంపాడు మండలాల్లో 10వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు.

గిరిజనుల వరప్రదాయిని.. తాలిపేరు

గోదావరికి ఎగువ భాగంలో తాలిపేరు నదిపై నిర్మించిన తాలిపేరు ప్రాజెక్టు నిర్మాణం 1986లో పూర్తయింది. దీని నుంచి నీటిని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని గిరిజన



రైతుల పొలాలకు వదులుతారు. ఈ ప్రాజెక్టు సామర్థ్యం 0.75 టీఎంసీలు. దీనికున్న రెండు కాలువల ద్వారా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని 24,700 ఎకరాలకు సాగునీరు అందుతోంది. అనధికారికంగా మరో 10 వేల ఎకరాలు పారిస్తారు. 70 మీటర్ల లోతు ఉన్న ఈ డ్యామ్ నుంచి ఎప్పటికప్పుడు నీటిని బయటకు వదలాల్సిందే. అదనపు నీటిని 25 గేట్ల ద్వారా గోదావరిలోకి వదులుతారు.



చిట్టా దొరికింది.. రికవరే.. తరువాయి

నిజానికి ఈ ఏడాది ప్రారంభంలోనే అద్దెకార్ల వినియోగంలో అవకతవకలపై ప్రభుత్వం నివేదిక తెప్పించుకుంది. ర్యాండమ్‌గా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పరిశీలన చేయగా విస్తుపోయే అంశాలు వెలుగుచూశాయి. అక్రమాలకు పాల్పడిందెవరు?.. ఎంత మేరకు? రికవరీ ఎలా? అనే అంశాలపై దృష్టి పెట్టినట్టు సమాచారం.

అధికార్ల బాగోతం

ఉన్నతాధికారుల కనుసన్నల్లో అద్దె కార్ల వ్యవహారం

ఏళ్లుగా సాగుతున్న అక్రమ దందా

ప్రభుత్వ శాఖల్లో పెద్దఎత్తున అక్రమాలు

ట్యాక్సీ రిజిస్ట్రేషన్ ఉన్న వాహనాలు కాకుండా సొంత వాహనాల వినియోగం

ఆదిలాబాద్ నుంచి గొడిశెల కృష్ణకాంత్ గౌడ్ :

ప్రభుత్వ శాఖల్లో అద్దె వాహనాల వినియోగంపై ఎన్నో ఏళ్లుగా అనేక విమర్శలు వస్తూనే ఉన్నాయి. అయితే ఇన్నాళ్లూ చూసీచూడనట్టు వ్యవహరించిన ప్రభుత్వం ఇప్పుడు కన్నెర్ర చేస్తోంది. అసలు ఏ మేరకు అక్రమాలు జరుగుతున్నాయన్న విషయంపై ఆరాతీయగా కళ్లుచెదిరే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే ఏఏ జిల్లాల్లో ఎటువంటి అక్రమాలు చోటుచేసుకున్నాయన్న విషయం మొత్తం ఉన్నతాధికారుల చెంతకు చేరిపోయింది.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం..

ప్రధానంగా ప్రభుత్వ శాఖల్లో కొత్త వాహనాల కొనుగోలుపై నిషేధం నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రభుత్వ శాఖల్లో అత్యవసరమైతేనే వాహనాలను అద్దెకు తీసుకోవాల్సి ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ట్యాక్సీ రిజిస్ట్రేషన్ ఉన్న ప్రైవేట్ వాహనాలను మాత్రమే అద్దెకు తీసుకోవాలి. పెట్రోల్, డ్రైవర్ బత్తా, మెయింటెనెన్స్ చార్జీలు, ఇతర చెల్లింపులను ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఇవ్వాల్సి ఉంటుంది. జిల్లాల్లో మండల, డివిజన్, జిల్లాస్థాయి వరకు అధికారులు అద్దె వాహనాలను వినియోగిస్తున్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఎస్పీలకు ప్రభుత్వం వాహనాలను సమకూర్చింది.

రూ. 24,000 అద్దె వాహనానికి ఇప్పటి వరకు నెలకు 2,500 కిలో మీటర్లకు రూ. 24,000 చెల్లించే వారు.

రూ. 33,000 జూలై ఒకటి నుంచి నెలకు జిల్లాల్లో రూ.33 వేలకు పెంచారు.

రూ. 34,000 జీహెచ్‌ఎంసీలో పెంచిన మొత్తం

“ బోగస్ బిల్లులపై ఆడిట్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వాహనాల లాగ్ బుక్స్ పరిశీలించాలని, అక్రమాలకు పాల్పడిన అధికారులతోపాటు ఇందులో భాగస్వాములైన వారి నుంచి ఆ మొత్తాన్ని రికవరీ చేసేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ఇకపై బిల్లులు పాస్‌చేసే ముందు ట్రెజరీ అధికారులు పరిశీలన చేసుకోవాలని ఇప్పటికే మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం.





ఉదాహరణకు.. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో సుమారు 45 అద్దె వాహనాలను ఉపయోగిస్తున్నారు. జిల్లా అంతటా కలిపితే 120 వాహనాలకు పైబడి ఉన్నాయి. వీటికి సుమారుగా ప్రభుత్వం నుంచి ప్రస్తుతం పెంచిన అద్దె ప్రకారం రూ. 40 లక్షలు ప్రతి నెలా చెల్లించాల్సి వస్తుంది.

రాజధానిలో ఇదీ పరిస్థితి..

అధిక వాహనాలను టెండర్లు లేకుండానే ఎంగేజ్ చేసుకుంటున్నారు. అధికారులు తమ బంధువులు, స్నేహితుల పేర్లపై ఉన్న వాహనాలకు బోగస్‌బిల్లులు పెడుతున్నారు. కొందరు సొంత వాహనాలకూ బిల్లులు పెడుతున్నారు. మరికొందరు అదనపు బాధ్యతలున్న పోస్టులోనూ ఒకే వాహనాన్ని వాడుతూ రెండుచోట్ల బిల్లులను క్లెయిమ్ చేసుకుంటున్నారు.

ర్యాండమ్ పరిశీలనలో అక్రమాలు బహిర్గతం

❖ **రంగారెడ్డిలో (వికారాబాద్, మేడ్చల్ కలుపుకొని):** ఈ జిల్లాల్లో కొంత మంది అధికారులు నిర్ణీత అద్దె చార్జీల కంటే అధిక మొత్తాన్ని వెచ్చించి వాహనాలను అద్దెకు తీసుకుంటున్నారు. కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడుకుంటూ బోగస్ బిల్లులతో అద్దె దుర్వినియోగానికి పాల్పడుతున్నారు.

❖ **నిజామాబాద్‌లో (కామారెడ్డి కలుపుకొని):** ఈ జిల్లాల్లో నిబంధనల ప్రకారం ప్రైవేటు ట్యాక్సీ వాహనాలు కాకుండా పలువురు అధికారులు తమ సొంత, కుటుంబ సభ్యుల పేర్లమీద ఉన్న వాహనాలపై బిల్లులను పొందుతున్నట్టు తేలింది. కొంత మంది అధికారులు ఏకంగా ఆటోలు, టూ వీలర్ల నంబర్లు పెట్టి బిల్లులను తీసుకుంటున్నట్టు బహిర్గతమైంది. ఏ నంబర్ల మీద అయితే బిల్లులు పొందుతున్నారో వారికి నెలనెలా రూ.1000 ఇచ్చి మిగతా బిల్లును వీరు కాజేస్తున్నారు. ట్రెజరీలో డీటీఓ, ఎస్టీఓలకు లంచమిచ్చి బిల్లుల పరిశీలన లేకుండా అద్దె పొందుతున్నట్లు స్పష్టమైంది.

❖ **ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ (ఉమ్మడి జిల్లాల ప్రకారం) :** ఈ జిల్లాల్లో వాహనాలు ఎక్కువ తిరగకపోయినప్పటికీ తిరిగినట్లుగా చూపిస్తూ బిల్లులు పొందుతున్నారు. కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడుతూ అద్దె పొందుతున్నారు.

❖ **మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో :** కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడి బిల్లులు పొందడమే కాకుండా, కాంట్రాక్టర్ల ద్వారా డీజిల్ పోయించుకుంటున్నారని తేలింది.

❖ **వరంగల్ ఉమ్మడి జిల్లాలో :** సొంత వాహనాలను ఎంగేజ్ చేసుకుని, బంధువులు, స్నేహితుల పేర్లపై అద్దె తీసుకుంటున్నారు.

బుధవారం ఆగస్టు | 30 | 2017 సాక్షి

డిండిపై పోరు

రోజురోజుకూ ముదురుతున్న వివాదం

- నార్లాపూర్ నుంచి నీటిని తీసుకోవడంపై విపక్షం అభ్యంతరాలు
- కల్వకుర్తి ఆయకట్టుకు నీటిగండం
- ప్రభుత్వ తీరును తప్పుపడుతున్న ప్రజాసంఘాలు
- అఖిలపక్షం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఐక్యపోరాటం



మహబూబ్‌నగర్‌లో సోమవారం ధర్నాలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్ (ఫైల్)



డిండి ప్రాజెక్టు

- కేఎల్ఐ కింద నష్టపోయే ఆయకట్టు 90వేల ఎకరాలు
- 29వ ప్యాకేజీలో 20,122ఎకరాలు
- 30వ ప్యాకేజీలో మరో 7,629 ఎకరాలు

అచ్చంపేట : డిండి ప్రాజెక్టు నుంచి నల్లగొండ జిల్లాకు నీటి తరలింపు విషయమై రోజురోజుకూ వివాదం ముదురుతోంది. ప్రతిపక్షాలు ఈ వ్యవహారంపై ఉమ్మడిగా పోరుకు దిగుతున్నాయి. సోమవారం అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో పాలమూరు అధ్యయన వేదిక, టీజేఏసీతో పాటు విపక్షాల ఆధ్వర్యంలో ధర్నాలు కూడా చేశారు. జిల్లా గుండా కృష్ణానది పారుతున్నా సాగునీటి విషయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర అన్యాయం జరిగింది. జిల్లా రైతులకు కృష్ణానీరు ఉపయోగపడలేదు. కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులు పూర్తి కావాల్సి ఉంది. కేఎల్ఐ ఉన్నా ఈ జిల్లాకు పూర్తిస్థాయిలో ఉపయోగపడటం లేదు. గత ఏడాది 50వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందించారు. ఈ నేపథ్యంలో కల్వకుర్తి పథకం పూర్తి కాకముందే పాలమూరు పథకం నుంచి డిండికి నీరు తీసికెళ్లాడాన్ని ఈ ప్రాంత వాసులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. జిల్లా రైతాంగాన్ని కాదని, పక్క జిల్లాకు నీటిని తరలించడాన్ని తప్పుపడుతున్నారు.

ఇక్కడే మొదలైన వివాదం..

నార్లాపూర్ నుంచి డిండికి నీటిని తరలించే అలైన్‌మెంట్‌తో కేఎల్ఐ కింద 90వేల ఎకరాల ఆయకట్టు దెబ్బతినే ప్రమాదముందని అధికార పార్టీతో పాటు ప్రతిపక్షాలు అభ్యంతరాలు లేవనెత్తారు. దీనిపై సీఎంకు లేఖ కూడా రాశారు. అనంతరం దీనిపై సర్వే చేసిన అధికారులు కల్వకుర్తి పరిధిలోని 29వ ప్యాకేజీలో 20,122ఎకరాలు, 30వ ప్యాకేజీలో మరో 7,629 ఎకరాలకు నష్టం ఉంటుందని తేల్చారు. అయితే నష్టం 4వేల ఎకరాలకు మించదని నల్లగొండ జిల్లా ప్రతినిధులు చెబుతున్నారు. నేతల మధ్య అప్పటి నుంచి నేటికీ యుద్ధం జరుగుతూనే ఉంది. నార్లాపూర్ నుంచి డిండికి నీటిని తీసుకెళ్లితే పాలమూరు పథకానికి 90టీఎంసీలే మిగులుతుందని, దీని ద్వారా 12.30లక్షల ఎకరాలకు నీళ్లెలా ఇస్తారని కొందరు, కల్వకుర్తి కింద ముంపుపై మరి కొందరు ప్రశ్నిస్తున్నారు.

శ్రీశైలం నుంచి అభ్యంతరం లేదు..

పాలమూరు ఎత్తిపోతలతో సంబంధం లేకుండా డిండి ప్రాజెక్టును వేరుగా చేపట్టాలని ప్రజాసంఘాలు, జిల్లా రిటైర్డు ఇంజనీర్ల ఫోరం చెబుతున్నాయి. ఇప్పటికే ఎస్ఎల్‌బీసీ నుంచి నేరుగా నీటిని తరలిస్తున్న నక్కలగండి నుంచి నీరు తీసికెళ్తే మాకు అభ్యంతరం లేదని అంటున్నారు. పాలమూరు కింద 12.30లక్షల ఎకరాల ఆయకట్టుకు 120టీఎంసీల నీళ్లు అవసరం ఉంటుంది. ఇందులో 30టీఎంసీలు డిండికి తీసికెళ్లితే 90టీఎంసీలతో పూర్తి ఆయకట్టుకు నీరు ఇవ్వడం అసాధ్యమని అంటున్నారు. అందుకే నేరుగా శ్రీశైలం నుంచే 0.5 లేదా 0.75 టీఎంసీల నీటిని తీసుకునేలా ప్రణాళిక ఉంటే ఎవరికీ అభ్యంతరం ఉండదు అనే వాదనలు వినిపిస్తున్నాయి. పాలమూరు మొదటి రిజర్వాయర్ నుంచి నీటిని తోడేస్తే జిల్లా ఆయకట్టుకు నష్టం ఉంటుందని అంటున్నారు. కల్వకుర్తి నుంచి నీటిని తీసుకెళ్తూ ఆ నియోజకవర్గ ఆయకట్టుకు నీరివ్వకపోవడం సరైంది కాదని అభిప్రాయపడుతున్నారు.

నీటి కోసం ఎన్ని మార్పులో..

డిండికి నీటిని తీసుకెళ్లే అంశంపై నల్లగొండ జిల్లా నేతలు, రిటైర్డు ఇంజనీర్లు అనేక మార్పులు చేర్పులు చేస్తున్నారు. ఇప్పటివరకు నాలుగు సార్లు ప్రతిపాదనలు మార్చారు. శ్రీశైలం వరద నీటిపై ఆధారపడుతూ చేపట్టిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ నక్కలగండి రిజర్వాయర్ నుంచి 30టీఎంసీల నీటిని డిండికి తరలించేలా మొదట ప్రతిపాదనలు ఖరారు చేశారు. ఇదే జరిగితే అమ్రాబాద్ ఎత్తిపోతల పథకం, అచ్చంపేట ప్రాంతానికి నీరు ఇవ్వాల్సి వస్తుందని భావించి, శ్రీశైలం నుంచి నేరుగా నీరు తీసుకోవాలని నిర్ణయించారు. ఇదే సమయంలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి శ్రీశైలం రిజర్వాయర్ నుంచే నీటిని తీసుకునే ప్రక్రియ ఖరారు కావడంతో డిండికి శ్రీశైలం నుంచి కాకుండా పాలమూరు పథకంలోని ఏదుల రిజర్వాయర్ నుంచి తీసుకెళ్లాలని భావించారు. ఏదుల రిజర్వాయర్ నుంచి రోజుకి 0.5టీఎంసీల నీటిని తరలించేలా ప్రభుత్వం పరిపాలనా అనుమతులు ఇచ్చింది. అనంతరం హైదరాబాద్ తాగునీటి అవసరాలకు 20టీఎంసీలు, రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీపట్నం, మహేశ్వరం మండలాలకు లక్ష ఎకరాలకు నీరిచ్చేందుకు మరో 10టీఎంసీలు అవసరమని లెక్కించి, వాటిని డిండి ద్వారానే 60టీఎంల మేర తరలించాలని మళ్లీ కొత్త ప్రణాళిక తెరపైకి తెచ్చారు. వ్యాప్కోస్‌తో సర్వే చేయించి నార్లాపూర్‌ను ఒకే చేశారు. దీంతో 60టీఎంసీల నీరు తీసుకునేందుకు ఏదుల కంటే నార్లాపూర్ రిజర్వాయర్ సరైందని భావించి మరలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

నల్లమలకు నీరిచ్చే ప్రతిపాదనలు వెనక్కి..

శ్రీశైలం జలాశయానికి ఎగువ నుంచి వరద ఉండే సమయంలో నార్లాపూర్ రిజర్వాయర్ నుంచి డిండికి నీరు తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. డిండి కింద ఇప్పటికే నిర్ణయించిన ఆయకట్టుకు అదనంగా అచ్చంపేట, లింగాల, బల్మూర్ మండలాల పరిధిలో 30–40వేల ఎకరాలకు సైతం సాగునీరందించే అంశంపై సర్వే చేయాలని నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు గతేడాది అక్టోబరులో వ్యాప్కోస్ సంస్థను ఆదేశించారు. అయితే, మంత్రి ఆదేశాలు, ప్రతిపాదనలు బుట్టదాఖలయ్యాయి.

ప్రయాణికుల క్షేమమే ముఖ్యం



డీఆర్ఎం అరుణ్‌కుమార్‌జైన్‌కు వినతిపత్రం ఇస్తున్న ప్రయాణికులు

గద్వాల అర్బన్ : ప్రయాణికుల క్షేమమే రైల్వే వ్యవస్థకు ముఖ్యమని రైల్వే డీఆర్ఎం అరుణ్‌కుమార్‌జైన్ అన్నారు. మంగళవారం రాత్రి ఆయన గద్వాల రైల్వేస్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్‌మాస్టర్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రయాణికులకు టికెట్లు ఇచ్చే అధికారులు, ట్రాక్, సిగ్నల్‌వ్యవస్థ తదితర అధికారులతో మాట్లాడారు. అనంతరం విలేకరులతో డీఆర్ఎం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పలుచోట్ల రైలు ప్రమాదాలకు గురవుతున్నాయని, అందులో భాగంగా దక్షిణ మధ్య రైల్వేలో ఉన్న ప్రధాన స్టేషన్లను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో రైల్వేట్రాక్, రైళ్ల రాకపోకల వేళలపై జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.

రైళ్ల రాకపోకలపై ఫిర్యాదు

గద్వాల జిల్లాకేంద్రం అయ్యాక ఇతరప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, సాయంత్రం వేళ కర్నూల్, మహబూబ్‌నగర్ వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందిగా ఉందని ప్రయాణికులు ఫిర్యాదు చేశారు. అలాగే గుంటూరు–కాచిగూడ, రాయచూర్–కాచిగూడ రైళ్లు సాయంత్రం 4:50గంటలకు రావాల్సి ఉండగా సుమారు 3గంటలు ఆలస్యంగా వస్తున్నాయని తెలిపారు. కొంగు, కోర్బా తదితర ఎక్స్‌ప్రెస్ రైళ్లు గద్వాల స్టేషన్‌లో ఆగేలా చూడాలని కోరారు.

ముళ్లపొదలు తొలగించండి

గద్వాల రైల్వేస్టేషన్ స్థలంలో కంపచెట్లు, పొదలు వెంటనే తొలగించేలా చూడాలని పట్టణ పోలీసులు కోరారు. అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, శాంతిభద్రతల దృష్ట్యా సమస్యగా మారిందని తెలిపారు. చెట్లు తొలగించుకునేందుకు అనుమతి ఇవ్వాలని ఎస్పీ ఆదేశాల మేరకు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. డీఆర్ఎం వెంట సీనియర్ డీఎస్ఓ కోఆర్డీనేటర్ సాయిప్రసాద్, సీనియర్ డీఎస్‌టీయూ రాజీవ్, సీనియర్ డీఈఈ రమణ, సీనియర్ డీసీఎం శ్రీధర్ ఉన్నారు.

అభివృద్ధిని అడ్డుకోవడమే ప్రతిపక్షాల లక్ష్యం

- కమీషన్లు తీసుకుని కాంట్రాక్టర్లను పెంచి పోషించారు
- గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేసిన నాగం ముక్కు నేలకు రాయాలి
- ప్రాజెక్టుల వద్ద నిద్రించి పనులు చేయించిన ఘనత టీఆర్ఎస్‌ది..
- అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజు

నాగర్‌కర్నూల్ : అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు రైతులకు తప్పుడు ఆలోచనలతో ఆందోళన కార్యక్రమాలు చేయిస్తున్నారని అచ్చంపేట ఎమ్మెలే గువ్వల బాల్‌రాజు అన్నారు. నాగర్‌కర్నూల్‌లోని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి స్వగృహంలో ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్, టీడీపీ చేయలేని అభివృద్ధిని టీఆర్ఎస్ ప్రభుత్వం మూడేళ్లలోనే చేసిందని అన్నారు. ప్రాజెక్టులు పూర్తిచేసి వలస వెళ్లిన వారిని తిరిగి రప్పించి వ్యవసాయంపై రైతులకు మక్కువ పెంచిందని అన్నారు. ఉనికిని కాపాడుకునేందుకే ప్రతిపక్షాలు ఆందోళనలు చేస్తున్నాయని విమర్శించారు. 9ఏళ్లు మంత్రిగా ఉన్న నాగం జనార్దన్‌రెడ్డి ఎందుకు పాలమూరు ఎత్తిపోతలపై గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేశారో చెప్పాలన్నారు. కేసు వేసినందుకు ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. నల్లగొండకు నీరు తీసుకెళ్తున్నారని ఒకరు, డిండి నుంచి నీటిని తరలిస్తున్నారని మరొకరు స్పష్టత లేకుండా ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. రైతులకు రూ.17వేల కోట్ల రుణాలు మాఫీ చేసిన ఘనత తమదేనన్నారు. ప్రతిపక్షాలకు రైతులపై ప్రేమ ఉంటే ప్రాజెక్టులను అడ్డుకునేందుకు కేసులు వేసిన వారిపై దండయాత్ర చేయాలన్నారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జక్కా రఘునందన్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ వెంకటయ్య, టీఆర్ఎస్ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

సహజసిద్ధమైన ఆహారమే మేలు

- ఎస్‌వీఎస్ హెచ్ఓడీలు రామేశ్వరుడు, నర్సింగరావు
- నేడు, రేపు జాతీయ సదస్సు



మాట్లాడుతున్న డాక్టర్ రామేశ్వరుడు

పాలమూరు: సహజ సిద్ధమైన ఆహారం తీసుకోకపోవడం, మారిన వాతావరణ పరిస్థితుల కారణంగా మానవులు త్వరగా వృద్ధాప్యం బారిన పడుతున్నారని.. తద్వారా అనేక నష్టాలు చోటుచేసుకుంటున్నామని ఎస్‌వీఎస్ కళాశాల ఫిజియాలజీ విభాగం అధినేతలు డాక్టర్ రామేశ్వరుడు, డాక్టర్ నర్సింగరావు అన్నారు. ఈ మేరకు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని, జీవనశైలిలో మార్పులు తెచ్చుకోవాలని సూచించారు. వృద్ధాప్యంలో ఆరోగ్యాన్ని రక్షించుకోవడం ఎలా' అంశంపై బుధ, గురువారాల్లో ఎస్‌వీఎస్ కళాశాలలో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆస్పత్రిలో వారు విలేకరులతో మాట్లాడారు. పండ్లు, తాజా కూరగాయలు అధికంగా తీసుకోవడంతో పాటు సెల్‌ఫోన్, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంటే ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చన్నారు. రెండు రోజుల జాతీయ సదస్సుకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 30మంది ప్రముఖులతో పాటు 300మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. సమావేశంలో డాక్టర్ రామేశ్వరిరెడ్డి, రాంరెడ్డి, చంద్రశేఖర్, వెంకటేశ్వరరెడ్డి, యోగనందరెడ్డి, మహ్మద్ అలీముద్దీన్ పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే లక్ష్యం..

ఎంపీ జితేందర్‌రెడ్డి

- రాష్ట్రంలోనే రెండో హెల్త్ క్యూబ్ డివైజ్ మరికల్‌లో ప్రారంభం
- పైలెట్ ప్రాజెక్టు కింద మండలం ఎంపిక
- తక్కువ ఖర్చుతో 32రకాల ఆరోగ్య పరీక్షలు
- మొదటి విడతలో ఐదు గ్రామాల్లో అమలు



హెల్త్ క్యూబ్ డివైజ్ యంత్రాలతో ఎంపీ జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిట్టెం, కలెక్టర్ రొనాల్డ్‌రోస్ తదితరులు

మరికల్: తెలంగాణ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని ఎంపీ జితేందర్‌రెడ్డి అన్నారు. ఐడియా సెల్యులార్, పబ్లిక్ హెల్త్ టెక్నాలజీ ట్రస్ట్ ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాలో మొదటిసారిగా ప్రయోగాత్మకంగా మరికల్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారని తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మరికల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, ఒకే దగ్గర 32ఆరోగ్య పరీక్షలకు సంబంధించిన హెల్త్ క్యూబ్ డివైజ్ పరీక్షలను కలెక్టర్ రొనాల్డ్‌రోస్, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ఐడియా సెల్యులార్, హెల్త్ టెక్నాలజీ ట్రస్ట్ ఆధ్వర్యంలో తక్కువ ఖర్చుతో 32రకాల వైద్య పరీక్షలు చేసేందుకు మొదట వరంగల్ జిల్లా భూపాలపల్లి మండలంలో, రెండోవది మహబూబ్‌నగర్ జిల్లా మరికల్ మండలంలో ప్రారంభించినట్లు తెలిపారు. ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక సిబ్బందితో ఇక్కడి ఆశ కార్యకర్తలకు శిక్షణ ఇప్పిస్తున్నామని చెప్పారు.

మొదటి విడతలో ఐదు గ్రామాలు ఎంపిక

ప్రయోగాత్మకంగా మరికల్ మండలంలో ప్రారంభించిన హెల్త్ క్యూబ్ డివైజ్ కార్యక్రమం కింద మొదటి విడతలో గోటూర్, అప్పంపల్లి, మాద్వార్, ఎలిగండ్ల, తీలేర్ గ్రామాలను ఎంపిక చేశామని ఎంపీ తెలిపారు. శిక్షణ పొందిన ఆశ కార్యకర్తలు నేరుగా మీ ఇంటి దగరకు వచ్చి ఆరోగ్యపరంగా ఎదుర్కొంటున్న సమస్యలపై 32రకాల పరీక్షలు చేసి అక్కడికక్కడే రిపోర్టు ఇస్తారని చెప్పారు. అలాగే, రిపోర్టును ట్యాబ్‌లో రికార్డు చేసి భద్రపరుస్తారని అన్నారు. 6నెల్లల తర్వాత మళ్లీ పరీక్షలు చేయించుకుంటే పాత రిపోర్టు, కొత్త రిపోర్టుకు వ్యత్యాసాన్ని తెలుసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా ఆశ కార్యకర్తలకు హెల్త్ క్యూబ్ డివైజ్ కిట్లను అందజేశారు. శిక్షణ వివరాలను కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అడిగి తెలుసుకున్నారు.

పరీక్షలు చేయించుకున్న ఎమ్మెల్యే



పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

హెల్త్ క్యూబ్ డివైజ్‌తో ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి 32రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గ్రామీణ పేదలకు హెల్త్‌క్యూబ్ డివైజ్ అందుబాటులోకి రావడం శుభపరిణామం అని అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులలో రూ.వేల ఖర్చుతో కూడిన ఈ పరీక్షలను ఇక్కడ రూ.30లకే చేయించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో పేట సబ్‌కలెక్టర్ కృష్ణాదిత్య, డీఎంహెచ్‌ఓ హేమచంద్రారెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సౌభాగ్యలక్ష్మి, జిల్లా టీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి కుంభం శివకుమార్‌రెడ్డి, ఎంపీపీ శశికళ, డాక్టర్ హరినాథ్, వెంకట్రామారెడ్డి, బుచ్చప్ప పాల్గొన్నారు.

దుష్ట రాజకీయాలకు తెరదించండి

టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్



మాట్లాడుతున్న శివకుమార్

జడ్చర్ల : ప్రాజెక్టులు పూర్తయి రైతాంగానికి సాగు నీరందితే తమకు పుట్టగతులు ఉండవని భావించిన ప్రతిపక్ష పార్టీలు రైతులను అడ్డం పెట్టుకుని దుష్ట రాజకీయాలకు తెరలేపాయని టీఆర్‌ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్ విమర్శించారు. స్థానిక మంత్రి లక్ష్మారెడ్డి నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భావసారుప్యం లేని పార్టీలు నేడు ఒక్కటికావడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పుట్టిన టీడీపీతో జతకట్టడంతో పాటు కేంద్రంలో వ్యతిరేకమైన బీజేపీతో సైతం కలవడం వారి దిగజారుడుకు నిదర్శనమన్నారు. ఉదండాపూర్ పరిధి రైతుల భూముల విషయమై మాట్లాడుతున్న ఆయా పార్టీల నాయకులు వారు అధికారంలో ఉన్నపడు పోలేపల్లి సెజ్‌కు సేకరించిన భూములకు సంబంధించి ఒకే ధరను ఎందుకు చెల్లించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు జయప్రద, ఎంపీపీ లక్ష్మి, మండల టీఆర్‌ఎస్ అధ్యక్షులు కోడ్గల్ యాదయ్య, మార్కెట్ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ రాములు పాల్గొన్నారు.

‘డబుల్’ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

హౌసింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే ఆల సమీక్ష



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): దేవరకద్ర నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో హౌసింగ్ శాఖ, పీఆర్, జెడ్పీటీసీలు, ఎంపీపీలతో సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి 1400 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. ముసాపేట్, బీరస్‌పల్లి గ్రామాల్లో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. ఈ పనుల వివరాలు ఆరా తీసిన ఆయన నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. అలాగే, వచ్చే దసరా నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రామన్‌గౌడ్, ఎంపీపీ గోపాల్, కాంత్రిఆంజనేయులు, కృష్ణ, హౌసింగ్ పీడీ రమణారావు, పీఆర్ ఈఈ అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, భాస్కర్‌రెడ్డి, ఇంద్రయ్యసాగర్, రాము, ధర్మేంద్ర పాల్గొన్నారు.

ఖైదీలకు వయోజన విద్య

మహబూబ్‌నగర్ క్రైం: జిల్లా జైలులో వివిధ నేరాల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు మంగళవారం నుంచి వయోజన విద్య ప్రారంభించినట్లు జైల్ ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ అర్జున్‌రావు తెలిపారు. ఇకపై ప్రతి రోజు సాక్షర భారత్ ఆధ్వర్యంలో ఖైదీలకు సాక్షర భారత్ మండల, గ్రామ కో–ఆర్డినేటర్లు తరగతులు నిర్వహించడానికి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జైలు ఉండే ఖైదీలందరికీ సాక్షర భారత్ పుస్తకాలను అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సాక్షర భారత్ డిడి వీరభద్రరావు, ఏపీవో రామచంద్రయ్య, సూపర్‌వైజర్లు శ్రీనివాస్‌రెడ్డి, జైలర్లు శ్రీనునాయక్, వెంకటేశ్వరస్వామి, సుధాకర్‌రెడ్డి, ఉపేందర్ పాల్గొన్నారు.

మాటల మాంత్రికుడు కేసీఆర్

- అక్టోబర్ 1న అఖిలపక్షం ధర్నా
- ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న దామోదర్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని, మాటలతో కాలం వెళ్లదీస్తున్నారని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన స్వగృహంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో దోపిడీ పాల్పడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు అక్టోబర్ 1న అఖిలపక్షం ఆధ్వర్యాన కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కుటుంబ పాలన సాగిస్తున్నారని, ఆ నలుగురి కోసమే ఉద్యమకారులు ప్రాణాలు వదిలినట్లుగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండి శాంతమ్మ, కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు, జెడ్పీటీసీ కొండా మణెమ్మ, సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేశవులుగౌడ్, సీపీఎం నాయకులు కందికొండ గీత మాట్లాడారు.

మహిళా బిల్లుకోసం సంతకాల సేకరణ

పార్లమెంట్‌లో, రాజ్యసభలో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలని, మహిళా బిల్లు పాస్ కావాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి చేత చేయించారు. జిల్లావ్యాప్తంగా అన్ని మహిళా సంఘాలు, ప్రజా, ఉద్యోగ సంఘాలు, విద్యార్థినులతో సంతకాల సేకరణ పూర్తయిందని కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కొండా మణెమ్మ తెలిపారు.

అవకతవకలను ప్రశ్నిస్తే తప్పా?

టీఆర్‌ఎస్ విమర్శలపై బీజేపీ నేత నాగం మండిపాటు



అంజనగిరి వద్ద రిజర్వాయర్ పనులను పరిశీలిస్తున్న నాగం జనార్దన్‌రెడ్డి

కొల్లాపూర్: పాలకులు అవినీతికి పాల్పడితే కోర్టుకు కాకుండా ఎక్కడికి వెళ్లాలో టీఆర్‌ఎస్ నాయకులు చెప్పాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు నాగం జనార్దన్‌రెడ్డి ప్రశ్నించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో జరుగుతున్న పాలమూరు ప్రాజెక్టు పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఎల్లూరు సమీపంలో చేపట్టిన సొరంగం పనులు, నార్లాపూర్ రిజర్వాయర్ పనులు పరిశీలించాక, పనుల ప్రగతిపై కాంట్రాక్టు కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. అంతకుముందు కొల్లాపూర్‌లో నాగం విలేకరులతో మాట్లాడారు. కోర్టులకు వెళ్లి ప్రాజెక్టులు అడ్డుకునేందుకు చూస్తున్నారంటూ టీఆర్‌ఎస్ నాయకులు విమర్శలపై మండిపడ్డారు. ప్రాజెక్టుల్లో అవకతవకలు, అక్రమాలు జరుగుతున్నాయని ప్రభుత్వానికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకుంటే, ఇక తామేం చేయాలో చెప్పాలన్నారు. డీపీఆర్ లేకుండా పనులు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నిస్తే తప్పా అన్నారు. పాలమూరు జిల్లాలో రైతాంగానికి సాగునీళ్లు లేక ఇబ్బందిపడుతుంటే డిండికి నీళ్లు ఎలా తీసుకుపోతారని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నాగూరావు నామాజీ, జిల్లా అధ్యక్షుడు నాగం శశిధర్‌రెడ్డి, పద్మజారెడ్డి, నాయకులు సీ.జగదీశ్వర్‌రావు, కొండయ్య, అర్థం రవి, శేఖర్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, సందు రమేష్, సారంగి వెంకటేశ్వర్లు, సోమన్‌గౌడ్ పాల్గొన్నారు.

నిర్మాణ పనులు వేగవంతం చేయండి

– హోంశాఖ సెక్రెటరీ అనితారాజేంద్ర



జిల్లా అగ్నిమాపక భవనాన్ని పరిశీలిస్తున్న అనితారాజేంద్ర

గద్వాల క్రైం: అనుకోని విపత్తులు సంభవించినప్పుడు అగ్నిమాపక సిబ్బంది దూకుడుగా వ్యవహరించి ప్రజల ఆస్తులను కాపాడాలని, వారిలో మానోధైర్యం నింపాలని అగ్నిమాపక శాఖ అధికారులకు తెలంగాణ రాష్ట్ర హోంశాఖ సెక్రెటరీ అనితారాజేంద్ర సూచించారు. జోగుళాంబగద్వాల జిల్లా అగ్నిమాపక కేంద్రాన్ని ఆమె మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఫైర్‌కు సంబంధించిన సామగ్రి కొరత ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అగ్నిమాపక కార్యాలయం చుట్టూ ఉన్న భూమి కుడా కబ్జాకు గురైందని అధికారులు ఆమె దృష్టికి తెచ్చారు. దీంతో అన్ని డాక్యుమెంట్లు తనకు ఇవ్వాలని ఆదేశించారు. కొత్త భవనాన్ని అన్నిహంగులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆమె వెంట వనపర్తి జిల్లా ఇన్‌చార్జ్ రంజిత్‌కుమార్ రెడ్డి, సిబ్బంది సుదర్శన్‌గౌడు, కర్ణకర్ ఉన్నారు.



వెండితెర



నాగర్‌కర్నూల్‌లో
రవి: జయ జానకి నాయక
రమణ: అర్జున్‌రెడ్డి
రామకృష్ణ: వివేకం

ఉపాధ్యాయులను నియమించాలని వినతి

తెలకపల్లి: మండలంలోని గట్టురాయిపాకులలో ప్రాథమికోన్నత పాఠశాలకు ఉపాధ్యాయున్ని నియమించాలని కోరుతూ నాగర్‌కర్నూల్ డీఈఓ కార్యాలయంలో డీఈఓ జనార్దన్‌రావుకు గ్రామ యువకులు వినతిపత్రం అందజేశారు. ఏడు తరగతులకు ఇద్దరే ఉపాధ్యాయులు ఉన్నారని, దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. విద్యా వలంటీర్‌ను నియమించినా రావడం లేదని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఎస్ఎంసీ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు డీఈఓను కోరారు. కార్యక్రమంలో బంగారయ్య, బాలస్వామిగౌడ్, సుగుణ, శంకర్, మల్లేష్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి సన్నాహం

- ఏర్పాట్లను పరిశీలించిన నగరపంచాయతీ కమిషన్ జయంత్‌కుమార్‌రెడ్డి
- ప్రశాంతంగా నిర్వహించాలి: డీఎస్పీ



ఏర్పాట్లను పరిశీలిస్తున్న నగర పంచాయతీ కమిషనర్



నాగర్‌కర్నూల్ పట్టణంలో పూజలు చేస్తున్న భక్తులు

నాగర్‌కర్నూల్: నాగర్‌కర్నూల్ సమీపంలోని నాగనూల్ చెరువులో బుధవారం జరగనున్న వినాయక నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను మంగళవారం నాగర్‌కర్నూల్ నగర పంచాయతీ కమిషనర్ జయంత్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. నాగర్‌కర్నూల్ కేసరి సముద్రంలో నీళ్లు అందుబాటులో లేకపోవడంతో సమీపంలోని నాగనూల్ చెరువులో నిమజ్జనం చేసేందుకు అధికారులు నిర్ణయించారు. దీనికి సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జన ప్రదేశం వరకు బారికేడ్లను ఏర్పాటు చేశారు.

పకడ్బందీగా నిమజ్జన ఏర్పాట్లు

నాగర్‌కర్నూల్ క్రైం: పట్టణంతోపాటు జిల్లావ్యాప్తంగా గణేష్ నిమజ్జనం బుధవారం చేయనుండగా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించినట్లు నాగర్‌కర్నూల్ డీఎస్పీ సీహెచ్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనం కోసం జిల్లా వ్యాప్తంగా 216మంది ట్రైనీ కానిస్టేబుళ్లతో బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎక్కడా ఏ అపశృతి జరగకుండా చూసుకోవాలని వినాయక ఉత్సవ కమిటీ, విగ్రహ నిర్వాహకులకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డీజే సౌండ్ సిస్టమ్‌కు అనుమతి ఉండదని తెలిపారు. ప్రజలు విగ్రహాలను తిలకించే విధంగా మధ్యాహ్నమే ఊరేగింపునకు తేవాలని సూచించారు. వినాయక నిమజ్జనం నాగనూల్ చెరువులో చేయనుండగా, భక్తి శ్రద్ధలతో నిమజ్జనాన్ని నిర్వహించాలని, అల్లర్లు, తోపులాటకు తావివ్వరాదని సూచించారు.

నిమజ్జనానికి తరలిన వినాయకుడు



తెలకపల్లి: మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక మండపాల్లో కొలువుదీరిన గణనాథులు ఐదు రోజులుగా పూజలందుకుంటున్నారు. శ్రీకాంత్‌శర్మ, నాగభూషణయ్యల ఆధ్వర్యంలో ప్రత్యేక మండపాల వద్ద కొలువుదీరిన గణనాథులకు ఉండ్రాళ్లు, పులిహోరతో నైవేద్యం సమర్పించారు. మండల కేంద్రంతోపాటు గౌరారం, తదితర గ్రామాల్లో నిమజ్జనానికి తరలించారు. అంతకుముందు యువజన సంఘం నాయకులు బాజా భజంత్రీలతో ఊరేగించారు.

వినాయకుడికి ఎస్ఎఫ్ఐ వినతి

నాగర్‌కర్నూల్ క్రైం: విద్యారంగ సమ్యలను పరిష్కరించే జ్ఞానం ప్రభుత్వానికి ప్రసాదించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం వినాయకుడి విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వానికి విద్యారంగ సమస్యలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కుర్మయ్య, సాయి, రాజు, శివ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

బిడ్డకు జన్మనిచ్చి..తనువు చాలించిన తల్లి



అలివేల (ఫైల్)

తిమ్మాజీపేట: బిడ్డకు జన్మనిచ్చి ఓ తల్లి తనువు చాలించింది. మండల కేంద్రానికి చెందిన అలివేల(27)బిడ్డను కని తాను చనిపోయింది. తిమ్మాజీపేటకు చెందిన ఆలివేల, శ్రీశైలం దంపతులకు 7సంవత్సరాల క్రితం కుమారుడు జన్మించాడు. అప్పటి నుంచి మళ్లీ పిల్లలు కలగలేదు. గతేడాది మళ్లీ గర్భందాల్చింది. ఈనెల 27న నొప్పులు రావడంతో హైదరాబాద్‌లోని షాదిఖాన ఆస్పత్రికి తీసుకు వెళ్లారు. అక్కడ 28న మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉన్నప్పటికీ బీపీ పెరగడంతో అలివేల మంగళవారం చనిపోయింది. చిన్న వయస్సులోనే ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చి అర్ధాంతరంగా చనిపోయిందని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అపోహవద్దు



టీకాలు వేస్తున్న వైద్యులు

కందనూలు: ఎంఆర్ వ్యాక్సినేషన్‌పై పిల్లల తల్లిదండ్రులకు అపోహలు వద్దని డాక్టర్ గాయత్రి అన్నారు. మంగళవారం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంతకు ముందు టీకాలు వేయించుకోని సుమారు 70మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బీకే లాల్, రమాదేవి, రంగమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు



గుడ్‌షెపర్డ్ పాఠశాలలో కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

తిమ్మాజిపేట: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. పోతిరెడ్డిపల్లి, గొరిట, తిమ్మాజీపేటలోని గుడ్‌షెపర్డ్ పాఠశాల విద్యార్థులకు వివిధ క్రీడాపోటీలు నిర్వహించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్ పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందచేశారు. అంతకు ముందు ఆయా పాఠశాలల్లో దివంగత హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డిపల్లి, గొరిట, గుడ్‌షెపర్డ్ పాఠశాలల పీఈటీలు అరుణ, రాములు, జాన్ పాల్గొన్నారు.

బోధనపై శ్రద్ధ చూపాలి

తాడూరు: పాఠశాలలో విద్యార్థుల బోధన పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కాంప్లెక్స్ చైర్మన్ ఎ.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యాపరంగా రోజురోజుకు వస్తున్న మార్పులకు అనుగుణంగా, ఉపాధ్యాయులు పొందిన శిక్షణ ప్రకారం బోధన చేయాల్సి ఉంటుందన్నారు. బీ, సీ గ్రేడ్లలోని విద్యార్థులను ఏ-గ్రేడ్‌లోకి తెచ్చేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో పర్వతరెడ్డితోపాటు ఆయా గ్రామాల హెచ్ఎంలు ఉన్నారు.

Zone Guide

నేడు మండల సమావేశం

నాగర్‌కర్నూల్ రూరల్: నాగర్‌కర్నూల్ మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం స్థానిక మండలపరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పండరీనాథ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11:30 నిమిషాలకు ప్రారంభమయ్యే సర్వసభ్యసమావేశానికి సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

నేడు వినాయక నిమజ్జనం

నాగర్‌కర్నూల్ క్రైం: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నాగర్‌కర్నూల్ పట్టణంతోపాటు జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన గణనాథులను బుధవారం నిమజ్జనం చేయనున్నట్లు వినాయక విగ్రహ కమిటీ అధ్యక్షుడు పిడికిళ్ల రాంచందర్ తెలిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని నాగనూల్ చెరువులో చేయనున్నట్లు తెలిపారు.

1న పాత పెన్షన్ సాధన దీక్ష

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ ఒకటిన జిల్లా కేంద్రంలోని గాంధీపార్క్ వద్ద నిర్వహించే పాత పెన్షన్ సాధన దీక్షను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం జిల్లా అధ్యక్షుడు బీరం అమరేందర్‌రెడ్డి తెలిపారు.

బాధితుడికి చెక్కు అందజేత

నాగర్‌కర్నూల్: నాగర్‌కర్నూల్ పట్టణానికి చెందిన అబ్దుల్లాకు ముందస్తు వైద్య ఖర్చుల కోసం మంజూరైన రూ.2లక్షల చెక్కును అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మంగళవారం అందజేశారు. అనారోగ్యం కారణంగా హైదరాబాద్‌లోని ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకోవాల్సి ఉండగా ముందస్తు సాయం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. చికిత్సకు మంజూరైన ఈ చెక్కును ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి నివాసంలో అందజేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ వంగా మోహన్‌గౌడ్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జక్కా రఘునందన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య పాల్గొన్నారు.

సామూహిక సెలవు పత్రాల అందజేత

తిమ్మాజీపేట: సీపీఎస్ విధానాన్ని నిరసిస్తూ సెప్టెంబర్ 1న ఉపాధ్యాయులు సామూహిక సెలవులో ఉండనున్నట్లు ప్రకటించారు. మండల పరిధిలోని ఆవంచ, గొరిట కాంప్లెక్స్‌ల పరిధిలోని ఉపాధ్యాయులు మంగళవారం సామూహిక సెలవుకు దరఖాస్తు చేసుకున్నారు. దాదాపు 35 మంది ఉపాధ్యాయులు సెలవు పత్రాలను ఆవంచ హెచ్ఎం మహబూబ్ అలీ, గొరిట హెచ్ఎంశ్రీనివాసులుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయిరెడ్డి, రవీంద్రనాథ్, అశోక్, పరమేశ్వర్, కృష్ణయ్య ఉన్నారు.

ఓపెన్ డిగ్రీ దరఖాస్తు గడువు పొడిగింపు

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల్లో అడ్మిషన్ పొందేందుకు అక్టోబర్ 7వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సింహ్మయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి సంబంధిత పత్రాలను కళాశాలలో అందించాలని పేర్కొన్నారు.

తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాలు చేసిన కేసు?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. స్వాతంత్ర్యానంతరం తొలి భాషాప్రయుక్త రాష్ట్రం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1948 2) 1953
3) 1955 4) 1956

2. భారత్, బ్రిటిష్ రాజ్యాంగాల్లో ఉండే సాధారణ అంశాలు ఏవి?
ఎ) సమన్యాయ పాలన
బి) ఏక పౌరసత్వం
సి) డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్
డి) తాత్కాలిక సభాధ్యక్షుడు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

3. జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) అసెంబ్లీ పదవీ కాలం ఆరేళ్లు
2) గవర్నర్ కనీస వయసు 30 ఏళ్లు
3) విధాన పరిషత్ సభ్యుల సంఖ్య - 36
4) తొలిసారి రాష్ట్రపతి పాలన - 1984

4. భారతదేశంలో ప్రధానమంత్రి అధికారం కింద పేర్కొన్న ఏ సందర్భంలో బలహీనమవుతుంది?
1) సంకీర్ణ ప్రభుత్వం వల్ల
2) పార్లమెంటరీ ప్రభుత్వం వల్ల
3) ఏక పార్టీ ఆధిపత్యం వల్ల
4) అత్యవసర అధికారాల వల్ల

5. భారత రాజ్యాంగం ప్రకారం, బలహీన వర్గాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అనేవి..?
1) ఆదేశిక సూత్రాలు
2) సంక్షేమ సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు
4) పౌరహక్కులు

6. భారతదేశంలో 'నిర్ణయీకరణ'కు అత్యున్నత వేదిక ఏది?
1) సుప్రీంకోర్టు
2) పార్లమెంట్ 3) రాజకీయ పార్టీలు
4) గ్రామసభ

7. భారత పార్లమెంట్‌ను రాష్ట్రపతి 'ప్రోరోగ్' చేస్తారు. దీని అర్థం?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్‌ను సమావేశ పరచడం
3) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించడం

8. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది?
1) 142 2) 144
3) 146 4) 147

9. భారత రాజ్యాంగంలో 'పీఠిక' అనేది?
1) షెడ్యూళ్లలో అంతర్భాగం
2) భాగాల్లో అంతర్భాగం
3) ఆర్టికళ్లలో అంతర్భాగం
4) రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఉండే అంతర్భాగం

10. దేశంలో అతిపెద్ద హైకోర్టు 'అలహాబాద్ హైకోర్టు' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1866 2) 1871
3) 1884 4) 1862

11. రాష్ట్ర స్థాయిలో విధాన సభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్టంగా ఎంతకాలం జాప్యం చేయగలుగుతుంది?
1) ఒక నెల 2) మూడు నెలలు
3) నాలుగు నెలలు 4) ఆరు నెలలు

12. మండల సంఘాలు (జోనల్ కౌన్సిల్స్) అనేవి?
1) రాజ్యాంగబద్ధమైనవి
2) సలహా సంఘాలు
3) కార్య నిర్వాహక సంస్థలు
4) శాసనపర సంస్థలు

13. రాజ్యాంగ సవరణ మొదటగా ఎక్కడ నుంచి ప్రారంభమవుతుంది?
1) రాజ్యసభలో 2) లోక్‌సభలో
3) రాజ్యసభలో లేదా లోక్‌సభలో
4) రాజ్యసభలో, లోక్‌సభలో లేదా రాష్ట్ర శాసనసభలో

14. జాతీయ వేతన సవరణ కమిషన్ మొదటి చైర్మన్ ఎవరు?
1) రవీంద్ర వర్మ
2) వి.టి. కృష్ణమాచారి
3) ఎస్.ఎన్. ముఖర్జీ
4) వరదాచారి అయ్యర్

15. కింది వాటిలో నిర్ణీత కాల పరిమితి లేని పదవి ఏది?
1) అటార్నీ జనరల్
2) యూపీఎస్సీ చైర్మన్
3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
4) ప్రధాన ఎన్నికల కమిషనర్

16. జిల్లా కలెక్టర్ ఏ శాఖ పరిధిలోకి వస్తాడు?
1) రెవెన్యూ 2) ఫైనాన్స్
3) ప్రణాళిక శాఖ
4) సాధారణ పరిపాలన శాఖ

17. కింది వాటిలో ప్రాథమిక హక్కు ఏది?
1) ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు
2) ఎస్సీ, ఎస్టీలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు
3) ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
4) పైవన్నీ

18. కేంద్ర, రాష్ట్రాల సంబంధాల పునఃపరిశీలనకు ఎం.ఎం. పూంచీ కమిషన్‌ను వేసిన ప్రధాని ఎవరు?
1) అటల్ బిహారీ వాజ్‌పేయి
2) మన్మోహన్ సింగ్
3) వి.పి. సింగ్ 4) దేవెగౌడ

19. కింది వారిలో 1966లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేసిందెవరు?
1) ఎల్.బి. శాస్త్రి, జుల్ఫికర్ అలీభుట్టో
2) ఎల్.బి. శాస్త్రి, ఆయూబ్ ఖాన్
3) ఇందిరాగాంధీ, జుల్ఫికర్ అలీ భుట్టో
4) ఇందిరాగాంధీ, ఆయూబ్ ఖాన్

20. లోక్‌సభకు తొలిసారి 'హంగ్' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1977 2) 1971
3) 1989 4) 1991

21. కింది వాటిలో హైకోర్టు లేని నగరం ఏది?
1) రాంచీ 2) బిలాస్‌పూర్
3) డెహ్రాడూన్ 4) అహ్మదాబాద్

22. 'ఆపరేషన్ విజయ్' ద్వారా భారత్‌లో విలీనమైన రాష్ట్రం?
1) పుదుచ్చేరి 2) సిక్కిం
3) గోవా 4) జమ్ము-కశ్మీర్

23. కింది వారిలో భారత్‌లో వైస్రాయ్, గవర్నర్ జనరల్‌గా పనిచేసిన వారెవరు?
1) లార్డ్ కానింగ్, లార్డ్ రీడింగ్
2) లార్డ్ కానింగ్, మౌంట్ బాటెన్
3) మౌంట్ బాటెన్, లార్డ్ రీడింగ్
4) లార్డ్ వెల్లింగ్టన్, లార్డ్ మెకాలే

24. కొంతమంది విధాన పరిషత్ సభ్యులను విధాన సభ సభ్యులు ఎన్నుకునే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) జర్మనీ 2) దక్షిణాఫ్రికా
3) నార్వే 4) ఫ్రాన్స్

25. రాజ్యాంగాన్ని అధికారికంగా హిందీ, అరబిక్ భాషల్లోకి తర్జుమా చేసిన సంవత్సరాలు వరుసగా?
1) 1987, 2007 2) 1987, 2014
3) 1997, 2014 4) 1997, 2007

26. 1946లో భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం దేని ప్రకారం ఏర్పడింది?
1) రాజాజీ ఫార్ములా
2) వేవెల్ ప్లాన్
3) కేబినెట్ మిషన్ ప్లాన్
4) మౌంట్ బాటెన్ ప్లాన్

27. "Constitution Government in India" గ్రంథ రచయిత ఎవరు?
1) బార్కర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్
3) జె.ఆర్. శివాక్ 4) ఎం.వి. పైలీ

28. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నిబంధనలను తెలిపే ఆర్టికల్ ఏది?
1) 307 2) 309
3) 314 4) 317

29. కొత్తగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే సవరించాల్సిన షెడ్యూళ్లు ఏవి?
1) 1, 2 2) 1, 3
3) 1, 4 4) 1

30. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న 22 భాషల్లో కింది వాటిలో లేని భాషలు?
1) ఇంగ్లిష్, రాజస్థానీ
2) కశ్మీరీ, ఉర్దూ
3) సంస్కృతం, కొంకణి
4) డోగ్రీ, సంతాలీ

31. భారత రాజ్యాంగంలో అంతర్రాష్ట్ర వ్యాపారం గురించి ఏ భాగంలో పేర్కొన్నారు?
1) 12 2) 13
3) 14 4) 15

32. రాజకీయ పార్టీలు, అవి ఏర్పడిన సంవత్సరాల సరైన వరస క్రమం ఏది?
ఎ) డి.ఎం.కె బి) అకాలీదళ్
సి) శివసేన డి) నేషనల్ కాన్ఫరెన్స్
1) బి, సి, ఎ, డి 2) ఎ, బి, డి, సి
3) బి, డి, ఎ, సి 4) బి, ఎ, సి

33. కింద పేర్కొన్న ఏయే సంవత్సరాల్లో మనదేశం అణు ప్రయోగం నిర్వహించింది?
1) 1974, 1996 2) 1976, 1996
3) 1974, 1998 4) 1976, 1998

34. ఆర్టికళ్లకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) బిరుదుల నిషేధం – ఆర్టికల్ 18
2) బాల కార్మిక వ్యవస్థ నిషేధం – ఆర్టికల్ 23
3) మద్యపాన నిషేధం – ఆర్టికల్ 47
4) వివక్షత నిషేధం – ఆర్టికల్ 15

35. భారత రాష్ట్రపతికి ఏ బిల్లుల విషయంలో నిరపేక్ష వీటో అధికారం ఉంటుంది?
1) పబ్లిక్ బిల్లులు
2) ప్రైవేట్ బిల్లులు 3) సాధారణ బిల్లులు
4) పైవన్నీ

36. 'పోటా' బిల్లు విషయంలో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించిన వారెవరు?
1) జి.ఎం.సి. బాలయోగి
2) పి.ఎ. సంగ్మా 3) పి.ఎం. సయీద్
4) మనోహర్ జోషీ

37. ఆర్టికల్ 360 ప్రకారం, రాష్ట్రపతి విధించే ఆర్థిక అత్యవసర పరిస్థితి గరిష్ట కాల పరిమితి?
1) ఏడాది 2) రెండేళ్లు
3) మూడేళ్లు 4) అనిశ్చితం

38. అతి ఎక్కువ వయసులో భారత ప్రధాని అయిన వ్యక్తి?
1) చరణ్‌సింగ్ 2) మొరార్జీ దేశాయ్
3) అటల్ బిహారీ వాజ్‌పేయి
4) చంద్రశేఖర్

39. "A Foreign Policy of India" పుస్తక రచయిత ఎవరు?
1) ఐ.కె. గుజ్రాల్ 2) వి.పి. సింగ్
3) జవహర్ లాల్ నెహ్రూ
4) దేవెగౌడ

40. మైనారిటీ ప్రభుత్వం అంటే?
1) మైనారిటీలకు ప్రాధాన్యం ఇచ్చేది
2) మైనారిటీలు అధికారం చేపట్టడం
3) సాధారణ మెజారిటీ కూడా లేని ప్రభుత్వం
4) సంకీర్ణ ప్రభుత్వానికి మరోపేరు

41. కింది వాటిలో ఇప్పటి వరకు తెలుగువారు చేపట్టని పదవులు ఏవి?
ఎ) లోక్‌సభ స్పీకర్
బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
సి) ఉపరాష్ట్రపతి
డి) ఉప ప్రధానమంత్రి
1) బి, డి 2) ఎ, బి
3) ఎ, డి 4) డి

42. పార్లమెంట్‌లో నిర్వహించే 'జీరో అవర్'ను ఏ సంవత్సరం నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు?
1) 1994 2) 2004
3) 2008 4) 2010

43. పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ పేరుతో ఇచ్చే 'ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు' పొందిన ఏకైక మహిళ ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) మీరాకుమార్
3) సుమిత్రా మహాజన్
4) సుష్మా స్వరాజ్

44. ప్రత్యేక సెలవుతో కూడుకున్న వివాదాల (SLP) గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 134 2) 136
3) 137 4) 138

45. తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసిన కేసు?
1) చంపకం దొరై రాజన్ కేసు
2) ఎ.కె. గోపాలన్ కేసు
3) బెలా బెనర్జీ కేసు
4) శంకరీ ప్రసాద్ కేసు

46. 'మంత్రాలయం' అని ఏ రాష్ట్ర సచివాలయ భవనాన్ని పిలుస్తారు?
1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్

47. 'ఉన్నత విద్యా పరిశోధన' ఏ జాబితాలోని అంశం?
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట అంశం

48. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక 'శవపరీక్ష' లాంటిదని విమర్శించిన వారెవరు?
1) వి.కె. షుంగ్లూ 2) పాల్ ఆపిల్ బీ
3) సి.జి. సోమయ్య
4) ఎం.పి. శర్మ

49. స్థానిక సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం ఏది?
1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
3) కేరళ 4) బిహార్

50. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
1) 2010 2) 2011
3) 2012 4) 2013

సమాధానాలు

1) 2	2) 2	3) 4	4) 1	5) 3
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 3	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 2	20) 3
21) 3	22) 3	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 2	29) 3	30) 1
31) 2	32) 3	33) 3	34) 2	35) 2
36) 3	37) 4	38) 2	39) 1	40) 3
41) 4	42) 2	43) 4	44) 2	45) 4
46) 2	47) 1	48) 2	49) 4	50) 3



N. Vijayender Reddy

GENERAL AWARENESS

1. Union Home Minister Rajnath Singh attended a meeting of the Shanghai Cooperation Organization (SCO) on disaster prevention and relief held in August 2017 in Cholpon Ata, a resort town in:
1) Kazakhstan 2) Tajikistan
3) Kyrgyzstan 4) Uzbekistan
5) None of these

2. Who was sworn in as the 45th Chief Justice of India on August 28, 2017?
(He succeeded Justice J.S. Khehar)
1) Justice Deepak Gupta
2) Justice Dipak Misra
3) Justice Arun Mishra
4) Justice Ranjan Gogoi
5) Justice Kurian Joseph

3. Who won the 2017 Mark Twain Prize for American Humor?
(It is awarded by the John F. Kennedy Center for the Performing Arts)
1) Bill Murray
2) Eddie Murphy
3) David Letterman
4) Neil Simon
5) None of these

4. Where was the 2017 Global Platform for Disaster Risk Reduction held?
1) Geneva, Switzerland
2) New York, USA
3) Cancun, Mexico
4) Havana, Cuba
5) Nairobi, Kenya

5. Prime Minister Narendra Modi laid the foundation stone of the Indian Agricultural Research Institute (IARI) on May 26, 2017 at Gogamukh in:
1) Bihar
2) Odisha 3) West Bengal
4) Assam
5) Arunachal Pradesh

6. Who was the winner of the first ever genderless award at the MTV Movie & TV Awards in May 2017?
1) Emma Stone
2) Megan Fox
3) Emma Watson
4) Anne Hathaway
5) Natalie Portman

7. Who is the first Bollywood actor to speak at the TED Talks?
(TED stands for Technology, Entertainment and Design)
1) Akshay Kumar
2) Shah Rukh Khan
3) Aamir Khan
4) Amitabh Bachchan
5) None of these

8. The Organization of American States (OAS) is headquartered in:
1) Ottawa 2) Santiago
3) Mexico City
4) Washington, D.C.
5) Buenos Aires

9. Which country announced its intention to withdraw from the Organization of American States in April 2017?
1) Bolivia 2) Cuba
3) Venezuela 4) Costa Rica
5) Ecuador

10. Donald Trump became the first sitting US President to visit the Western Wall in May 2017. It is a holy site located in:
1) Israel 2) Vatican
3) Saudi Arabia
4) Germany 5) Italy

11. S. Ramassamy passed away on May 15, 2017. He was the former Chief Minister of:
1) Kerala 2) Puducherry
3) Tamil Nadu 4) Goa
5) Karnataka

12. The United Nations Organization has established a medal in recognition and commemoration of those who have lost their lives as a result of UN peacekeeping operations. It is named after which of the following Secretaries-General of the UNO?
1) Trygve Lie
2) Dag Hammarskjold
3) U Thant
4) Kurt Waldheim
5) Boutros Boutros-Ghali

13. The International Day of United Nations Peacekeepers is celebrated on:
1) March 29 2) April 29
3) May 29 4) June 29
5) July 29

14. Jonathan Demme passed away recently. He won the Academy Award for Best Director in 1991 for which of the following films?
1) Philadelphia
2) Beloved
3) A Master Builder
4) The Silence of the Lambs
5) Rachel Getting Married

15. Who became the first woman to climb Mount Everest eight times in May 2017?
1) Maya Gurung
2) Pema Diki Sherpa
3) Lhakpa Sherpa
4) Nimdoma Sherpa
5) Pujan Acharya

16. Which is the first country to have national plan for disaster risk reduction?
1) Australia 2) Canada
3) UK 4) India
5) Mexico



BANK POs, Clerks & Groups

17. Who has been appointed as the Director General of the Indo-Tibetan Border Police (ITBP)?
1) R.K. Pachnanda
2) Rajiv Jain
3) K. Durga Prasad
4) Anil Dasmana
5) Rajiv Rai Bhatnagar

18. Which former Union Minister is the author of the book "Hope in a Challenged Democracy: An Indian Narrative"?
1) Natwar Singh
2) Jairam Ramesh
3) P. Chidambaram
4) Ashwani Kumar
5) Jaswant Singh

19. The 15th edition of Indo-French naval exercise was held in April 2017. It is known as:
1) Indra 2) Yudh Abhyas
3) Varuna 4) Sampreeti
5) Konkan

20. Which of the following days was celebrated on April 22, 2017?
1) Science Day
2) Earth Day
3) Technology Day
4) Diabetes Day
5) None of these

21. Who received the P.C. Chandra Puraskar in April 2017?
1) Kailash Satyarthi
2) Gulzar
3) Sourav Ganguly 4) Rekha
5) Hema Malini

22. Which of the following countries currently has an Indian-Origin Prime Minister?
1) Canada 2) Ireland
3) Poland 4) Australia
5) New Zealand

23. Which State government has signed a Memorandum Of Understanding (MOU) with IIT Khargpur for the development of a Happiness Index?
1) Punjab 2) Haryana
3) Madhya Pradesh
4) Andhra Pradesh
5) West Bengal

24. Hubert Minnis was elected as the new Prime Minister of which of the following countries in May 2017?
1) Haiti 2) Cuba
3) Panama 4) Bahamas
5) Dominican Republic

25. Kumarakom Bird Sanctuary is situated in which of the following States?
1) Tamil Nadu
2) Kerala 3) Goa
4) Karnataka
5) Rajasthan

26. Who was crowned Miss teen Universe 2017 in Managua, the capital city of Nicaragua?
1) Samantha Pierre (Canada)
2) Ary Trava (Mexico)
3) Srishti Kaur (India)
4) Nicole Obando (Costa Rica)
5) None of these

27. Who is the Present Prime Minister of France?
1) Emmanuel Macron
2) Edouard Philippe
3) Bernard Cazeneuve
4) Manuel Valls
5) Francois Hollande

28. Who was conferred with the first Bhairon Singh Shekhawat Lifetime Achievement Honor in Public Service in May 2017?
1) Vasudhara Raje
2) Mamata Banerjee
3) Manik Sarkar
4) Pawan Kumar Chamling
5) Naveen Patnaik

29. Which private bank has launched a new trading platform called "Selfie" for its customers?
1) Yes Bank
2) Axis Bank
3) Federal Bank
4) Kotak Mahindra Bank
5) South Indian Bank

30. According to a recently released survey, which railway station is the dirtiest among 75 busiest stations in India?
1) Bhopal 2) Indore
3) Darbhanga 4) Beas
5) Jammu

31. Which of the following micro finance institutions became a commercial bank?
1) Disha 2) Janalakshmi
3) Ujjivan 4) Bandhan
5) Equitas

32. In which country is the International Criminal Court (ICC) located?
1) Italy 2) Netherlands
3) France 4) Switzerland
5) Russia

33. Which of the following regulates commodities market?
1) FCI 2) IRDAI
3) SEBI 4) RBI
5) PFRDA

34. Vinay Mohan Kwatra has been appointed as India's Ambassador to?
1) Russia 2) Germany
3) Ukraine 4) France
5) Spain

35. "SIMBEX-17" is the bilateral naval exercise between India and:
1) South Korea
2) Sudan 3) Singapore
4) Seychelles
5) Slovakia

36. Which football team won the prestigious I-League title in April 2017?
1) Mohan Bagan
2) Minerva Punjab
3) Aizawl 4) East Bengal
5) Shillong Lajong

37. Valtteri Bottas Won the Russian Formula One Grand Prix title recently. He belongs to?
1) Russia 2) Finland
3) Australia 4) Argentina
5) Germany

38. Who won the Italian Open tennis title in Rome in May 2017?
1) Novak Djokovic
2) Rafael Nadal
3) Dominic Thiem
4) Alexander Zverev
5) Carlos Moya

39. Who won the Reykjavik Open Chess tournament in Iceland in April 2017?
1) Anish Giri
2) Abhijeet Gupta
3) Gata Kamsky
4) John Pigott
5) None of these

40. Which Indian won the Women's title in the Asian Continental Blitz Chess championship in Chengdu, China in May 2017?
1) Padmini Rout
2) Dronavalli Harika
3) Mary Ann Gomes
4) R. Vaishali
5) Soumya Swaminathan

KEY

1) 3	2) 2	3) 3	4) 3
5) 4	6) 3	7) 2	8) 4
9) 3	10) 1	11) 2	12) 2
13) 3	14) 4	15) 3	16) 4
17) 1	18) 4	19) 3	20) 2
21) 1	22) 2	23) 3	24) 4
25) 2	26) 3	27) 2	28) 4
29) 3	30) 3	31) 4	32) 2
33) 3	34) 4	35) 3	36) 3
37) 2	38) 4	39) 1	40) 4

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 4 నీడల్లో రంగులలో ఉన్న కుందేలు నీడ ఏదో గుర్తించండి



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

car	h	o	m	e	a	b
lip	m	y	p	p	r	q
worm	r	o	i	a	s	y
yoyo	o	y	l	n	s	u
home	w	o	t	d	u	i
panda	c	a	r	a	e	f

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న వంకాయ, ఉల్లిగడ్డ, బీరకాయ దగ్గరికి బయటి నుంచి టమాటా వెళ్లాలి. వెళ్లే దారి చూపండి.



నాన్నా చెప్పవా?

పేరుపెట్టి పిలిస్తే పందులు స్పందిస్తాయా?



మనుషులను పక్కన పెడితే, మిగతా జంతువులలోకి చింపాంజీలు చాలా తెలివైనవి. ఇక ఆ తరువాత మూడు స్థానాలనూ వరుసగా డాల్ఫిన్లు, ఏనుగులు, పందులు ఆక్రమిస్తాయి. అంటే తెలివైన జంతువుల్లో పందులది నాలుగో స్థానమన్న మాట. మనం పెంచుకునే జంతువులకు గాని, మనకు తరచూ ఎదురయ్యే జంతువులకిగానీ మనం ఏదన్నా పేరు పెట్టి పిలవడం మొదలుపెడితే దానిని అర్థం చేసుకోడానికి, అంటే అది 'తన పేరే' అని తెలుసుకోవడానికి ఒక్కో జంతువుకీ ఒక్కో సమయం పడుతుంది. ఆవులు, గేదెలు, మేకలు, ఎలుకలు, కుక్కలు, పిల్లులు, గుర్రాల వంటి ఎన్నో జంతువులు ...మనమేదైనా పేరు పెట్టి పిలిస్తే చక్కగా స్పందిస్తాయి. ఆఖరికి కొన్ని పక్షులు కూడా తమకుపెట్టిన పేరుని అర్థం చేసుకోగల్గుతాయి. అయితే దీనిని గుర్తించడానికి కొన్ని జంతువులు కేవలం కొన్ని వారాల సమయమే తీసుకుంటే మరికొన్ని జంతువులు కొన్ని నెలల సమయాన్ని తీసుకుంటాయి. అంతే తేడా. మనం పెంచుకునే పందికి గాని, రోజూ మన ఇంటి ముందు నుంచి పోయే పందికిగాని ఓ పేరుని పెట్టి పిలవడం మొదలు పెడితే కేవలం రెండు–మూడు వారాలలోనే దానికి ఆ విషయం అర్థమవుతుంది. మన పిలుపుకి, మాటలకి తగినట్లుగా అది స్పందించడం కూడా మొదలుపెడుతుంది. కుక్కలు తమ 'పేరుని' గుర్తించడానికి సాధారణంగా నెల రోజులకుపైగా సమయాన్ని తీసుకుంటాయి. వాటితో పోలిస్తే ఈ విషయంలో పందులు చాలా తెలివైనవని చెప్పవచ్చు. అన్నట్లు మనుషులకు ఎంతో అవసరమైన ఇన్సులిన్‌తో సహా, 40 రకాలకు పైగా మందుల తయారీకి పందులు ఉపయోగపడుతున్నాయి. ఆఖరికి, పాడైన మనిషి గుండె తాలూకు కవాటాలకు బదులుగా పందుల గుండె కవాటాలను అమర్చేందుకూ వీలవుతుంది.

మీకు తెలుసా?




మోటార్ సైకిల్ హెల్మెట్‌ను ఒక న్యూరోసర్జన్ కనుగొన్నాడు



ఇండోనేషియాలో నీలిరంగు లావాను వెదజల్లే అగ్నిపర్వతం ఉంది

హోండా 1949లో తన మొదటి మోటార్ సైకిల్‌ను ఉత్పత్తి చేసింది. 15 సంవత్సరాలకే ఉత్పత్తుల్లో ప్రపంచ నెం.1 స్థాయికి చేరుకుంది




కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి





కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో ఒకేలా ఉన్న రెండు బొమ్మలను కనుక్కోండి.




రంగులు వేయండి





కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రెండింతల లాభం కలిగించాలి

రైతు ఆదాయం ద్విగుణీకృతం చేయడం సాధ్యమే: కలెక్టర్ ఈ.శ్రీధర్



మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

నాగర్‌కర్నూల్: ప్రధానమంత్రి సూచించిన సూత్రాల ప్రకారం రైతు ఆదాయం ద్విగుణీకృతం చేయడం సాధ్యమేనని, అందుకు కృషి, పట్టుదల, అవగాహన అవసరమని కలెక్టర్ ఈ.శ్రీధర్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎస్‌జేఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా వ్యవసాయ శాఖ, ఆత్మ ఆధ్వర్యంలో 'సంకల్పంతో కార్యసిద్ధి, నూతన భారత ఉద్యమం 2017–2022 వరకు' అనే అంశంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ రైతులను వ్యవసాయ పరంగా ఆదాయంలో ద్విగుణీకృతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. ఈ దిశగా ఆయా ప్రభుత్వాల ఆలోచనలు, విధానాలు రైతులకు చేరవేసి వాటిని సద్వినియోగం చేసుకునేలా చైతన్యపర్చాల్సిన అవసరం ఉందన్నారు. రైతులను చైతన్యవంతం చేయడం ద్వారా వారి ఆదాయం రెండింతలు కావడానికి కార్యసిద్ధి ద్వారా వీలవుతుందని ప్రధానమంత్రి ఈ సంకల్ప సిద్ధి కార్యక్రమానికి పిలుపునిచ్చారని, దీన్ని సిద్ధింపచేయడానికి అధికారులు, రైతులు కార్యదీక్షతో కృషిచేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇందులో ఉత్పాదనలో వృద్ధి–నీటి పారుదల కోసం బడ్జెట్ పెంపు, తద్వారా నీటి ప్రాజెక్టుల సత్వర పూర్తి, సాధకాల ఫలప్రదమైన ఉపయోగం–మెరుగైన విత్తనాలు, పోషకతపై దృష్టి పెట్టాల్సి ఉంటుందన్నారు. రసాయన ఎరువుల వాడకం తగ్గింపు ద్వారా ఖర్చు తగ్గడం, పంట పండిన తర్వాత నష్టాలను తగ్గించడం, గోదాంలు, శీతల గిడ్డంగుల్లో మౌలిక వసతుల కల్పన, ఆహార పదార్థాల ప్రాసెసింగ్‌తో కిసాన్ సంపద పెంచడమే లక్ష్యమన్నారు. నాణ్యతలో వృద్ధి–ఆహార పదార్థాల ప్రాసెసింగ్ ద్వారా నాణ్యతను సాధించేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం చేపడుతున్న ప్రాజెక్టుల వల్ల జిల్లాలో 20ఏళ్ల తర్వాత చెరువులు నిండి మంచి పంటలు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, వలస వెళ్లిన వారు తిరిగి జిల్లాకు వచ్చారని చెప్పారు. వచ్చే ఖరీఫ్ నుంచి పెట్టుబడి ఖర్చు కింద ఎకరాకు రూ.4వేల చొప్పున ప్రభుత్వం చెల్లించేందుకు ప్రణాళిక రూపొందిస్తోందన్నారు. వచ్చే ఐదేళ్లలో రైతు ఆదాయం రెండింతలు చేసేందుకు సంకల్పించుకుని ఇటు రైతుల అనుభవం, వ్యవసాయాధికారుల పరిజ్ఞానం ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి సింగారెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్తలు జగన్‌మోహన్‌రెడ్డి, డాక్టర్ జోసెఫ్, రాహుల్, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సినేషన్‌లో అగ్రస్థానం



రోగులతో మాట్లాడుతున్న జిల్లావైద్యాధికారి సుధాకర్‌లాల్

అమ్రాబాద్: మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్‌లో రాష్ట్రంలోనే నాగర్‌కర్నూల్ జిల్లా మొదటి స్థానంలో ఉందని డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుధాకర్‌లాల్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన అమ్రాబాద్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేసి, డాక్టర్లు, సిబ్బంది రికార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ఇంకా 40వేల మందికి వ్యాక్సినేషన్ ఇవ్వాల్సి ఉందని, ఇది వారం రోజుల్లో పూర్తి అవుతుందన్నారు. ప్రస్తుతం జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని చెప్పారు. కొన్ని చోట్ల సిబ్బంది కొరత ఉందని వైద్యవిభాగంలో ఖాళీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలుబడిందని, త్వరలో సిబ్బంది సమస్య తీరుతుందన్నారు. అచ్చంపేట, అమ్రాబాద్, లింగాల్, బల్మూర్ ప్రభుత్వ ఆస్పత్రులను స్పెషాలిటీ ఆస్పత్రులుగా తీర్చిదిద్దుతామన్నారు. ఆస్పత్రుల్లో వైద్యుల నియామకం కోసం రూ.50లక్షలు మంజూరయ్యాయని, అందులో నాగర్‌కర్నూల్ ఆస్పత్రికి రూ.25లక్షలు కేటాయించినట్లు తెలిపారు. అంతకుముందు ఎంపీపీ రామచంద్రమ్మ, సర్పంచ్ అంజమ్మలు డీఎంహెచ్‌ఓను కలిసి అమ్రాబాద్ ఆస్పత్రిలో సరిపడ సిబ్బందిని ఏర్పాటు చేసి, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారి శంకర్, అచ్చంపేట ఉప మలేరియాధికారి అశోక్‌ప్రసాద్ పాల్గొన్నారు.

కల్వకుర్తి కీర్తి కిరీటాన్ని రెపరెపలాడిద్దాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి

కల్వకుర్తి రూరల్: కల్వకుర్తి ప్రాంతం క్రీడలకు పుట్టినిల్లు, ప్రస్తుతం జాతీయస్థాయిలో పాల్గొని ఈ ప్రాంతానికి కీర్తిప్రతిష్టలు తీసుకొచ్చిన క్రీడాకారులు అంతర్జాతీయస్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి సూచించారు. మంగళవారం జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో క్రీడాదినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలతో దేహధారుడ్యం, జ్ఞాపకశక్తి పెరుగడంతో పాటు పుట్టిన ఊరికి, చదువుకున్న పాఠశాలకు, తాలూకాకు గొప్ప పేరు వస్తుందని చెప్పా రు. విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న వ్యాయామ ఉపాధ్యాయులు మరింత ప్రోత్సాహం అందించి, వారిని సుశిక్షితులుగా చేయాలని కోరారు. అనంతరం క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఖాదర్‌పాషా, బీసీ బాలికల గురుకుల ప్రిన్సిపాల్ లింగయ్య, పీఈటీల సంఘం జిల్లా అధ్య క్షుడు యాదయ్యగౌడ్, ప్రకాష్, శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

హలో సాక్షి..
అచ్చంపేట : 9440032423,
అచ్చంపేట రూరల్ : 9440821061
పదర : 9010719443,
లింగాల : 9951584583
ఉప్పునుంతల : 9441302253
బల్మూర్ : 9490142765
మన్ననూర్ : 9505507685,
అమ్రాబాద్ : 9490046935



మన అచ్చంపేట
సాక్షి
నాగర్‌కర్నూల్
బుధవారం | ఆగస్టు | 30 | 2017

‘నీరు’గారుతోంది

- పైపులైన్లకు లీకేజీలు
- కలుషితమవుతున్న తాగునీరు
- ఆందోళన చెందుతున్న జినుకుంట వాసులు



డ్రెయినేజీ లేక రోడ్డుపై పారుతున్న మురుగు



కుంటను తలిపిస్తున్న లీకేజీ నీరు

బల్మూర్: గ్రామానికి సరఫరా అయ్యే రక్షిత మంచినీటి సరఫరా పైపులైన్లకు లీకేజీలు ఏర్పడ్డాయి. నెలల గడుస్తున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని జినుకుంట గ్రామస్తుల నుంచి విమర్శలు వస్తున్నాయి. లీకేజీ ద్వారా మురుగు పైపులైన్లలో చేరి తాగునీరు కలుషితం అవుతోంది. దీంతో రోగాల భారిన పడే ఆవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

నాలుగు చోట్ల లీకేజీలు

గ్రామానికి తాగునీరు సరఫరా అయ్యే పైపులైన్లకు గ్రామ సమీపంలోని చెరువు అలుగు వద్ద రెండు చోట్ల, ఎస్సీ కాలనీలోని ఎల్లమ్మగుడి వద్ద, బీసీ కాలనీల్లో మొత్తం నాలుగు చోట్ల రెండు నెలల క్రితం లీకేజీలు ఏర్పడ్డాయి. ఈ ప్రాంతాల్లో పైపులైన్లపై మురుగు నిలిచి అందులో చేరి దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు వాపోతున్నారు. లీకేజీల ద్వారా తిరిగి మురుగు తాగునీటితో కలుషితమవుతుంది. ఈ నీటిని తాగితే రోగాలకు గురయ్యే అవకాశం ఉంది. లీకేజీలకు మరమ్మతు చేయించాలని కార్యదర్శిని కోరినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. జిల్లాస్థాయి అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

డ్రెయినేజీలు లేక రోడ్లపై మురుగు

గ్రామంలోని ప్రధాన రహదారి పక్కన డ్రెయినేజీలు లేకపోవడంతో మురుగు రోడ్లపై పారుతోంది. దాంతో నడువడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారు. డ్రెయినేజీలు నిర్మించాలని కోరుతున్నారు.

హెచ్‌డీ పైపు కావడంతో..



ఎల్లమ్మగుడి దగ్గర లీకేజీ మరమ్మతు పని చేస్తున్నాం. తాగునీటి పైపు లైన్ హెచ్‌డీ పైపు కావడంతో దానికి ప్రత్యేక నిపుణుడు మరమ్మతు చేయాలి. ఒకే వ్యక్తి ఉండడంతో మరమ్మతు చేయడంలో ఆలస్యం అవుతుంది. వెంటనే చేయిస్తాం.
– రామన్‌గౌడ్, సర్పంచ్, జినుకుంట

బురదమయమైన ఆరోగ్య ఉపకేంద్రం ఆవరణ



అధ్వానంగా ఆరోగ్య ఉప కేంద్రం

బల్మూర్: మండలంలోని అనంతవరంలో ఆరోగ్య ఉపకేంద్రం ఆవరణ బురదమయమైంది. దుర్వాసన వెదజల్లుతోంది. ఎవరూ పట్టించుకోవడం లేదు. ఈ ప్రాంతంలోని తాగునీటి నల్లా, చేతి పంపు ఉంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440032423

లోకల్ వాయిస్

సిలిండర్లు పంపిణీ చేయాలి



బల్మూర్: మండలంలోని పోలిశెట్టిపల్లిలో సిలిండర్లు పంపిణీ చేయడం లేదు. గ్రామానికి 200 సిలిండర్లు మంజూరై రెండు నెలలు అవుతుంది. డబ్బులు కూడా చెల్లించాం. ఇంకా పంపిణీ చేయడం లేదు. వెంటనే సిలిండర్లు పంపిణీ చేయాలి. అర్హులందరినీ గుర్తించి ఇంకా మంజూరు చేయాలి.– మల్లేష్, పోలిశెట్టిపలి

గట్టుతుమ్మెన్‌కు బస్సు సౌకర్యం కల్పించాలి



బల్మూర్: గట్టుతుమ్మెన్ గ్రామానికి బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నాం. బస్సు కోసం నాగర్‌కర్నూల్ ప్రధాన రహదారి స్టేజీ వరకు నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తుంది. పాఠశాలలు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. రోజు ఉదయం, సాయంత్రం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.
– ఓరెగంటి రాజు, గట్టుతుమ్మెన్

‘ప్రతిపక్షాలకు ప్రజలే గుణపాఠం చెబుతారు’



మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు చెన్నకేశవులు

మన్ననూర్: ప్రాజెక్టుల విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న అనవసర రాద్ధాంతానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పే రోజులు వస్తాయని టీఆర్ఎస్ అమ్రాబాద్ మండల అధ్యక్షుడు పెర్ముల చెన్నకేశవులు హెచ్చరించారు. మంగళవారం అంబేద్కర్ కూడలిలో టీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గత 60 ఏళ్లలో ఏ రాజకీయ పార్టీ చేయలేని అభివృద్ధిని మూడేళ్లలో టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తుందనే అక్కసుతో అడుగడుగునా అడ్డుపడుతూ కోర్టులో కేసులు వేసింది కాంగ్రెస్, టీడీపీ నాయకులు కాదా అని ఆయన ప్రశ్నించారు. ఎస్ఎల్‌బీసీ పనులు చేపడుతున్నప్పుడు నల్లగొండ జిల్లాకు సాగు నీరు వెళ్లుతుందనేది అప్పట్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యేగా ఉన్న వంశీకృష్ణకు తెలియదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో సర్పంచ్ నిమ్మల శ్రీనివాసులు, నాయకులు రవీందర్‌రెడ్డి, పుల్లయ్యయాదవ్, మల్లేష్, సైదులు, జహీర్, నీరంజన్, మహేష్, రవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

అచ్చంపేట: కొల్లాపూర్ పట్టణంలోని శివాలయంలో నవగ్రహ విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ వాహిన ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీఓ అమరేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హిందు వాహిని అచ్చంపేట ప్రముఖ్ ఇమ్మడిశెట్టి శ్రీనివాస్ హింద్ మాట్లాడుతూ నిత్యం పూజించే విగ్రహాలను ధ్వంసం చేయడమంటే హిందువుల మనోభావాలు, విశ్వాసాన్ని దెబ్బతీయడమే అన్నారు. కార్యక్రమంలో నరేష్, రమేష్, తిరుపతి, మహేష్, రాజశేఖర్, పర్వతాలు, శ్రీనాథ్, కాడం శ్రీనివాస్, మహేష్, లింగం, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

సామూహిక సెలవుపై వినతి

అచ్చంపేట: సీపీఎస్ ఉద్యోగుల పెన్షన్ విధానంపై సెప్టెంబరు ఒకటిన సామూహిక సెలవులు పెడుతున్నట్లు మండల పరిషత్ ఉద్యోగులు మంగళవారం ఎంపీడీఓ సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పి.నవీన్‌కుమార్, లింగస్వామి, బాలరాజు, గిరి, జంగయ్య, రవి, ఆర్.వరలక్ష్మి, భూరి, ఎండీ గౌస్ తదితరులు ఉన్నారు.
లింగాల: సీపీఎస్ కొత్త విధానం రద్దు కోరుతూ సెప్టెంబర్ ఒకటిన సామూహిక సెలవులు మంజూరు చేయాలని మంగళవారం అంబట్‌పల్లి స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి వచ్చిన ఉపాధ్యాయులు హెచ్‌ఎం తాహెర్‌పాషకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకు పనులు ప్రారంభం

ఉప్పునుంతల: మండలంలోని కాంసానిపల్లి తండాలో మంగళవారం మిషన్ భగీరథ నిధులు రూ.9లక్షలతో 20వేల లీటర్ల సామర్థ్యంతో వాటర్ ట్యాంక్ పనులకు సర్పంచ్ కొట్టె తిరుపతమ్మ భూమిపూజ చేసి ప్రారంభించారు. వార్డు మెంబర్ ముడావత్ జమ్కి, నాయకులు కొట్టె తిరుపతయ్య యాదవ్, లచ్చు, హన్మంతు, మోహన్, లక్మా, రెడ్య పాల్గొన్నారు.

గ్రామాల్లో ముమ్మరంగా సమగ్ర భూసర్వే



రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దార్ అంజిరెడ్డి

బల్మూర్: మండలంలోని గ్రామా ల్లో సమగ్ర భూసర్వే ముమ్మరం గా కొనసాగుతుంది. మంగళవారం మండలంలోని గోదల్, తుమ్మెన్‌పేట గ్రామాల్లో తహసీల్దార్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో భూ సర్వే రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో వీఆర్ఓలు లక్ష్మీనారాయణ, వెంకటప్ప, చిన్నయ్య, బాల్‌నారాయణ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సాక్షి
మన అచ్చంపేట
నాగర్‌కర్నూల్
బుధవారం | ఆగస్టు | 30 | 2017



వెండితెర



అచ్చంపేటలో

సాయిరాం : నేనే రాజు నేనే మంత్రి

సత్యలక్ష్మి : అర్జున్‌రెడ్డి

బ్రహ్మంగారి చరిత్ర నాటక ప్రదర్శన

బల్మూర్: మండలంలోని గోదల్‌లో సోమవారం రాత్రి శాలివాహన సంఘం అద్వర్యంలో శ్రీపోతులూరి వీరబ్రహ్మంగారి చరిత్ర నాటక ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో కళాకారులు పదిరే జంగయ్య, తిక్క బాలయ్య, చిన్నయ్య, విష్ణు, రాములు, మన్నెజంగయ్య, ప్రకాష్, రాజు, లక్ష్మణాచారి, రాంరెడ్డి పాల్గొన్నారు.

మాతృభాష పరిరక్షణకు పాటు పడాలి

బల్మూర్: మాతృభాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని తెలుగు ఉపాధ్యాయురాలు సాయిజ్యోతి కోరారు. మండలంలోని గట్టుతుమ్మెన్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం గిడుగు రామ్మూర్తి దంపతుల జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మాతృభాష తెలుగు అమ్మవంటిదని విద్యార్తులకు తెలుగు ప్రాముఖ్యతను వివరించారు. తెలగుభాష పరిరక్షణకు అందరు ఐక్యతతో ఉండాలన్నారు. ఎవరి భాషలో వారికి బోధించాలన్న గిడుగు రామ్మూర్తిగారి మాటలు విద్యార్థిలో సృజన పెంచడానికి దోహద పడుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం మంజూర్‌ఆహ్మద్, ఉపాధ్యాయులు అరుణ్‌కుమార్, మాదవి, సైదయ్య, చాత్రోపాధ్యాయులు ఆశోక్‌గౌడ్, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు తెలుగుబాష ప్రాముఖ్యతను వివరిస్తున్న ఉపాధ్యాయులు

Zone Guide

నేడు నిమజ్జనం

అచ్చంపేట: అచ్చంపేట పట్టణంలో ఈనెల 30న వినాయకుల నిమజ్జనం జరగనుంది. చెరువులు, కుంటల్లో నీళ్లు లేకపోవడంతో నిమజ్జనానికి పోలీసులు డిండి, శ్రీశైలం తదితర ప్రాంతాలను సూచించారు.

విశ్రాంతి భవనం ప్రారంభోత్సవం

అచ్చంపేట: మండలంలోని బ్రాహ్మణపల్లి ఓంకారేశ్వర అష్టాదశ పిరమిడ్ ధ్యానశక్తి మహాక్షేత్రంలో ఈనెల 30న విశ్రాంతి భవనాన్ని ప్రారంభించనున్నట్లు ట్రస్ట్ అధ్యక్షుడు వైడీ గుప్త, ప్రధాన కార్యదర్శి జె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రారంబోత్సవానికి జగత్ గురువు బ్రహ్మర్షి పత్రీజీ, సీనీపైట్ మాస్టర్స్ రామ్‌లక్ష్మన్‌లు, రామ్‌బాబులు హాజరవుతారని తెలిపారు.

ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

లింగాల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ పథకంలో లబ్ధిదారుల ఎంపికకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకట్‌ప్రసాద్ మంగళవారం తెలిపారు. గ్రామీణ వికాస బ్యాంక్ తుమ్మన్‌పేట, పంజాబ్ నేషనల్ బ్యాంక్ కార్వమాల, ఎస్‌బీఐ లింగాల పరిధిలోని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలని తెలిపారు.

జై జై గణేషా..

పూజలందుకుంటున్న లంబోదరుడు



అచ్చంపేట: ఇందిరానగర్‌లో పూజలు చేస్తున్న భక్తులు



అచ్చంపేట బస్టాండ్ సమీపంలో..



అచ్చంపేటలో హంసవాహనంపై లంబోదరుడు



ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో..



లింగాల: ఒకటో వార్డులో..

అచ్చంపేట/అమ్రాబాద్/ఉప్పునుంతల/లింగాల: అచ్చంపేట నియోజకవర్గంలోని గ్రామాలతో పాటు పట్టణంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మంగళవారం పట్టణంలోని వినాయకుల వద్ద భక్తులు పూజలు నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేశారు. పట్టణంలోని బస్టాండు పక్కన రెండు ప్రాంతాల్లో అన్నదానం నిర్వహించారు. బుధవారం అచ్చంపేటలో నిమజ్జనం జరుగునుందున్న భక్తులు వినాయకులను చూసేందుకు బారులు తీరారు. ఆది, సోమవారం రాత్రి అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బుల్లెట్‌వాహనంపై పట్టణంలోని వినాయకుడి మండపాలను సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్మన్ కె.తులసీరాం, మాజీ జెడ్పీటీసీ పి.మనోహర్, కౌన్సిలర్లు జి.శివ, బెల్లిబాల్‌రాజు, టీఆర్ఎస్ నాయకులు శేఖర్, విష్ణువర్ధన్‌రెడ్డి, పర్వతాలు, మేరే కాశీనాథ్, నరేందర్, కంప శ్రీనివాసులు, జైపాల్‌రెడ్డి, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే ఆయా మండలాల్లోని వివిధ గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయకులు పూజలందుకుంటున్నారు. ఉ ప్పునుంతల మండలం సదగోడులో వీరశివా జీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద నిర్వహించిన వేలంలో లడ్డూను రూ.78,889లకు గ్రామానికి చెందిన గుజ్జ సతీష్‌రెడ్డి దక్కించుకున్నాడు.

ఇంటర్వ్యూ

సమయపాలన పాటించాలి

ఆర్.లక్ష్మి, సీడీపీఓ, ఐసీడీఎస్, బల్మూర్

(ఆంశం : అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ)



బల్మూర్: అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో సమయపాలన పాటించని టీచర్లపై చర్యలు తీసుకుంటామని బల్మూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ ఆర్.లక్ష్మి అన్నారు. మంగళవారం అమె సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న: ప్రాజెక్టు పరిధిలో ఎన్ని అంగన్‌వాడీలు ఉన్నాయి.?

జవాబు: బల్మూర్, లింగాల, ఉప్పునుంతల మండలాల్లో 134 మేయిన్, 45 మినీఅంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి.

ప్రశ్న: అంగన్‌వాడి కేంద్రాల్లో వేళలు పాటించడం లేదనే విమర్శలు ఉన్నాయి.?

జవాబు: ఉదయం 9నుంచి సాయంత్రం 4గంటల వరకు కచ్చితంగా కేంద్రాలు తెరిచి ఉంచాలి. వేళలు పాటించని టీచర్లకు మెమోలు ఇచ్చి చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న: అద్దె భవనాల్లో ఎన్ని కేంద్రాలు కొనసాగుతున్నాయి.?

జవాబు: ప్రాజెక్టు పరిధిలో 25 కేంద్రాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. 10 భవనాలకు నిధులు మంజూరయ్యాయి.

ప్రశ్న: ఎన్ని అంగన్‌వాడీలు పాఠశాలల్లో విలీనమయ్యాయి.?

జవాబు: 59 కేంద్రాలు పాఠశాలల్లో విలీనమయ్యాయి.

ప్రశ్న: అంగన్‌వాడీ కేంద్రాల్లో సిబ్బంది కొరత ఉందా.?

జవాబు: 19 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

అభ్యసన సామర్థ్యాలపై అవగాహన

లింగాల: విద్యార్థుల ఆధార్ నమోద్, బోధనాభ్యాస సామగ్రి తయారీ తదితర కనీస అభ్యసన సామార్థ్యాలు పెంచడంపై మంగళవారం ఉపాధ్యాయులకు, విద్యా వలంటీర్లకు ఎంఈఓ పాండు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం తాహెర్‌పాష, కాంప్లెక్స్ పరిధిలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యావలంటీర్లు పాల్గొన్నారు.

ఉప్పునుంతల: విద్యార్థులకు చదవడం, రాయడం, లెక్కలు చేయడం తదితర కనీస సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సత్యనారాయణ సూచించారు. వెల్టూరు జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం హెచ్ఎంలు, ఉపాధ్యాయులకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

విద్యుదాఘాతంతో రెండు గేదెలు మృతి

ఉప్పునుంతల: విద్యుదాఘాతంతో రెండు పాడిగేదెలు మృతి చెందాయి. ఈ సంఘటన సోమవారం అర్ధరాత్రి మండలంలోని పెద్దాపూర్‌లో చోటుచేసుకుంది. పెద్దాపూర్‌కు చెందిన రైతు తోళ్లతిరుపతయ్య రెండు గేదెలను తన వ్యవసాయ పొలంలో కట్టివేశాడు. ఈదురుగాలులకు కర్రల సహాయంతో ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్ గేదెలపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాయి.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

అమ్రాబాద్: కేంద్రప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు అనిల్‌మాదిగ, మహేష్‌మాదిగ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇప్పటికైనా స్పందించి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కోరారు.

అంకితభావంతో పనిచేయాలి

లింగాల: ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేసి పేద విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని ప్రొఫెసర్ కాశీం అన్నారు. మంగళవారం మండలంలోని అంబట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి తాను రాసిన అత్యంత విలువైన పుస్తకాలను వితరణ చేశారు. తెలంగాణ చరిత్ర, పద్య కవిత్వం తదితర పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం తాహెర్‌పాష, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, భాస్కర్, సుదర్శన్, దేవేందర్, నాగలక్ష్మయ్య, విజయలక్ష్మి, ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో సత్తాచాటిన లింగాల విద్యార్థులు

లింగాల: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో లింగాల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. షాట్‌పుట్ అండర్–14 విభాగంలో ఎన్.సురేష్ ప్రథమంగా, అండర్–16 విభాగంలో 100 మీటర్ల పరుగు పందెం, లాంగ్‌జంప్ పోటీల్లో కె.గిరిబాబు ద్వితీయ, తృతీయ బహుమతులను కై వసం చేసుకున్నారు. పోటీలో ప్రతిభ కనబర్చిన ఇద్దరు విద్యార్థులను కలెక్టర్ శ్రీధర్, అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అభినందించి ప్రశంసపత్రం, మెడల్స్ అందజేశారు. పోటీలకు విద్యార్థులను సన్నద్ధం చేసిన పాఠశాల యాజమాన్యాన్ని కలెక్టర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా పాఠశాల పీడీ పాండు, అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా సభ్యులు విద్యార్థులను అభినందించారు.

వైద్యవృత్తి ఎంతో పవిత్రమైంది

అమ్రాబాద్: వైద్యవృత్తి ఎంతో పవిత్రమైందని జిల్లా వైద్యాధికారి కే.సుధాకర్‌లాల్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రెబ్బెమ్మ పదవీవిరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఆస్పత్రి సిబ్బంది, డాక్టర్లు పూలమాలలు, శాలువాలతో రెబ్బెమ్మను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అచ్చంపేట ఉప మలేరియా అధికారి అశోక్‌ప్రసాద్, ఎంపీపీ రామచంద్రమ్మ, సర్పంచ్ అంజమ్మ, వైద్యాధికారులు శంకర్, నివేదిత, ప్రశాంత్, శ్రీదర్, సిబ్బంది రెడ్యానాయక్, సరిత, చంద్రకళ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్



మురుగు తొలగించాలి

కొల్లాపూర్: కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో మురుగు గుంతల పక్కనే మాంసం, చేపల విక్రయాలు సాగుతున్నాయి. మురుగు వల్ల చెడు బాక్టీరియా మాంసానికి వ్యాపించి ప్రజలు రోగాలపాలయ్యే ప్రమాదం ఉంది. మురుగును శుభ్రపర్చాలని స్థానికులు చాలాకాలంగా కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9492279709

ఉపాధి కూలీల పస్తులు

- ఆరు నెలలుగా అందని వేతనాలు
- పట్టించుకోని అధికారులు

పెంట్లవెల్లి: ఉపాధి పనులు చేసిన కూలీలకు వేతనం అందక పోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దాదాపు పది నెలలుగా పనిచేస్తున్నారు. ఆరు నెలలకు సంబంధించి కూలి డబ్బులు అందక పస్తులు ఉంటున్నామని విచారం వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

మండలంలోని మల్లేశ్వరం, మంచాలకట్ట, పెంట్లవెల్లి, గోప్లాపూర తదితర గ్రామాలలో ఉపాధి కూలీలు పది నెలలుగా పనులు చేస్తున్నారు. కానీ ఇంత వరకు కూలి డబ్బులు రావడం లేదు.



మల్లేశ్వరం సమీపంలో పనులు చేస్తున్న కూలీలు

ఉపాధి పనితోపాటు డంపింగ్ యార్డుల తవ్వకం హరితహారం గుంతలు తీయించడం, చెట్లు నాటించడం వంటి పనులు చేయించారు. అయితే దాదాపు ఆరు నెలలుగా వేతనం మాత్రం చెల్లించడం లేదు.

కూలి పెరిగినా ఫలితమేది?

గతంలో రూ.100, రూ.150 అయినా చేసిన కష్టానికి డబ్బులు వచ్చాయని, ఇప్పుడు రూ.160 నుంచి 190 వరకు చెల్లిస్తామని చెప్పి ఇప్పటి వరకు చెల్లించలేదు. 80 నుంచి 90 రోజుల వరకు సగటు దినాలు పనిచేసినా డబ్బులు మాత్రం రావడం లేదు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఎంపీడీఓ, ఫీల్డ్ అసిస్టెంట్లు కాస్త త్వరగా కూలీలకు డబ్బులు అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. డబ్బులు వస్తేగానీ కష్టాలు తీరవని కూలీలు కోరుతున్నారు.

త్వరలోనే అందజేస్తాం..

గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేసిన కూలీలకు త్వరలోనే వేతనాలు అందజేస్తాం. కూలి డబ్బులు రాలేదని పైఅధికారులకు కూడా వివరణ పంపాం. అవి రాగానే కూలీలకు డబ్బులు అందిస్తాం. నిరాశ పడవద్దని కూలీలను కోరుతున్నాం. వీలైనంత త్వరగా అందజేస్తాం.

– నాసర్‌రెడ్డి, ఎంపీడీఓ

న్యూస్ బాక్స్

మంత్రిని విమర్శించే హక్కు లేదు: టీఆర్‌ఎస్

కొల్లాపూర్ రూరల్: మంత్రి జూపల్లిని విమర్శించే హక్కుగానీ, అర్హతగానీ కొల్లాపూర్ నియోజకవర్గ అఖిలపక్ష నాయకులకు లేదని ఎంపీపీ చిన్న నిరంజన్‌రావు, మార్కెట్‌కమిటీ వైస్ చైర్మన్ ఎండీ ఎక్బాల్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో అఖిలపక్ష నాయకులు సోమవారం చేసిన ధర్నాలో మంత్రి జూపల్లి కృష్ణారావుపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ మాట్లాడటం విడ్డూరమన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసింది, కేఎల్ఐ ద్వారా సాగునీటిని అందించిన ఘనత జూపల్లిదేనని అన్నారు. వ్యక్తిగతంగా మంత్రిని విమర్శించడం తగదన్నారు. సమావేశంలో సర్పంచ్‌లు బచ్చలకూర బాల్‌రాజు, వెంకటస్వామి, సూర్యనాయక్, ఎండీ రహీంపాషా, రామకృష్ణ, తదితర నాయకులు ఉన్నారు.

చెరువులో బోరు.. తాగేదెలా నీరు?

పెద్దకొత్తపల్లి: మండల పరిధిలోని సాతాపూర్ ఊరకుంట వద్ద మంచినీటి బోరు చెరువులో మునిగిపోయింది. మంచినీరు కావాలంటే ప్రజలు చెరువులోకి వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. జొన్నలబొగుడ రిజర్వాయర్‌నుంచి సాతాపూర్ గ్రామాలకు సాగునీరు వదలడంతో ఊరకుంట చెరువులోకి నీరు రావడంతో బోరు మునిగిపోయింది.



చెరువులో మునిగిన తాగునీటి చేతిపంపు

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

పట్టణంలో బంద్ ప్రశాంతం

కొల్లాపూర్/పెంట్లవెల్లి: కొల్లాపూర్‌లోని శివాలయంలో నవగ్రహ విగ్రహాలను ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం చేపట్టిన బంద్ సంపూర్ణంగా, ప్రశాంతంగా ముగిసింది. బీజేపీతో పాటు అనుబంధ సంఘాల నాయకులు ఉదయం నుంచే పట్టణంలో బైక్‌ర్యాలీ చేస్తూ వ్యాపార దుకాణాలను మూసివేయాలని కోరారు. వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించారు. పట్టణంలోని కమాన్ వద్ద నాయకులు భైఠాయించారు. బ్రాహ్మణ సంఘం, ఆర్యవైశ్యసంఘం, గణేష్‌యువక బృంద కమిటీల సభ్యులు ఆందోళనలో పాల్గొన్నారు. ఈసందర్భంగా బ్రాహ్మణసంఘం జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సంపత్‌కుమార్‌శర్మ, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు దొడ్ల నారాయణరెడ్డి మాట్లాడారు. పలుమార్లు విగ్రహాల ధ్వంసం జరుగుతున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

పోలీసుల హామీతో ఆందోళన విరమణ

సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ వెంకటసత్యనారాయణలు అక్కడికి వచ్చి నాయకులతో మాట్లాడారు. నిందితులను గుర్తించేందుకు చర్యలు చేపట్టారు. విగ్రహాల పునఃప్రతిష్ట అంశాన్ని ప్రభుత్వంతో పాటు, మంత్రి జూపల్లికృష్ణారావు దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. దీంతో వారు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శేఖర్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, సందురమేష్, సారంగి వెంకటేశ్వర్లు, పురేందర్, శివకృష్ణ, ధనుంజయ్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు గాలియాదవ్, కాటం జంబులయ్య, సురేందర్ సింగ్‌తో పాటు పలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. కాగా నిందితులను గుర్తించేందుకు మహబూబ్‌నగర్ నుంచి జాగిలాన్ని తెప్పించారు. పెంట్లవెల్లిలోనూ ఏబీవీపీ, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. బంద్ పాటించారు.



మాట్లాడుతున్న ఓరుగంటి సంపత్‌కుమార్‌శర్మ

లోకల్ వాయిస్

కంపచెట్లు తొలగించాలి



పెంట్లవెల్లి: మండలంలోని రోడ్ల వెంట కంపచెట్లు విపరీతంగా పెరిగిపోయాయి. వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి కంపచెట్లు తొలగించాలి.

– రామకృష్ణ, వాహనదారుడు

ట్రాన్స్‌ఫార్మర్లకు కంచె ఏర్పాటు చేయాలి



పెంట్లవెల్లి: మండల కేంద్రంలో ఏ ఒక్క విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచెను ఏర్పాటు చేయలేదు. దాని వల్ల ఎంతోమంది ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగక మునుపే కంచె ఏర్పాటు చేయాలి.

– జనార్దన్, పెంట్లవెల్లి

పోటెత్తిన ఉడుముల వాగు

కొల్లాపూర్‌రూరల్: మండల కేంద్రానికి సమీపంలో ఉన్న ఉడుముల వాగు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ముకిడిగుండం గ్రామ ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. వాగులో ఉన్న రోడ్డు వాగులో మునిగిపోయింది. సంవత్సరం కిందట ఉడుముల వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం నుంచి రూ. 6కోట్లు మంజూరయ్యాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా పనులు జరగలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కాంట్రాక్టర్లపై ఒత్తిడి తెచ్చి పనులు వేగవంతం చేయాలని కోరుతున్నారు.



ఇటీవల కురిసిన వర్షాలకు ఉధృతంగా పారుతున్న ఉడుముల వాగు

సాక్షి
నాగర్‌కర్నూల్
బుధవారం । ఆగస్టు । 30 । 2017
మన కొల్లాపూర్
12



వెండితెర



కొల్లాపూర్‌లో
వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి:అర్జున్‌రెడ్డి

నాలుగు గ్రామాలకు వాటర్‌షెడ్లు

కొల్లాపూర్ రూరల్: మండలపరిధిలోని ఎన్మన్‌బెట్ల, చింతలపల్లి, మాచినేనిపల్లి, రామాపురం గ్రామాలను ప్రభుత్వం వాటర్‌షెడ్ పథకం కింద ఎంపిక చేసినట్లు ఎంపీపీ చిన్న నిరంజన్‌రావు తెలిపారు. మంగళవారం పట్టణంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్మన్‌బెట్ల గ్రామానికి రూ. 41లక్షలు వాటర్‌షెడ్ పథకం కింద మంజూరయ్యాయని అన్నారు. చింతలపల్లి గ్రామానికి రూ.36లక్షలు, మాచినేనిపల్లి గ్రామానికి రూ.42 లక్షలు, రామాపురానికి రూ. 53లక్షలు మంజూరైనట్లు తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండీ.ఎక్బాల్, రామాపురం సర్పంచ్ బచ్చలకూర బాల్‌రాజు, సోమశిల సర్పంచ్ వెంకటస్వామి, సూర్యనాయక్, రామకృష్ణ, ఎండీ.రహీంపాష తదితరులు ఉన్నారు.

వైభవంగా అంకాలమ్మ బోనాలు

- భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించిన మాదాసి, మాదరి కుర్వలు
- కోడేరు, పెద్దకొత్తపల్లిలో సందడి



బోనాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న మహిళలు



కోడేరులో బోనాలతో వెళ్తున్న మహిళలు

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో మంగళవారం అంకాలమ్మ బోనాలు వైభవంగా సాగాయి. కుర్వ సంఘాలు, సర్పంచ్ కోట్ల సురేందర్ ఆధ్వర్యంలో ఈ ఉత్సవం నిర్వహించారు. మాదాసి, మాదారి కుర్వ మహిళలు అమ్మవారికి బోనమెత్తారు. మహిళలు అమ్మవారి గుడి వద్దకు వెళ్లి బోనాలను సమర్పించారు. అమ్మవారికి అలంకరణ చేసి పట్టు వస్త్రాలు సమర్పించారు. కుర్వలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ అంకాలమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాదాసి కుర్వ సంఘం మండల అధ్యక్షుడు మౌలాలి పాల్గొన్నారు.

కోడేరులో పోచమ్మకు...

కోడేరు: మండల కేంద్రంలో మంగళవారం పోచమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కుల మతాలకతీతంగా బోనాల పండుగ జరుపుకున్నారు. పోచమ్మ గుడి దగ్గరకు బోనాలతో వెళ్లి నైవేద్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుంచే ఈ బోనాలు నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోడేరు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

పెద్దకొత్తపల్లిలో...

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంతో పాటు చంద్రకల్ గ్రామంలో మంగళవారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు భక్తి శ్రద్ధలతో బోనాలను తయారు చేసి పోచమ్మ వద్దకు ఊరేగింపుగా వెళ్లి బోనాలతో నైవేద్యం సమర్పించారు. భక్తులు కొబ్బరికాయలు సమర్పించారు. మరి కొంతమంది కోళ్లను పోచమ్మకు బలిఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్‌లు మంజుల, సుల్తానమ్మ, వార్డు సభ్యులు, ఉపసర్పంచ్‌లు పాల్గొన్నారు.

Zone Guide

నేటినుంచి స్కూల్‌కాంప్లెక్స్ సమావేశాలు

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంతో పాటు పెద్దకారుపాముల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు బుధవారం నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి శ్రీనివాసులు తెలిపారు. కాంప్లెక్స్ సమావేశాలకు ఆయా కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి 50శాతం ఉపాధ్యాయులు సమావేశాలకు హాజరు కావాలన్నారు.

దుండగులను శిక్షించాలి

కొల్లాపూర్‌రూరల్: కొల్లాపూర్ పట్టణంలోని శివాలయంలో సోమవారం రాత్రి కొందరు గుర్తుతెలియని దుండగులు నవగ్రహాల విగ్రహాలను పెకిలించి ధ్వంసం చేశారు. వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండీ ఎక్బాల్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేవాలయాల ధ్వంసానికి పూనుకున్న వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మత కల్లోలాలు సృష్టించటానికే కొందరు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. పోలీస్ అధికారులు వెంటనే తగు విచారణ చేసి దోషులను పట్టుకుని శిక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇలాంటి వ్యక్తులను దేవుడు క్షమించడన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఎండీ రహీంపాషా ఉన్నారు.

ఇంటర్వ్యూ

సత్వరమే ఫిర్యాదుల పరిష్కారం

– వెంకటరమణ, తహసీల్దార్



పెంట్లవెల్లి: ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి తొలి ప్రాధాన్యతనిస్తామని తహసీల్దార్ వెంకటరమణ తెలిపారు. మంగళవారం ఆయన 'సాక్షి'కి ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు...

ప్రశ్న: రెవెన్యూ, సమగ్ర సర్వే ఎలా పూర్తి చేస్తున్నారు?

జవాబు: గ్రామంలోని అన్ని గ్రామాలలో రెవెన్యూ, రైతు సమగ్ర సర్వే నిర్వహిస్తున్నాం. అలాగే తండ్రి వారసత్వంపై కొడుకులకు కూడా దరఖాస్తులు పరిశీలించి రిజిష్ట్రర్ చేస్తాం.

ప్రశ్న: ప్రజావాణిలో సమస్యలు తీరుతున్నాయా?

జవాబు: ప్రజావాణిలో నమోదైన అన్ని సమస్యలను మా పరిధిలో ఉంటే తీరుస్తున్నాం. మా పరిధి దాటిన వాటిని పైఅధికారులకు పంపిస్తున్నాం.

ప్రశ్న: గ్రామాల నుంచి దరఖాస్తులు వస్తున్నాయా?

జవాబు: ప్రజావాణికి ఎక్కువగా గ్రామల నుంచే దరఖాస్తులు వస్తున్నాయి. ఎక్కడి సమస్యలను అక్కడే పరిష్కరిస్తున్నాం.

ప్రశ్న: అక్రమంగా ఇసుక రవాణాపై ఎలాంటి చర్యలు?

జవాబు: కొంతమంది ఇసుక దళారులు ఇసుక తరలిస్తున్నట్లు మాకు సమాచారం వచ్చింది. త్వరలోనే చర్యలు తీసుకుంటాం. ఇసుక కొట్టాలనుకునే వారు మా దగ్గర పర్మిషన్ తీసుకోవాలి.

ప్రశ్న: ప్రజావాణికి అధికారులందరూ హాజవుతున్నారా?

జవాబు: ప్రజావాణికి కొందరు అధికారులు రావడం లేదు. దానిపై మెమోలు జారీ చేస్తున్నాం.

కొనసాగుతున్న పూజలు

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో గణనాథులకు 5వ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద కారుపాముల గ్రామంలోసంతబజారులో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో భరత్, కోటేశ్వర్, రాములు, పర్వతాలు, జాని తదితరులు పాల్గొన్నారు.

కోడేరు మండల పరిధిలో..

కోడేరు: మండల కేంద్రంతోపాటు జనుంపల్లి, తీగలపల్లి, నాగులపల్లి, ముత్తిరెడ్డిపల్లి, మైలారం, తదితర గ్రామాలలో కొలువుదీరిన వినాయక విగ్రహాల వద్దకు ప్రజలు భారీ ఎత్తున తరలి వచ్చి పూజలు చేశారు. మధ్యాహ్నం మండపాల వద్ద ఉచిత అన్నదానం, ప్రసాద వితరణ చేస్తున్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి పూజలు చేశారు.

పోలీసుల బందోబస్తు

వినాయక మంటపాల వద్ద పోలీసులు బందోబస్తు కట్టుదిట్టం చేశారు. డీజే సౌండ్‌సిస్టంపై నిషేధం విధించారు. ప్రతి రోజు ఉదయం, రాత్రిపూటల్లో మంటపాలను సందర్శించి నిర్వాహకులకు జాగ్రత్తలు చెబుతున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుఉంటున్నారు.



పెద్దకొత్తపల్లి: గణనాథుడికి పూజలు చేస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో గణపయ్యకు పూజలు



కుడికిళ్లలో పూజలు చేస్తున్న భక్తులు

కొల్లాపూర్: గణపతి విగ్రహాలకు మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొల్లాపూర్‌తో పాటు మండలంలోని గ్రామాల్లో కూడా వినాయక విగ్రహాల వద్ద పూజా కార్యక్రమాలకు ఘనంగా నిర్వహించారు. సింగోటం గ్రామంలో మట్టితో తయారుచేసిన వినాయకుని విగ్రహాన్ని స్థానికులు పెద్దసంఖ్యలో దర్శించుకున్నారు.

లంబోదరుడికి పూజలు

కొల్లాపూర్‌రూరల్: మండలపరిధిలోని పలు గ్రామాలలో ఐదో రోజు లంబోదరునికి ఘనంగా పూజలు, వ్రతాలు నిర్వహించారు. ఈసందర్భంగా మాచినేనిపల్లి గ్రామంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. పలు గ్రామాల్లో లంబోదరున్ని ప్రత్యేకంగా పూజించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన యువకులు, విద్యార్థినీ, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.



కొల్లాపూర్: సింగోటంలో పూజలు చేస్తున్న భక్తులు

గణనాథుడికి ప్రత్యేక పూజలు

పెంట్లవెల్లి: మండల పరిధిలోని జటప్రోల్ గ్రామంలో మంగళవారం గణనాథుని ఉత్సవాలు జరుపుకుంటూ యువకులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలను ప్రజలకు పంచి పెట్టారు. అలాగే పలు గ్రామాలలో గణనాథునికి మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమాల్లో శంకర్, రవికుమార్, ఈశ్వరయ్య, విష్ణు, శేషు పాల్గొన్నారు. .



పెంట్లవెల్లి: పూజలు చేస్తున్న యువకులు

కంప్యూటర్ విద్య.. మిథ్య



మూలన పడిన కంప్యూటర్లు

- రూ.లక్షలు వెచ్చించినా నెరవేరని లక్ష్యం
- నిరుపయోగంగా కంప్యూటర్లు
- పట్టించుకోని అధికారులు

కల్వకుర్తి రూరల్: రోజురోజుకూ సమాజంలో సాంకేతిక రంగం విస్తరిస్తున్నా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సాంకేతిక విద్య అందని ద్రాక్షగా మారుతుందనే విమర్శలు ఉన్నాయి. నేటి సమాజంలో చిన్నారులు సైతం సెల్‌ఫోల్లో, ఇంటర్‌నెట్, వాట్సప్, ఫేస్‌బుక్‌లలో మునిగి తేలుతున్నారు. ఇప్పటినుంచే వారు కంప్యూటర్‌పై పట్టు సాధిస్తున్నారు. చాలా ప్రైవేట్ పాఠశాలలో కంప్యూటర్ కోసం ప్రత్యేకంగా తరగతులు నిర్వహిస్తున్నారు. హాఇంస్తున్న అంశం అందరికీ తెలిసిందే. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం సైతం డిజిటల్ తరగతులు ప్రవేశపెడుతుంది. ఈ బోధనతో విద్యార్థులకు మెరుగైన విద్య అందించే అవకాశం ఉండటంతోపాటు డిజిటల్ విద్య సత్ఫలితాలు ఇస్తున్నట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు.

మూలనపడిన కంప్యూటర్లు

కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్లు మూలన పడ్డాయి. విద్యార్థులకు సాంకేతిక విద్య మిథ్యగా మారింది. విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం నేర్చుకోవాలనే కుతూహలం ఉన్నా వాటిని బోధించే ఇన్‌స్ట్రక్టర్లు కరువయ్యారు.

వృథాగా కంప్యూటర్లు

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సాంకేతిక విద్యను బోధించేందుకు రూ.లక్షలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన కంప్యూటర్లు నిరుపయోగంగా మారాయి. విద్యార్థులకు సాంకేతిక విద్య అందని ద్రాక్షేనా అని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదించాం



ఒక్కో పాఠశాలలో 11 కంప్యూటర్లు ఏర్పాటు చేశాం. గతంలో ప్రైవేట్ ఏజేన్సీల ద్వారా తరగతులు నిర్వహించాం. కాంట్రాక్టు ముగియడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఉపాధ్యాయులు కొద్దిగా కృషి చేస్తే వినియోగంలోకి తెచ్చే వీలుంటుంది. ఈ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.
– బాసూనాయక్, ఎంఈఓ, కల్వకుర్తి

అడుగుకో గుంత



కల్వకుర్తి రూరల్: కల్వకుర్తి బస్టాండ్ నుంచి మహబూబ్‌నగర్ చౌరస్తాకు వెళ్లే ప్రధాన రహదారిపై తహసీల్దార్ కార్యాలయం ఎదుట గోతులు పడి నెలలు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. వాహనదారులు పలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440779792

లోకల్ వాయిస్

విద్యుత్ సమస్య పరిష్కరించాలి



ఊర్కొండ: మండల కేంద్రంలో చిన్నపాటి వర్షం పడితే అంతే విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. దాంతో అంధకారంలో ఉండాల్సి వస్తుంది. విద్యుత్ స మస్యపై ఎన్నిమార్లు విద్యుత్ శాఖ అధికా రుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లే దు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.
– భాస్కర్, గ్రామస్తుడు, ఊర్కొండ

రోడ్డు మరమ్మతు చేపట్టాలి



వెల్దండ: మండలంలోని కంటోనిపల్లి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలి. చిన్నపాటి వర్షానికి బురదమయంగా మారుతుంది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు పలు అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రం నుంచి మూడు కిలోమీటర్లు ఉన్న రోడ్డును బీటీగా మార్చాలి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.– సురేందర్, కంటోనిపల్లి, వెల్దండ

క్రీడలతో మానసికోల్లాసం

కల్వకుర్తి రూరల్: క్రీడలతో మానసికోల్లాసం, దేహదారుఢ్యం లభిస్తాయని ఎస్ఐ జలందర్‌రెడ్డి తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని జెడ్పీ బాలురు, బాలికలు, బీసీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పాలమూరు చౌరస్తాలో ఎస్ఐ జలంధర్‌రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తనకు నచ్చిన క్రీడల్లో భాగస్వాములు కావాలన్నారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరుగుతుందని, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో క్రీడా సంఘం జిల్లా అధ్యక్షుడు యాదయ్యగౌడ్, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం ఖాదర్‌పాష, ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, మధు, చెన్నకేశవులు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లింగయ్య, పీఈటీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్ఐ జలందర్‌రెడ్డి

1964 చట్టం ప్రకారం కమిటీల ఎంపిక జరగాలి



మాట్లాడుతున్న బండెల రాంచంద్రారెడ్డి

కల్వకుర్తి రూరల్: కల్వకుర్తి పాలశీతలీకరణ పరిధిలో 1964 చట్టం ప్రకారం విజయ పాల ఉత్పత్తి సహకార సంఘం ఎన్నికలు జరగాలని కల్వకుర్తి పాలశీతలీకరణ అధ్యక్షుడు బండెల రాంచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వెంకటాపూర్‌లో పాలశీతలీకరణ మేనేజర్ మల్లీశ్వర్‌గుప్త, సూపర్‌వైజర్ సత్యనారాయణ పరిధిలో 21మంది సభ్యులతో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ ప్రమోటర్‌గా బండెల రాంచంద్రారెడ్డి ఎన్నికయ్యారు. త్వరలోనే పాలకేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో ఈ చట్టం ద్వారానే కొత్త కమిటీలు ఎన్నిక కావాలని సూచించారు. విజయ డెయిరీని బలోపేతం చేసి రైతులు పాడిపరిశ్రమ ద్వారా ఆర్థికంగా ఎదిగి ముందడుగు వేసేందుకు చైర్మన్ భూమారెడ్డి సహకారంతో ముందుకు సాగుదామన్నారు. కార్యక్రమంలో పాడి రైతులు తదితరులు ఉన్నారు.

న్యూస్ బాక్స్

నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన

కల్వకుర్తి రూరల్: కల్వకుర్తి పట్టణంలో సెప్టెంబర్ 2న జరిగే నిమజ్జనోత్సవ ఏర్పాట్లను ఎస్ఐ జలంధర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. పట్టణంలోని వినాయక విగ్రహాలను సెప్టెంబర్ 3న నిమజ్జనం చేయనున్నారు. అలాగే వివిధ గ్రామాల్లో ఐదురోజులు, ఏడు రోజులులలో నిమజ్జనం చేయనున్నారు. పట్టణంలోని సాయిమందిర్‌లో ఏర్పాటు చేసిన గణపతిని మంగళవారం నిమజ్జనం చేసేందుకు నిర్ణయించారు. దీంతో పోలీసులు ఎర్రకుంటను పరిశీలించారు. ఎర్రకుంటలో నీరు అందుబాటులో లేకపోవడంతో నీటి వసతి కల్పించాలని ఎస్ఐ జలంధర్‌రెడ్డి నగరపంచాయతీ కమిషనర్‌కు లేఖ రాశారు. వెంటనే వినాయక నిమజ్జనానికి తగిన వసతులు ఏర్పాటు చేయడంతోపాటు నిమజ్జనం చేసే ఎర్రకుంట వద్ద క్రేన్‌లు, దీపాల సౌకర్యం కల్పించాలని ఆ కోరారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సాక్షి
నాగర్‌కర్నూల్
బుధవారం l ఆగస్టు l 30 l 2017
మన కల్వకుర్తి
12



వెండితెర



కల్వకుర్తిలో..
పార్థసారథి : అర్జున్‌రెడ్డి
అశోక : వీఐపీ–2
నేషనల్ : జయ జానకి నాయక

విద్యుదాఘాతంతో గేదె మృతి

వంగూరు: మండలంలోని నిజాంబాద గ్రామంలో మంగళవారం రైతు వెంకటయ్యకు చెందిన గేదె విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. ఇంటి ఎదుట ఉన్న గేదె వైర్లకు తగిలి మృతి చెందినట్లు బాధిత రైతు చెప్పారు. గేదె రూ.40వేల విలువ ఉంటుందని తనను ఆదుకోవాలని కోరారు.

కూలీలకు పని కల్పించాలి



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ సుధాకర్

వంగూరు: ఉపాధిహామీ పథకంలో కూలీలకు పనులు కల్పించడంతోపాటు సకాలంలో బిల్లులు చెల్లించాలని డీఆర్‌డీఓ పీడీ సుధాకర్ ఈజీఎస్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం మండలంలోని మాచినోనిపల్లి శివారులో ఉన్న ఉపాధిహామీ నర్సరీని ఆయన సందర్శించారు. అనంతరం కార్యాలయంలో ఈజీఎస్ ఎఫ్ఏ, టీఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంలో భాగంగా ఎక్కువ మొక్కలు నాటాలన్నారు. బిల్లుల చెల్లింపులో సాకులు చెబితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీపీ భాగ్యలక్ష్మి, ఎంపీడీఓ జయసుధ తదితరులు పాల్గొన్నారు.

ఈద్గాల పరిశీలన

కల్వకుర్తి రూరల్: బక్రీద్‌ను పురస్కరించుకుని పట్టణంలోని వివిధ ఈద్గాలను మంగళవారం సాయంత్రం నగరపంచాయతీ చైర్మన్ శ్రీశైలం, కమిషనర్ సాబేర్‌అలి పరిశీలించారు. ఈద్గాలలో ముస్లింలు ప్రార్థనలు చేసుకోవడానికి ఏర్పాట్లు చేయాలని ఏఈబిక్కునాయక్‌ను ఆదేశించారు. అలాగే నిమజ్జనోత్సవాలకు సంబంధించి ఎర్రకుంటను వారు పరిశీలించారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న చైర్మన్, కమిషనర్

Zone Guide

ఎంఆర్ టీకాలు తప్పనిసరి

ఊర్కొండ: చిన్నారులకు ఎంఆర్ టీకాలు తప్పనిసరిగా వేయించాలని హెల్త్ సూపర్‌వైజర్ ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఇప్పటివరకు 3186 మంది చిన్నారులకు టీకాలు వేసినట్లు తెలిపారు. మిగతా చిన్నారులకు టీకాలు వేయించాలని కోరారు.

ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడిగా జగదీశ్వర్

కల్వకుర్తి: ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడిగా శివజగదీశ్వర్‌ను ఎన్నుకున్నారని జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల కన్వీనర్ మిడిదొడ్డి శ్యాంసుందర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం నియామకపత్రం జారీ చేశారు.

గుంతలు సిద్ధం చేయాలి

వెల్దండ: హరితహారంలో మొక్కలు నాటేందుకు గ్రామాల్లో గుంతలు తవ్వాలని ఏపీఓ లక్ష్మయ్య పేర్కొన్నారు. మంగళవారం ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తుండడంతో కూలీలతో గుంతలను తవ్వించాలని వివరించారు. కార్యక్రమంలో టీఏ రాజ్‌కుమార్, కంప్యూటర్ ఆపరేటర్లు ఉన్నారు.

ఉండ్రాలయ్యా.. దండాలయ్యా!

- పూజలందుకుంటున్న విఘ్నేశ్వరుడు
- పాల్గొన్న ఎమ్మెల్యే వంశీచంద్

కల్వకుర్తి రూరల్/వెల్దండ/ఊర్కొండ/వంగూరు: కల్వకుర్తి నియోజకవర్గంలోని గ్రామాల్లో ఏకదంతుడు భక్తుల పూజలందుకుంటున్నారు. ఉదయం, రాత్రి వేళల్లో భక్తులు గణపతికి పూజలు నిర్వహిస్తున్నారు. కల్వకుర్తి పట్టణంలోని సత్యసాయి మందిరంలో ప్రతిష్ఠించిన ఏకదంతుడి విగ్రహాన్ని మంగళవారం నిమజ్జనం చేశారు. వెల్దండ మండలం చౌదర్‌పల్లి పంచాయతీ పరిధిలోని శంకరకొండతండా, చారకొండ మండలం గోకారంలో కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి వినాయక విగ్రహాలకుప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊర్కొండలో తహసీల్దార్ రాంరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. వంగూరులో గెల్వాలాంబమాత యూనియన్ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు.





కల్వకుర్తి రూరల్: పూజలో పాల్గొన్న వాసవీ, వనితా క్లబ్ సభ్యులు, హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



వెల్దండ: శంకరకొండ తండాలో..



ఊర్కొండ: అన్నదానం చేస్తున్న తహసీల్దార్ రాంరెడ్డి



వంగూరులో నిర్వహిస్తున్న బైక్ ర్యాలీ

ఇంటర్వ్యూ

నిర్భయంగా చెప్పాలి

బాలకృష్ణ, ఎస్ఐ, ఊర్కొండ

(అంశం : శాంతిభద్రతలు)



ఊర్కొండ: శాంతి భద్రతల పరిరక్షణ కోసమే పోలీసులు పని చేస్తారని, ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా చెప్పాలని ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న: గుడుంబా, గుట్కా, పేకాటపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

జవాబు: గ్రామాల్లో ఎప్పటికప్పుడు దాడులు చేస్తూ విక్రయదారులపై కేసులు నమోదు చేస్తున్నాం.

ప్రశ్న: అసాంఘిక కార్యకలాపాలపై చర్యలు తీసుకున్నారా.?

జవాబు: ఎక్కడ పడితే అక్కడ మద్యం సేవించిన, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా ఉపేక్షించేది లేదు.

ప్రశ్న: హరితహారంలో భాగస్వాములయ్యారా.?

జవాబు: హరితహారంలో పోలీసులు భాగస్వాములు కావాలని అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. వివిధ గ్రామాల్లో మొక్కలు నాటాం.

ప్రశ్న: వాహనదారులకు ఎలాంటి సూచనలు ఇస్తున్నారు.?

జవాబు: ప్రతి ఒక్కరూ తప్పకుండా లైసెన్స్ కల్గి ఉండాలి, అన్నిరకాల ధ్రువ పత్రాలు కలిగి ఉండాలి, తప్పని సరిగా హెల్మెంట్ ధరించాలి. ఇద్దరి కంటే ఎక్కువ బైక్‌పై ప్రయాణించరాదు. మద్యం తాగి వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదు.

అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలి

ఊర్కొండ: మండల కేంద్రంలోని సర్వే నంబర్ 401లోని 91, 92 ,93, 94 ప్లాట్లలో కొందరు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని, వాటిని వెంటనే నిలిపివేయాలని మంగళవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ రాంరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు, ప్రజాసంఘాల నాయకులు వరప్రసాద్, వెంకటేష్, వెంకటయ్య, నరేష్, అశోక్, షరీఫ్, శంకర్, ప్రేమయ్య, కొమ్ము శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గత పాలకుల నిర్లక్ష్యంతోనే రైతులకు అన్యాయం

వెల్దండ: గత పాలకుల నిర్లక్ష్యంతోనే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయకపోవడంతో రైతులకు అన్యాయం జరుగుతుందని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గురువయ్యగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం చారకొండ మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఈదమయ్య, రాములు, యాదయ్య, జంగయ్య, యాదయ్య తదితరులు ఉన్నారు.

ఉనికి కోసమే విమర్శలు

వంగూరు: రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ అఖిలపక్షం పేరుతో మూడు పార్టీలు ఏకమై నిర్వహించిన ధర్నాలో అధికార పార్టీని విమర్శించడం రాజకీయ ఉనికి కోసమేనని ఎంపీపీ భాగ్యలక్ష్మి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణేష్‌రావు, జెడ్పీటీసీ భీముడునాయక్ అన్నారు. మంగళవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో నాయకులు కృష్ణారెడ్డి, రాజేందర్ రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ మంజుల

కల్వకుర్తి రూరల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పాత విధానాన్ని పునరుద్ధరించాలని టీఎస్‌యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటిన పెన్షన్ విద్రోహదినంగా పాటించాలని కోరుతూ ఆవిష్కరించిన పోస్టర్లను తహసీల్దార్ మంజుల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు ఏపీ మల్లయ్య మాట్లాడుతూ వచ్చేనెల ఒకటిన ఉద్యోలందరూ సామూహిక సెలవు పెట్టి జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్నాలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బాలరాజు, కృష్ణయ్య, రామేశ్వరయ్య, మహేశ్వర్, నెహ్రూప్రసాద్, జైపాల్, రఘురాములరావు, గోపాల్, వెంకటయ్య, శివ, రాములు, రమేష్, మల్లేష, డీటీ హరిందర్‌రెడ్డి, ఆర్ఐ శశిధర్‌రావు, ఏఆర్ఐ నజీరు, రాజు, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సెలవు మంజూరు చేయాలి

వెల్దండ: సెప్టెంబర్ ఒకటిన సామూహిక సెలవు మంజూరు చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు మంగళవారం ఎంఈఓ రాంగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పర్వతాలు, సైదులు, ఆంజనేయులు పాల్గొన్నారు. అలాగే చారకొండలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చిన్నయ్య, నాయకులు వెంకటేష్, భాస్కర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, బాలు, సాంబయ్య, నాగార్జున్, వెంకటరమణ, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.



చారకొండలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు